RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :144 బుధవారం , సెప్టెంబర్ 10, 2025, పేజీలు -20 వెల :5/-



## భారత కొత్త ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

**భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయేదే గెలుపు**

- 452 ఓట్లు పొందిన రాధాకృష్ణన్
- సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు
- 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు

## వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

- ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి
- రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి

(తెలంగాణ పత్రిక)ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ-అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు.ఈ భేటీ-లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం → 2లో



## ప్రజాకవి కాళోజికి సిఎం రేవంత్ నివాళి

(తెలంగాణ పత్రిక)ప్రతినిధి: ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆమనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువు ఎంపీలు. కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతనం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- వేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు బయలుదేరారు.



## బాసరలో శరన్నవరాత్రి ఉత్సవాలు

(తెలంగాణ పత్రిక)ప్రతినిధి: బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు . ఈ క్రమం లో సెప్టెంబర్ 22 వ తేది నుంచి దసరా మహోత్సవా లను నిర్వహించాలని నిర్ణయించారు. అక్టోబర్ 3వ తేది వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు గురించి చర్చించారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలు, వివిధ మండపాలకు ప్రతి ఏడాది మాదిరిగానే విద్యుత్‌దీపాలతో అలంకరించాలని అందుకు సంబంధించి పనుల కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు,అక్షరాభ్యాసాలకు లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఇవో తెలిపారు.



## ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

**ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ఏసిబి**

(తెలంగాణ పత్రిక)ప్రతినిధి:ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ స్పీడ్ పెంచింది.ఈ కేసుకు సంబంధించిన నివేదికను ఏసీబీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు.- మిగతా2లో





## గ్రూప్-1పై తీర్పు చెంపపెట్టు నిరుద్యోగులకు సమాధానం చెప్పాలన్న హరీష్



గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. సర్కారు నిర్లక్ష్యానికి నిరుద్యోగులు బలవుతున్నారని చెప్పారు. - మిగతా2లో





## గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత 2

మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి
కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం

## భారత్‌కు వ్యతిరేకంగా సెనేటర్ వ్యాఖ్యలు 2

క్షమాపణలు చెప్పాలని ప్రధాని సూచన

## నేపాల్‌లో ఆందోళనలు తీవ్రం 2

- వరుసగా మంత్రుల రాజీనామాలు
- మంత్రి బిష్ణుప్రసాద్‌ను తరిమికొట్టిన జనం
- దేశం విడిచేందుకు ప్రధాని ఓలి సిద్ధమైనట్లు వార్తలు
- మాజీప్రధాని ఇంటికి నిప్పుపెట్టడంతో సతీమణి సజీవ దహనం

## జైరామ్ వ్యాఖ్యలు అహంకారపూరితం

**మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**



(తెలంగాణ పత్రిక)ప్రతినిధి:దేశ రాజకీయాలు కేవలం రెండు పార్టీలకే పరిమితం అన్నట్లుగా కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిరంతర వైఫల్యాలకు ప్రధాన కారణం ఇదేనని ధ్వజమెత్తారు. 'మాకు మద్దతివ్వకపోతే.. మీరు బీజేపీ పక్షాన ఉన్నట్లే' అనే అహంకారపూరిత వైఖరి దేశ రాజకీయాల్లో కాంగ్రెస్‌ను ఒంటరిని చేసిందని విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా కొన్ని పార్టీల వైఖరిపై జైరాం రమేష్ చేసిన ట్వీట్‌కు కేటీఆర్ ఘాటుగా బదులిచ్చారు. దేశం ఒకప్పుడు ఉన్నట్లు-గా ఇప్పుడు రెండు ముక్కల దేశం కాదని ఆయన స్పష్టం చేశారు. 'జైరాం గారు, ఇలాంటి అహంకారమే మీ పార్టీని జాతీయ రాజకీయాల్లో విఫలం చేసింది. బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ - మిగతా2లో

## హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి

- గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి
- నిరుద్యోగులకు న్యాయం చేయాలి 2లో
- హైకోర్టు తీర్పును స్వాగతించిన కెటిఆర్

## 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ఏర్పాటు

**ఆన్‌లైన్‌లో ప్రారంభించిన మంత్రి దామోదర**

(తెలంగాణ పత్రిక)ప్రతినిధి



34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ నుంచి అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ వైద్య ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను మంత్రి దామోదర రాజనర్సింహ ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20 బెడ్స్ కెపాసిటీతో 34 సెంటర్స్ ఏర్పాటు- - మిగతా2లో




## కాళేశ్వరం ప్రాజెక్టుపై కవిత సంచలన కామెంట్స్

(తెలంగాణ పత్రిక)ప్రతినిధి:ఉపరాష్ట్రపతి ఎన్నికపై జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డి గెలవాలని ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతి పదవికి సుదర్శన్ రెడ్డి వన్నె తెస్తారని పేర్కొన్నారు. రాజ్యాంగం పట్ల జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అంకితభావం ఉందన్నారు. మంగళవారం నాడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని జాగృతి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి కవిత నివాళు లర్పించారు. ఇదే సమయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని - మిగతా2లో

## ఢిల్లీలోని మెడికల్ కాలేజ్‌కు బాంబు బెదిరింపు



(తెలంగాణ పత్రిక)ప్రతినిధి:

ఇటీవల వరుస బాంబు బెదిరింపు సంఘటనలు దేశంలో కలవరపాటుకు గురి చేస్తున్నాయి. ఇది వరకు ఢిల్లీలో స్కూల్స్ లక్ష్యంగా విధ్వంసం సృష్టిస్తామని దుండగులు ఈ మెయిల్స్, కాల్స్ ద్వారా బెదిరింపులకు దిగిన విసయం తెలిసిందే. అంతేకాకుండా ఎయిర్‌పోర్టులను పేల్చి వేస్తామని హెచ్చరించారు. అదే విధంగా వినాయక చవితి వేడుకల సందర్భంగా ముంబాయిలోని ప్రధాన కూడళ్లలో బాంబులు ఏర్పాటు చేశామని, కొన్ని క్షణాల్లో వినాశమవుతుందని మెయిల్స్ పంపారు. తాజాగా దేశరాజధాని ఢిల్లీలోని మౌలాన ఆజాద్ మెడికల్ యూనివర్సిటీని బాంబుతో ధ్వంసం చేస్తామని పోలీస్ సెక్రటరీకి కార్యాలయానికి మెయిల్స్ పంపించారు. → 2లో

## నేపాల్‌లో భారతీయులు అప్రమత్తంగా ఉండాలి

(తెలంగాణ పత్రిక)ప్రతినిధి: నేపాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు నేపాల్‌లోని భారతీయులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది.ప్రస్తుతం అక్కడ జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అక్కడ భారతీయ పౌరులు జాగ్రత్తగా, సురక్షితంగా ఉండాలని సూచించింది. స్థానిక అధికారుల మార్గదర్శకాలను పాటించాలని పేర్కొంది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'నిన్నటి నుంచి నేపాల్‌లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాము. చాలా మంది యువకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. రాజధాని కాఠ్మాండు సహా అనేక నగరాల్లో అధికారులు కర్ఫ్యూ విధించారు. నేపాల్‌లోని భారతీయ పౌరులు జాగ్రత్తగా ఉండాలి. అక్కడి అధికారులు జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలి' అని ప్రకటనలో తెలిపింది.'జనరేషన్? జడ్? డిమాండ్' మేరకు సోషల్? మీడియా సైట్లను తిరిగి ప్రారంభించేందుకు సమాచార మంత్రిత్వ శాఖ సంబంధిత ఏజెన్సీలను సంప్రదించినట్లు వెల్లడించారు. ఈక్రమంలో ఆదేశ ప్రధాని ఓలి ఆల్ పార్టీ మీటింగ్ ఆదేశాలు జారీ జేశారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్


## ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

-మొదటిపేజీ తరువాయి : ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వాలని నివేదిక పంపారు. ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది. అనుమతి రాగానే ఇద్దరిపై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్టు- సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీ-ఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై నమోదైంది. 9 నెలల పాటు- ఈ కేసును విచారించిన ఏసీబీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ కేసులో కేటీ-ఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ రావు, ఎఫ్ఈఓ లను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి కోసం ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది.. గవర్నర్ అనుమతి రాగానే ఫార్ములా ఈ కార్ రేసులో నిందితులపై చార్జ్ షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫార్ములా ఈ కార్ ఈ రేస్ నిర్వహణ సంస్థకు హెచ్ఎండీఏ చెల్లింపులు జరిపింది. అయితే ఆర్బీఐ నిబంధనలు ఉల్లంఘించి విదేశీ కంపెనీకి నగదు బదిలీ అయిందని.. దాదాపు రూ.55 కోట్లు- దుర్వినియోగం జరిగినట్లు- ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురిపై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా మాజీ మంత్రి కేటీ-ఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సంగతి తెలిసిందే. అయితే, ఈ కారు కేసులో ఫెమా నిబంధనలు ఉల్లఘించినట్టు- ఈడీ తెలిపింది.

## భారత్‌కు వ్యతిరేకంగా సెనేటర్ వ్యాఖ్యలు

-మొదటిపేజీ తరువాయి : భారత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సెనెటర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ సూచించారు. ఆస్ట్రేలియాలో కొంతకాలంగా వలసదారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున జరుగుతున్న నిరసనల నేపథ్యంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆస్ట్రేలియాలో పెరుగుతోన్న జీవనవ్యయాలకు భారత వలసదారులను నిందిస్తూ సెంటర్ రైట్ లిబరల్ పార్టీకి చెందిన సెనెటర్ జసింటా ప్రిన్స్ విమర్శలు చేశారు. తమకు ఓట్లు- పడేలా భారతీయ వలసదారులను రప్పిస్తున్నారని ఈసందర్భంగా ఆల్బనీస్‌కు చెందిన ఆస్ట్రేలియన్ లేబర్ పార్టీ పైనా ఆమె వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్య భారీగా ఉంది. ఆ సంఖ్యను లేబర్ పార్టీకి వచ్చిన ఓటింగ్‌లో మనం చూడొచ్చని ప్రైస్ అన్నారు. ఈ వ్యాఖ్యలు ఆస్ట్రేలియన్-ఇండియన్ కమ్యూనిటీలో తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి. వెంటనే ఆమె క్షమాపణలు చెప్పాలని వారంతా డిమాండ్ చేశారు. సొంత పార్టీ కూడా ఆమె వైఖరిని ఖండించింది. ప్రైస్ విమర్శలపై ఆల్బనీస్ స్పందించారు. భారత కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఆ వ్యాఖ్యలు బాధించాయి. ఆమె వెంటనే క్షమాపణలు చెప్పాలి. ఆమె సొంత పార్టీ నేతలు కూడా అదే చెప్తున్నారని ఆయన పేర్కొన్నారు.అధికారిక లెక్కల ప్రకారం.. 2023 నాటికి భారత సంతతికి చెందిన 8,45,800 మంది ఆస్ట్రేలియాలో నివసిస్తున్నారు. గత దశాబ్దకాలంతో పోలిస్తే అది రెట్టింపు సంఖ్య. ఈ నిరసనల నేపథ్యంలో కమ్యూనిటీ- గ్రూపులతో న్యూసౌత్ వేల్స్ ప్రభుత్వం సమావేశం నిర్వహించింది. భారత వలసదారులకు అండగా ఉంటామని హామీ ఇచ్చింది. ఇక ఈ పరిణామాలను భారత విదేశాంగ శాఖ సునిశితంగా పరిశీలిస్తోంది. ఎప్పటికప్పుడు ఆస్ట్రేలియా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కవిత సంచలన కామెంట్స్

-మొదటి పేజీ తరువాయి : ఇదే సమయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి కూడా నివాళులర్పించారు కవిత.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతి కృషి చేస్తుందన్నారు. ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు వస్తామని.. సామాజిక తెలంగాణ సాధించేవరకు జాగృతి కృషి చేస్తుందని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు జాగృతి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ సాధనలో బొంత పురుగునైనా ముద్దాడుతానన్న కేసీఆర్ స్ఫూర్తితో ముందుకు పోతామని కవిత చెప్పుకొచ్చారు. లెఫ్ట్ టు రైట్ అందర్నీ కులుపుకుని ముందుకు వెళతామన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి వచ్చుంటే సామాజిక తెలంగాణ కోసం కృషి చేసేవారని కవిత పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని రాజకీయంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారామె. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపైనా కీలక కామెంట్స్ చేశారు కవిత. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచే హైదరాబాద్‌కు తాగునీటి కోసం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు. రూ. 1500 కోట్ల ప్రాజెక్టును రూ. 7,500 కోట్లకు పెంచారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సొమ్మును మెగా కృష్ణా రెడ్డికి దోచి పెడుతున్నారంటూ కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. కుంభకోణంలో భాగంగానే ప్రాజెక్టు అంచనాలు పెంచారని ఆరోపించారు.

## నేపాల్‌లో ఆందోళనలు తీవ్రం

-మొదటిపేజీ తరువాయి : సోషల్ మీడియా బ్యాన్‌తో నేపాల్‌లో ఆందోళనలు ఎగిసిపడుతున్నాయి. జెన్ జెడ్ యువత ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. సోమవారం భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 19 మంది మరణించడం అగ్నికి ఆజ్యం పోసినట్లు- అయింది. ఆందోళనకారులు ప్రధాని కేపీ శర్మ ఓలి నివాసంతో పాటు- అధ్యక్ష, సుప్రీంకోర్టు, పార్లమెంట్ భవనాలపై దాడి చేసి, నిప్పటించారు. ఇదిలా ఉంటే, నేపాల్ రాజధాని ఖాట్మాండులో ఆందోళనలు తీవ్రంగా ఉన్నాయి. ఆర్థిక మంత్రి బిష్ణు ప్రసాద్ పౌడెల్ (65) ఖాట్మాండు వీధుల్లో ఉరికించి కొట్టారు. మాజీ ప్రధాని ఝలనాథ్ ఖనాల్ ఇంటికి ఆందోళనకారులు నిప్పటించారు. ఇంటిలో ఉన్న ఆయన భార్య కాలిన గాయాలతో మరణించారు. మాజీ ప్రధాని భార్య రాజ్యలక్ష్మీ చిత్రాకార్ మంగళవారం సజీవదహనం అయ్యారని పలు రిపోర్టులు చెబుతున్నాయి. నిరసనకారులు ఆమెను తన ఇంట్లో బంధించిన ఇంటికి నిప్పటించారు. ఈ సంఘటన రాజధాని ఖాట్మాండులోని డల్లు ప్రాంతంలో జరిగింది. చిత్రకర్‌ను కీర్తిపూర్ బర్న్ ఆస్పత్రికి తరలించారు. ఆమె చికిత్స పొందుతూ మరణించారు.

## ఢిల్లీలోని మెడికల్ కాలేజ్‌కు బాంబు బెదిరింపు

-మొదటిపేజీ తరువాయి : అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది..ఆ యూనివర్సిటీ పరిసరాలతో పాటు కాలేజ్‌లో తనిఖీలు చేపట్టారు. డాగ్ డాగ్ స్క్వాడ్ తో సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో ఏ విధమైనా పేలుడు పదార్థాలు ఉన్నట్లు ఆనవాళ్లు లేనట్లు గుర్తించామని అదనపు డీసీపీ రిషి, ఏసీపీ కమలా మార్కెట్ సులేఖ వెల్లడించారు. ఈ తరహా బెదిరింపు మెయిల్స్ విచారణ చేస్తున్నామని చెప్పారు.

## వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

-మొదటిపేజీ తరువాయి : ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు- ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు- అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు-, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

## భారత కొత్త ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

-మొదటిపేజీ తరువాయి : ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. ఎన్నికల పోలింగ్ పక్రియ సాయంత్రం 5 గంటలకు ముగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా, ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు- వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మొత్తం 97 శాతం పోలింగ్ నమోదైంది. 768 మంది ఎంపీలు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు. ఇలా ఉండగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో అధికార ఎన్‌డిఎ కూటమి నుంచి సీపీ రాధాకృష్ణన్, ఇండీ కూటమి నుంచి బి.సుదర్శన్‌రెడ్డి పోటీ- చేసిన సంగతి తెలిసిందే.ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అంతిమ విజయం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ నే వరించింది. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్డీయే తరపున సీపీ రాధా కృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ- చేశారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. అధికార ఎన్డీయే కూటమి తరపు సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి నుంచి బి. సుదర్శన్ రెడ్డి పోటీలో ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం.. మంగళవారం సాయంత్రం 5గంటలకు పోలింగ్ ముగిసింది.. సాయంత్రం 6 గంటలకు ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టారు. 96 శాతం మంది సభ్యులు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం పార్లమెంట్ భవనం లోపల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు- చేసింది. లోక్‌సభ,రాజ్యసభ సభ్యులు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. బ్యాలెట్ రహస్య ఓటు- ద్వారా జరుగుతుంది.లెక్కింపు పూర్తయిన తర్వాత సాయంత్రం తర్వాత ఫలితాలు ప్రకటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఓటింగ్ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ప్రధానిమోదీ మొదటి ఓటు- వేశారు. రహస్య బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహించే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పార్లమెంటు- సభ్యులు పార్టీ విప్‌లకు కట్టు-బడి ఉండరు. ఎన్నికలకు ముందు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ,కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు రెండూ తమ ఎంపీలతో ఈ పక్రియ గురించి వారికి వివరించడానికి సమావేశాలు నిర్వహించి మాక్ పోల్స్ నిర్వహించాయి.

## జైరామ్ వ్యాఖ్యలు అహంకారపూరితం

-మొదటిపేజీ తరువాయి :బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ కాంగ్రెస్‌కు బీ-టీ-మ్ కాదని, బీజేపీకి కూడా బీ-టీ-మ్ కాదని తేల్చి చెప్పారు. తాము తెలంగాణ ప్రజల 'ఏ-టీ-మ్' అని స్పష్టం చేశారు. ప్రాంతీయ పార్టీలను రాజకీయ ఆటల్లోకి లాగే బదులు, తమ పార్టీ ఎదుర్కొంటు-న్న వైఫల్యాలపై దృష్టి పెట్టాలని జైరాం రమేష్‌కు హితవు పలికారు. భారతదేశ రాజకీయాలు కేవలం కాంగ్రెస్, బీజేపీల మధ్యనే నడుస్తున్నట్లు-గా భావించడం వారి వైఫల్యాలకు మరో ఉదాహరణ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రాధాన్యతలు తెలంగాణ ప్రజలకు కోసమేనని, తెలంగాణ ప్రజల శ్రేయస్సు, ఆకాంక్షలు, వారి గొంతుకగా ఢిల్లీలో నిలబడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఢిల్లీలోని రాజకీయాల ఆటల్లో తాము భాగస్వాములం కాదని తేల్చిచెప్పారు. రాజకీయ లబ్ధి కోసం తప్పుడు విమర్శలు చేయడం మానుకుని, తమ పార్టీ పాలనాపరమైన, ఎన్నికల వైఫల్యాలపై కాంగ్రెస్ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలని కేటీఆర్ సూచించారు.

## గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

-మొదటిపేజీ తరువాయి : గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ పక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.గ్రూప్-1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక పక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపి-కై-న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ-జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు- జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ-జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

## గ్రూప్-1పై తీర్పు చెంపపెట్టు

-మొదటిపేజీ తరువాయి :సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కండ్లు తెరవాలని, తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలన్నారు. గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు.. పరీక్ష కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్ష ఫలితాల్లో అనుమానాలు, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టని అన్నారు. లోప భూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న రేవంత్ రెడ్డి ఈ కోర్టు తీర్పుకు మీరు చెప్పే సమాధానం ఏమిటని ప్రశ్నించారు. హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడ్డ నీ నిరాక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారు. గప్పాలు కొట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి పరీక్షలు ఎలా నిర్వహించాలి అనే సోయి కూడా లేదు. పరీక్షలు నిర్వహించడం, ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం అంటే విద్యార్థులను, నిరుద్యోగులను రెచ్చగొట్టి చిల్లర రాజకీయాలు చేయడం కాదు రేవంత్ రెడ్డి. ఇప్పటికైనా కండ్లు తెరువు. నీ నిర్లక్ష్య, మోసపూరిత వైఖరికి సిగ్గుతో తలదించుకో. తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పు అంటూ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే గ్రూప్ 1 కేసులో హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు- అని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. ఈ రోజు నుంచి 8 నెలల లోపు రీ వాల్యూషన్ లేదా మెయిన్స్ పరీక్ష తిరిగి పెట్టాలని హైకోర్టు తీర్పునివ్వడం హర్షణీయమని కొనియాడారు.హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో న్యాయం నిలబడిందని.. ధర్మం గెలిచిందని ఆయన అన్నారు. ఇది గ్రూప్ 1 బాధితుల, నిరుద్యోగుల విజయమని అన్నారు. గతంలో గ్రూప్ 1 పరీక్షలో అవకతవకలు జరిగాయని ఇ÷ూ పార్టీ పక్షాన వాస్తవాలు ప్రజలముందు పెట్టానని గుర్తుచేశారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడితో టీ-జీపీఎస్సీ తనకు నోటీ-సులు ఇచ్చి గొంతు నొక్కే ప్రయత్నం చేసిందని విమర్శించారు. మరి ఇప్పుడు హైకోర్టు తీర్పునకు ఏం సమాధానం చెబుతారో అని ప్రశ్నించారు. గ్రూప్ 1లో జరిగిన అవకతవకల్లో బాధితులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడుగడుగునా అండగా నిలిచారని ఏనుగుల రాకేశ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలను అంగట్లో కూరగాయల లెక్క అమ్ముకోవాలని పన్నిన కుట్రలకు హైకోర్టు అడ్డుకట్ట వేయడం చారిత్రాత్మక తీర్పుగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు.

## హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి

-మొదటిపేజీ తరువాయి :టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది. గతంలో గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్షాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించింది. నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా మూర్ఖంగా ముందుకు పోయిందని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్ని పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకి, లాఠీఛార్జీలకి గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్-1 బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని ఆయన పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలను, సాక్షాదారులను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని కేటీఆర్ అన్నారు. లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు-న్న రేవంత్ రెడ్డి, ఈ కోర్టు తీర్పునకు మీ సమాధానం ఏంటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్-1 ఉద్యోగాలను అంగట్లో సరుకు మాదిరిగా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు తన తీర్పు ద్వారా అడ్డుకట్ట వేయడం చారిత్రక నిర్ణయమని ఆయన అన్నారు. 'ఎన్నికల ముందు, తర్వాత ఉత్త మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు ద్వారా బుద్ధి కలగాలని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడం, అక్రమాలు లేకుండా పరీక్షలను ఎలా నిర్వహించా లో కూడా చేతగాని ఈ ప్రభుత్వ అసమర్థతను రాష్ట్ర యువత, విద్యార్థులు గుర్తిస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ-వాల్యుయేషన్ లేదా రీ-మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అనవసర పట్టుదలకు పోకుండా హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఈ అంశంలో విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

## 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి :క్యాన్సర్ నివారణకు నోరి దత్తాత్రేయుడి సేవలు మరువలేనివని.. దత్తాత్రేయుడిని ఆరోగ్య శాఖ సలహాదారుగా నియమించుకున్నట్టు చెప్పారు. రేడియేషన్ సెంటర్స్, మొబైల్ కాన్సర్ సెంటర్ ఏర్పాటు- చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రతీ గ్రామంలో మొబైల్ కాన్సర్ సెంటర్స్ పని చేస్తాయని పేర్కొన్నారు. జర్మనీ, జపాన్ వెళ్లే స్థాయిలో నర్సులు ఆలోచన చేయాలని సూచించారు. రాబోయే కాలంలో 70 శాతం క్యాన్సర్ పెరగొచ్చు. ముందస్తు స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలి. నర్సింగ్ విద్యార్థులకు ఫారెన్ లాంగ్వేజెస్ లో ట్రైనింగ్ ఇప్పిస్తాం. జపాన్, జర్మనీ భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలని.. మన దగ్గర ఏడాదికి 3 వేల మందిని నర్సు లను తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# చంద్రబాబుపై బిఆర్ఎస్ నేత,ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రశంసలు







-సుప్రభాత సేవ లో మల్లారెడ్డి కుటుంబం ...

-భక్తులకు భోజనం వడ్డించి: ఎమ్మెల్యే మల్లారెడ్డి..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్09 తెలంగాణ పత్రిక :

మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి తిరుపతి లోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సుప్రభాత సేవ లో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం చేసుకున్నారు,అనంతరం వరాహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిత్య అన్నదాన భవనంలో భక్తులకు భోజనం వడ్డించి భక్తు లతో కలిసి సహపంక్తి భోజనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని బీఆర్ఎస్ నేత,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కొనియాడారు.ఏపీకి ప్రధాని మోదీ రూ.లక్షల కోట్లు కేటాయిస్తున్నారని చెప్పారు.అభివృద్ధిని చంద్రబాబు పరుగులు తీయిస్తున్నారన్నారు. మంగళవారం ఉదయంమే తిరుమల శ్రీవారిని దర్శించుకున్నాను.తెలంగాణలో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ పరిస్థితి బాగాలేదని మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు..

# కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పై రివర్స్ రాజకీయం

-స్థానిక ఎన్నికలు నిర్వహించలేక నిందలు ఇతర పార్టీలపై..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్09 తెలంగాణ పత్రిక :



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డిలో డిక్లరేషన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.ఇప్పుడు అదే కామారెడ్డిలో సభ పెట్టి బీసీ రిజర్వేషన్లకు బీజేపీ అడ్డుపడుతోందని ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నారు.బుధవారం కామారెడ్డిలో బహిరంగసభ ఏర్పాటు చేశారు. దీనికి బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ అనినామకరణం చేశారు.బీసీ డిక్లరేషన్ చెప్పినవి చెప్పినట్లుగా అమలు చేశామని కాంగ్రెస్ చెప్పుకోవాలని తాపత్రయ పడుతోంది.అందులో భాగంగానే ఈ సభ ఏర్పాటు చేశారు.అయితే బీసీ రిజర్వేషన్లు ఎక్కడ ఇచ్చారు అన్నది ప్రధానంగా అందరికీ వచ్చే సందేహం. అందుకే ఆ నింద బీజేపీపై వేసి తాము చేయాలనుకున్నదంతా చేశామని,కానీ బీజేపీ అడ్డుకుందని ప్రచారం చేయనున్నారు.ఇంత మాత్రం దానికి విజయోత్సవ సభ అని పేరు పెట్టడం కాస్త వింతగా ఉన్నా కాంగ్రెస్ పార్టీకి అంత కన్నా మార్గం లేనట్లుగా ఉంది. బీసీ రిజర్వేషన్ల సమస్య కారణంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించలేకపోతున్నారు.పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు పోదామని అనుకున్నా యూరియా సమస్య వచ్చి పడటంతో వెనక్కితగ్గాల్సివస్తోంది. బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం తమ చేతుల్లో లేదు అని తెలిసినా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలుపు కోసం రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామని ప్రకటించింది.ఇపుడు ఇప్పందులు పడుతోంది.ఆ సమస్యను బీజేపీపై నెట్టేయడానికి ఢిల్లీలోనూ ధర్నాలు చేశారు. అయితే ప్రజలు హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కాబట్టి చేయాలని కోరుకుంటారు కానీ కారణాలు చెప్పాలని అనుకోరు,కానీ కాంగ్రెస్ కు అంతకు మించిన మార్గం లేదు అన్ని తేలిపోయింది..

# ఆదర్శ కాలనీగా సీతారామపురం

-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 9 తెలంగాణ పత్రిక



పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సీతారామపురం కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శ కాలనీగా అభివృద్ధి చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం కాలనీలో పర్యటించిన ఆయన, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సమర్పించిన వినతిపత్రాన్ని స్వీకరించి, వెంటనే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, వీధిదీపాలు, పార్కుల అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించాలని బల్దియా అధికారులకు ఆదేశించారు. లో వోల్టేజ్ సమస్యలు తొలగించేందుకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను తక్షణమే ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. "అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములైనప్పుడే దానికి నిజమైన సార్థకత ఉంటుంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నాం" అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా అధికారులు, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు పశువుల కొట్టం దగ్ధం







వాంకిడి ,సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని చిచ్చుపల్లి గ్రామంలో సోమవారం రాత్రి 9 గంటల సమయంలో పశువుల కొట్టం పై పిడుగు పాటు సంభవించింది.ఈ ఘటనలో గ్రామానికి చెందిన ఆత్రం దౌలత్ రావు అనే రైతు కు చెందిన 2 ఆవులు, దూడలు చనిపోగా,2 ఎడ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వ్యవసాయ సామాగ్రి, విత్తనాలు, ఎండు గడ్డి పూర్తిగా దగ్ధమయ్యాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఆదుకోవాలని కన్నింటిపర్యం అయ్యారు.సమాచారం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.రైతును ఓదార్చి అధైర్య పడవద్దని భరోసా ఇచ్చి, బాధిత రైతు కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం తరపున ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# తెలంగాణ ప్రజల్లో చైతన్యం రగిల్చిన మహా మనిషి కాళోజీ

-తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల, సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక):



నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా గలమెత్తి తెలంగాణ ప్రజల్లో చైతన్యం రగిల్చిన మహా మనిషి కాళోజీ అని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కొనియాడారు. ప్రజా కవి నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని హైదరాబాదులోని దయాకర్ రావు స్వగృహంలో కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ తొలిపొద్దు కాళోజీ అని, తెలంగాణ ప్రజల గొడవే తన గొడవగా జీవించిన మహనీయుడు అని ఆయన అన్నారు. ప్రజాకవిగా, ఉద్యమకారుడిగా భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు అని ఆయన అభివర్ణించారు. పలు భాషల్లో రచనలు చేసి ప్రజల హక్కుల కోసం పోరాడాడన్నారు. తెలంగాణ వాడుక భాషలో రచనలను ప్రాచుర్యంలోకి తెచ్చి, తెలంగాణ భాష బడి పలుకుల భాష కాదు, పలుకుబడుల భాష అని ఎలుగెత్తి చాటాడన్నారు. పుట్టుక నీది చావు నీది నీ బ్రతుకంత దేశానిది అని చాటి చెప్పిన మహనీయులు అని కొనియాడారు. కాళోజి సేవలను గౌరవిస్తూ నాడు కేసీఆర్ ప్రభుత్వం కాళోజీ జయంతిని (సెప్టెంబర్ 9) తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిందన్నారు . అదేవిధంగా కాళోజీ అవార్డును నెలకొల్పిందన్నారు .వరంగల్‌లోని వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజీ నారాయణరావు పేరు పెట్టడమే కాకుండా, హన్మకొండలో కాళోజీ కళాక్షేత్రం నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. కాళోజి ఎంత గొప్పవారు అంటే తన మరణాంతరం కూడా తన శరీరాన్ని కాకతీయ వైద్యశాలకి దానం చేయాలనీ కుటుంబ సభ్యులకి చెప్పి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా ఆయన రచనలను తెలంగాణ యువత స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# న్యాయవాదుల విధుల బహిష్కరణ

-న్యాయవాది రక్షణ చట్టం కోసం డిమాండ్







లక్షెట్టిపేట, సెప్టెంబర్ 09,తెలంగాణ పత్రిక:

మేడ్చల్ కోర్ట్ బార్ అసోసియేషన్ మెంబెర్ అయిన న్యాయవాది సురేష్ పై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు దాడికి గురైన నాయవాదికి సంఘీభావం తెలియజేస్తూ లక్షెట్టిపేట న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు న్యాయవాది రక్షణ చట్టం కోసం డిమాండ్ చేస్తూ న్యాయవాదుల ఐక్యతను కనపరచి రోడ్డుపైకి వచ్చి నినదించారు ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్యన్న,జెనెరల్ సెక్రటరీ ఎస్.ప్రదీప్ కుమార్,ఉపాధ్యక్షుడు నలినికాంత్,ఎ జి పి సత్యం న్యాయవాది శ్రీమతి పద్మ సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, కారుకూరి సురేందర్,అక్కల శ్రీధర్, గడికొప్పుల కిరణ్ గాండ్ల.సత్యనారాయణ,పాల్సన్, రెడ్డిమల్ల.ప్రకాశం మల్లికార్జున్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# నమో మిషన్ వందే గోమాతరం సంస్థ జిల్లా అధ్యక్షునిగా గర్శకుర్తి సతీష్

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9:



ఢిల్లీ కేంద్రంగా ప్రతిష్ఠాత్మకంగా సేవలు అందిస్తున్న ఓం నమో మిషన్ వందే గోమాతరం సంస్థ జిల్లా అధ్యక్షునిగా కరీంనగర్ చెందిన గర్శకుర్తి సతీష్ కుమార్ నియమితులయ్యారు. సంస్థ జాతీయ అధ్యక్షులు వీరమద్వీరాజ్ ఆచారి సిపెల్లి నియామక పత్రం అంద చేసి అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో తమ సంస్థ దేశ వ్యాప్తంగా గోశాల అభ్యున్నతికి విశేష సేవలు అందిస్తుందని సతీష్ పేర్కొన్నారు. నా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత ను అప్పగించినందుకు ఆనందంగా ఉందని సంస్థ అభివృద్ధికి గోశాలల పురాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# పోగొట్టుకున్న పాస్ పోర్ట్ ను అందించిన ఆర్టీసీ కంట్రోలర్ కిషన్




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్ సి -9 :-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని తలమద్రి గ్రామానికి చెందిన అక్కపెల్లి దయాసాగర్ అనే యువకుడు...ఇచ్చోడ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణం లో పాస్ పోర్ట్ పోగొట్టుకోగా... ఆర్టీసీ డ్రైవర్ నాగేష్, ఇచ్చోడ బస్టాండ్ కంట్రోలర్ కిషన్ లు వివరాలు సేకరించి...యువకునికి పాస్ పోర్ట్ కంట్రోలర్ చేతుల మీదుగా అందించారు.. అత్యంత విలువైన పాస్పోర్టును అందించినందుకు .. ఆర్టీసీకి యువకుడు ధన్యవాదాలు తెలిపారు

## పట్టా భూములను ప్రొహిబిటెడ్ ల్యాండ్స్ నుండి తొలగించండి

ఇల్లంతకుంట సెప్టెంబర్ 9 తెలంగాణ పత్రిక



పట్టా భూములు ప్రొహిబిటెడ్ ల్యాండ్స్ నుండి తొలగించాలని ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పలువు రైతులు భూభారతిలో దరఖాస్తులు చేసుకున్న రైతులు కోరుతున్నారు.పట్టా భూములు ప్రొహిబిటెడ్ ల్యాండ్స్ లో పడడం జరిగిందని. దరఖాస్తులు తొందరగా వెరిఫికేషన్ చేసి ప్రోహిబిటెడ్ ఉన్న పట్టా భూముల పరిష్కరించాలని స్థానిక ఎమ్మార్వో ను రైతులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు

దేవరుప్పుల, సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక):



మండలం లోని కడవెండి గ్రామానికి చెందిన భాషిపాక (ఎల్ఐసి)సోమయ్య (59) సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాంతోపాటు శ్రేణులు సోమయ్య మృతదేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో నాయకులు లీనారెడ్డి, రెడ్డి రాజుల రమేష్, యువజన నాయకులు, సోషల్ మీడియా సభ్యులు, గ్రామ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం

# ఒక రైతు ఆవేదన

**-తెలంగాణలో గత నెల రోజులుగా యూరియా కోసం రైతులు పడే ఆవేదన మీరు చూస్తున్నదే కానీ ఫర్టిలైజర్ షాపు వాళ్లు అగ్రికల్చర్**

అక్కంపేట్ మండల్. తెలంగాణ పత్రిక. 09



అధికారులతో కుమ్మక్కై ఈరోజు వరకు నాలుగైదు ఎకరాలు భూమి ఉన్నవాళ్లే లైన్ లో నిలబడుతున్నారు కానీ 10 ఎకరాలు 20 వివరాలు 30 ఎకరాల్లో పైబడి ఉన్నవాళ్లు ఇంటికి యూరియా బస్తాలు ఇలా చేరుతుంది అగ్రికల్చర్ అధికారులు ఫర్టిలైజర్ షాప్ వాళ్ళు దీనికి సమాధానం చెప్పవలసి అవసరం ఉంది ఎవరైనా అడిగితే మేము రూల్స్ ప్రకారం గా పోతున్నామని అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వాళ్లు రైతులకు సమాధానం చెబుతున్నారు కానీ ఫర్టిలైజర్ షాపు వాళ్లు రైతులు లైన్లో నిలబడితే 280 ఇవ్వవలసి వస్తుంది. అదే బయట బడ ఆసాములకు ఇస్తే 300 కు పైగా ఇవ్వవచ్చు ఫర్టిలైజర్ వాళ్ళ బిజినెస్ ఈ రకంగా సాగుతుంది కానీ మేమందరం రైతుల కోసమే పనిచేస్తున్నాం ఇబ్బందులు పడుతున్నాం అని అంటున్నారు కానీ అసలైన రైతుల బాధలు ఎవరికి అర్థం కావట్లేదు కానీ నాదొక చిన్న విన్నపం అగ్రికల్చర్ మరియు ఫర్టిలైజర్ షాప్ వాళ్లు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది ఈ నెల రోజులలో ఎంతమంది బడా రైతులు లైన్లో నిలబడ్డారో చెప్పగలుగుతారా ఆ రిపోర్ట్ ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉంది ఈ బాధలన్నీ చిన్నచిన్న రైతుల కైనా అక్కన్నపేట గిరిజన మోక్ష అధ్యక్షుడు లావుడియా. రైనా నాయక్. డిమాండ్ చేశారు.

# ఉద్యమాల ప్రతిధ్వని
# కాళోజి నారాయణ రావు జయంతి



నేరేడుచర్ల: సెప్టెంబర్ 9 తెలంగాణ పత్రిక

కాళోజి తెలంగాణ ప్రజల ఉద్యమాల కు పేరుగాంచారు. నిజాం దమన నీతికి నిరంకుశ తత్వానికి అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం పట్టారు. 1992లో భారత దేశ రెండు అత్యున్నత పౌర పురస్కారం పద్మభూషణ్ పొందారు. ఇలాంటి నాయకులకు స్ఫూర్తితో ఉద్యమాలు చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య ఉత్తం పద్మావతి నగర్ లో జయంతి కార్యక్రమానికి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, ఏ ఐ పి కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు అంబటి బిక్షం , టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, నియోజకవర్గ నాయకులు సందే సత్తెమ్మ, ఆనంద్ దేవయ్య లక్ష్మయ్య మల్లేశ్వరి నరసమ్మ మంగమ్మ చెన్నమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సంచార విముక్త జాతుల దినోత్సవం వేడుకలు 2025లిరవీంద్ర భారతి లో

సంగారెడ్డి సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి





సంగారెడ్డి జిల్లాలో సంచార విముక్త జాతులు, ఎంబిసి కులాలు 19వ తేదీన హైదరాబాదులోని రవీంద్రభారతిలో సంచార జాతుల దినోత్సవం సందర్భంగా అందరూ ఆహ్వానితులే కావున ఎంబిసి ఉపకులాల జిల్లాఅధ్యక్షులు హనుమంతు జోషి తెల్పడం జరిగినది. వెనుకబడినటువంటి కులాలకు అనుకూలంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగినది. ఈ యొక్క సమావేశానికి సంచార జాతి సంయుక్త ఉపకులాలు అందరూ రావాల్సిందిగా హనుమంతు జోషి తెలపడం జరిగినది. ఏది ఏమైనా మా యొక్క జాతలకు అవసరమైనటువంటి సేవలు అందించి ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి. పెద్దలకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మా యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరడం జరిగినది.

## ఈనెల 13 వ తేదిన జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 9



13 వ తేదీ రోజున జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని జిల్లా ఎస్పీ సూచించారు.రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

# అక్కన్నపేట బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

అక్కంపేట మండల్ తెలంగాణ పత్రిక.09





అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు బిజెపి ఆధ్వర్యంలో అక్కన పేట మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అలాగే రైతులకు సన్న వడ్లు బోనస్ ఫసల్ బీమా అమలు చేసి అలాగే ఎలక్షన్లో ఇచ్చిన హామీలను అమలు చేసి రైతు కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు ఎప్పుడు ఇస్తారు కౌలు రైతులకు రైతుబంధు ఎప్పుడు జమ చేస్తారు అలాగే రైతులకి యూరియా కొరత లేకుండా సకాలంలో యూరియన్ తెప్పించి అందించే విధంగా చూడాలని స్థానిక మంత్రి రైతుల గోస కనిపిస్తే లేదా రైతులను పట్టించుకోనిసీ ప్రభుత్వం గద్దె దిగాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులు రోడ్డు మీదకే వస్తుంటే కాంగ్రెస్ వాళ్ళు ఒకరేమో ఇక్కడ యూరియా కొరత లేదని ఒకరు చెప్తారు కేంద్రం ఇస్తలేదని బద్నాము చేస్తారు. కేంద్రం ఇచ్చే పథకాలేమో మేమే ఇస్తున్నాం చెప్పుకుంటే పబ్బం గడుపుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మీ మొండి వైఖరి నిరసిస్తూ ఈరోజు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు .జిల్లా కౌన్సిల్ సభ్యులు కరుణాకంటి నరేష్. మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్ మడక రవికుమార్. St మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు నూనావత్ మోహన్ నాయక్. గుగ్గులోత్ తిరుపతి నాయక్. మాజీ సర్పంచ్లు బానోత్ రవీందర్. మాలోత్ రాజ్ కుమార్ ఎల్లయ్య. బిజెపి నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్ కుంట సప్నారెడ్డి. లక్పత్ నాయక్. చందుపట్ల నాగరాజు జగదీశ్వర చారి సలేంద్ర తిరుపతి. రైనా నాయక్ కళ్యాణ్ విష్ణు సంతోష్ చౌహాన్ శ్రీధర్ రెడ్డి. స్వామి. పరశురాములు భాస్కర్ సమ్మిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శ్రవణ్ ప్రభాకర్ రజినీకాంత్ మధు ప్రవీణ్ రాజు రాజుkumar ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# యూరియా పాపం అంతా బీజేపీ దే

**-బండి సంజయ్, కిషన్ రెడ్డి బేషరత్ గా తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలి..**

**-లేదా రైతన్నలతో కలిసి బిజెపి నేతల ఇల్లను ముట్టడిస్తాం..**

**-జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9:



తెలంగాణ రాష్ట్రానికి యూరియా అందించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు వివక్ష చూపుతున్నారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ నేతలతో కలిసి డిసిసి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం అన్నారు. ఈ సందర్భంగా పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణకి కేంద్రం కేటాయించిన యూరియా 9.8 లక్షల టన్నులు, మళ్లీ మాట మార్చి ఇస్తానన్న యూరియా 8.3 లక్షల టన్నులు అదే కేంద్రం చివరికి తెలంగాణ రైతాంగానికి పంపిణీ చేసిన యూరియా 5. 32 లక్షల టన్నులు అంటే దీని అర్థం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైన కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కుట్రతో బిజెపి బిఆర్ఎస్ ఆడుతున్న కుట్ర లో భాగంగా రైతన్నలతో నాయకులే ధర్నాలు చేపిస్తున్నారు... అదేవిధంగా మీ ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన మాట ప్రకారం 2022లో మేక్ ఇన్ ఇండియాలో భాగంగా పూర్తిస్థాయిలో ఎరువుల ఉత్పత్తి దేశంలోనే చేస్తామని చెప్పిన ప్రధాని మోడీ 2025లో ఎందుకు యూరియా కొరతను సృష్టించా రో కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాధానం ఇవ్వాలి.. రామగుండంలో ఎరువుల ఉత్పత్తి చేసినట్లయితే తెలంగాణకి కావలసిన యూరియా మొత్తం ఉత్పత్తి ఇక్కడే జరిగేది కానీ కుట్రలో భాగంగా ప్రజా ప్రభుత్వానికి వ్యతిరేకత రావాలనే ఒకే ఒక కారణంతో తెలంగాణలో యూరియా కొరత బీజేపీ నాయకులె కృత్తిమ కొరత సృష్టిస్తున్నారు... కాంగ్రెస్ పార్టీ పక్షాన ఒక కార్యకర్తలుగా మేము ఏమంటున్నామంటే రైతన్నలరా అధైర్య పడకండి మీతో కలిసి మీమొస్తాం తక్షణమే యూరియా కొరత తీర్చకపోతే కేంద్రమంత్రి బండి సంజయ్ క్యాంప్ ఆఫీస్ తో పాటు బిజెపి నాయకుల ఇల్లు ముట్టడిస్తామని వారి ఇంటి ముందు ధర్నా చేస్తామని కదలి రావాలని రైతన్ననికి పిలుపునిస్తున్నాం... గతంలో 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో ఎందుకు యూరియా కొరత లేదో కేంద్ర ప్రభుత్వం చెప్పాలి అంటే అప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కొరత లేని యూరియా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే ఎందుకు వస్తుందో తెలంగాణ రైతాంగం గుర్తించాలి దయచేసి తెలంగాణ రైతన్నలారా బిజెపి బీఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయండి.. తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఎంపీలను ఎనిమిది మంది ఎమ్మెల్యేలను ఇద్దరు ఎమ్మెల్సీలను తెలంగాణ ప్రజలు అందిస్తే కేవలం రైతులకు అందించాల్సిన యూరియా విషయంలో కూడా కనీస సరఫరా అందించలేక పోతే మీరందరూ ఎందుకు ఉన్నారు చెప్పండి ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో చిన్న తప్పు దొర్లితే ప్రశ్నించే బండి సంజయ్ తెలంగాణ రైతాంగ మొత్తం సంక్షోభంలో పడిపోతా ఉంటే మీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్ర సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్ ఏం చేస్తున్నారో తెలంగాణ రైతాంగానికి తక్షణమే సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఈ పత్రికా విలేఖరుల సమావేశంలో నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, రామిడి తిరుపతిరెడ్డి, , నాయకులు కుంభాల రాజకుమార్ నూనె గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు సాయిరి దేవన్న వరాహల చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు అందించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం

**-అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మండల రైతులు**

వాంకిడి ,సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక ):-



వాంకిడి మండల కేంద్రంలోని సహకార సంఘం ఎదుట ఎరువుల కోసం మంగళవారం మధ్యాహ్నం రైతులు ధర్నా చేశారు. ఖరీఫ్ సీజన్ కాలం అయిపోతున్నా ఎరువులు అందుబాటులో లేవని మండల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సకాలంలో ఎరువులు అందించడంలో విఫలమైందని ఎద్దేవా చేశారు. బి.ఆర్.ఎస్ పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితి ఎన్నడూ లేదని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ సమస్య నెలకున్నదని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఎరువుల టోకెన్ల కోసం మూడు నెలల నుంచి సహకార సంఘం కార్యాలయంలో తమ పత్రాలు ఇచ్చిన ఇప్పటివరకు టోకెన్ జారీ చేయలేదని నిన్న, మొన్న వచ్చిన వారికి, తెలిసిన వారికి , టోకెన్లు జారీ చేస్తున్నారని అధికారులపై రైతులు మండిపడ్డారు. చేను పనులు వదిలిపెట్టి ఎన్ని రోజులు మీ కార్యాలయాల చుట్టూ తిరగాలని అధికారులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు నచ్చచెప్పిన వినకుండా కార్యాలయం ఎదుట రైతులు ధర్నా చేపట్టారు. పాత తేదీల ప్రకారం రైతులకు ఎరువుల టోకెన్లు జారీ చేయాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని రైతులు అధికారులను హెచ్చరించారు.

# కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవడమే సర్కార్ లక్ష్యం

**-62 మందికి రూ.19.97 లక్షల విలువ చేసే చెక్కులు పంచిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9:



ప్రభుత్వవైద్యపరమైన ఇబ్బందుల్లో ఉన్న పేదలకు చేదోడు వాదోడుగా ఉండాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 62 మందికి 19.97 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులతోపాటు మరో 17 మందికి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయడం, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే సీఎంఆర్ఎఫ్ నుంచి సహాయాలు అందజేస్తున్నదని వివరించారు. వైద్యం కోసం ఖర్చు పెట్టిన మొత్తాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఇవ్వలేకున్నా కొంత మేరకు ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తున్నదని ఆయన వివరించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకం దారులకు ఉచిత విద్యుత్తు, చౌకధరల దుకాణాల ద్వారా దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పంపిణీ అందజేస్తూ పేదల కడుపులు నింపుతున్నామన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఆదరణ చూపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెసి అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, అనభేరి రాధాకిషన్ రావు, చింతల లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, జి.సంపత్ రెడ్డి, గుంటి మల్లేశ్, పెంట వినోద్ కుమార్, కాసర్ల సంపత్, వీర చంద్రారెడ్డి, కంది అశోక్ రెడ్డితోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
బుధవారం,
సెప్టెంబర్ 10 2025
కరీంనగర్


# పోలీస్ శాఖకి గణేష్ ఉత్సవ సమితి,విశ్వహిందూ పరిషత్ నాయకుల సన్మానం

**-గణేష్ నిమజ్జనం ఉత్సవం విజయవంతంగా నిర్వహించినందుకు సన్మానం**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 9

గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలో రెండు రోజుల పాటు జరిగిన గణేష్ నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కల్పించిన పోలీస్ శాఖకు గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్ తరుపున కృతజ్ఞతలు



తెలియజేస్తూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కి ,డిఎస్పి రఘు చందర్ ని పట్టణం సి ఐ కరుణాకర్ కి,పట్టణ ఎస్ ఐ కుమారస్వామి రాజుకిరణ్, సుప్రియ,మల్లేశంకు సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు బోయిని పద్మాకర్ ,అధ్యక్షుడు జిట్టవేణి అరుణ్ కుమార్ ,కార్యదర్శి పరంధం ,వి ఎచ్ పి జిల్లా కోశాధికారి రాములు,విఎచ్ పి జిల్లా సహ కార్యదర్శి సంతోష్ భజరంగ్ దళ్ టౌన్ కన్వీనర్ పాదం మహేందర్ ,ఉత్సవ సమితీ సభ్యులు ,లింగంపేట శ్రీనివాస్, సుధాకర్,ఠాగూర్ కిషోర్ సింగ్, అరవ లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు

**-19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఫోటో ఎక్స్‌పో కార్యక్రమం ఉంటుంది**

సంగారెడ్డి సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫోటో ఎక్స్పో గోడపత్రికను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వట్టిపల్లి మండల అధ్యక్షులు మాట్లాడుతూ, ఫోటోగ్రాఫర్లకు 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరిగే ఫోటో ఎక్స్పో కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఫోటో తీయడం అంటే ఫోటోగ్రాఫర్స్



అందరూ ఉంటారు వారిలో కొంతమందికి మాత్రమే ప్రావీణ్యత ఉంటుంది కాబట్టి ఫోటోను తీయడంలో కలిసికట్టుగా తీసి, వివిధ నమూనాల చిత్రీకరణ ఫోటోలను తీసి మాజీయంలో పెట్టే ఆలోచనలో ఉండి తీయాలని వేడుకున్నారు. ప్రతి వారికి ఒక కల ఉంటుంది కాబట్టి అందులో ఫోటోగ్రాఫర్స్ కూడా కళాకారులు చాలా ఉంటారు అందులో మంచి ఫోటోలు మంచి ఫ్రేమ్ అయినటువంటి ఫోటోలను తీసి బహూకరించినట్లయితే జీవితాంతం జ్ఞాపకం చేసుకునే పరిస్థితిలో ఉంటాయని తెలపడం జరిగినది. కావున ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజు, సభ్యులు యాదగిరి, రాజు, విజయ్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నర్సాపూర్ MLA సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్ ప్రతినిధి. సెప్టెంబర్ 9(తెలంగాణ దినపత్రిక)

కౌడిపల్లి మండలం ముట్రాజ్ పల్లి గ్రామంలో నిన్న గ్యాస్ సిలిండర్ పేలడంతో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ ఇల్లు స ధ్వంసం కావడం జరిగింది. ఈ ఘటనలో ఇంట్లోని నిత్యావసర సరుకులు మరియు ఇతర సామాగ్రి పూర్తి గా ధ్వంసం అయ్యాయి . ఎమ్మెల్యే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. HP గ్యాస్ మేనేజ్మెంట్ తో మాట్లాడి వారికి సంబంధించిన ఇన్సూరెన్స్ మరియు నష్టపరిహారం తొందరగా వచ్చే విధంగా చూడాలని వారికి సూచన చేయడం జరిగింది. స్థానిక ఎమ్మార్వో మరియు ఎంపీడీవో గారికి ఆర్ఐ గారికి వారికి తొందరగా సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది.ప్రమాద సమయంలో ఎవరికీ ప్రాణనష్టం



జరగకపోవడం సంతోషకరం అని పేర్కొంటూ, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ RI శ్రీహరి మరియు నాయకులు మాజీ జిల్లా కోప్షన్ మెంబెర్ మన్సూర్,దుర్గా రెడ్డి,రాజి రెడ్డి మాజీ సర్పంచ్ ఎల్లయ్య జడ్పీటీసీ కవిత అమర్ సింగ్ మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా ఎంపీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు



ప్రవీణ్ కుమార్ మాజీ సర్పంచ్ సంజీవ్, మాజీ ఉప సర్పంచ్ ఊరట్ల శివ,మాజీ సర్పంచ్చేఖర్ గుప్తా,సత్య గౌడ్, కల్లూరి సంజీవ,లక్ష్మయ్య రామాంజనేయులు,సందీప్,భిక్షపతి,లింగం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భాష అస్తిత్వ స్ఫూర్తి మన కాళోజీ

కరీంనగర్ సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక):

శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల (స్వ) తెలుగు విభాగం ఆధ్వర్యంలో నేడు తెలంగాణ భాషా దినోత్సవం ఉత్సాహంగా, ఘనంగా జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ భాషకు కాళోజీ నారాయణరావు ప్రాణం పోశారని, ఆయన అస్తిత్వం, స్ఫూర్తే మన భాషా గౌరవమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతినే తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం ఎంతో సముచితమని పేర్కొన్నారు. విద్యార్థులు భాష పట్ల గర్వంతో ఉండాలని, దానిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.



తెలుగు విభాగ అధ్యక్షులు డా. బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ, “మన భాష మన జీవనాడి. విద్యార్థులు నిర్భయంగా, గర్వంగా తెలంగాణ భాషలోనే తమ ఆలోచనలను వ్యక్తీకరించాలి” అని సూచించారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. హర్ జ్యోత్ కౌర్ మాట్లాడుతూ, నేటి సినీ రంగంలో తెలంగాణ భాష



ఎంతో మధురంగా వినిపిస్తోందని చెప్పారు. తెలుగు విభాగ అధ్యాపకులు బూర్ల వెంకటేశ్వర్లు, డా. ఆర్. శ్రీనివాస్ కాళోజీ భాషా ఉద్యమ స్ఫూర్తిని స్మరించగా, డా. పి. చైతన్య, డా. పి. అనిల్, పి. శంకర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దంత సమస్యలపై అవగాహన పెంచుకోవాలి

**- పట్టణ సీఐ వినాయక్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 9 తెలంగాణ పత్రిక

“దంత సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలి” అని పటాన్‌చెరు పట్టణ సీఐ జి. వినాయక్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. స్థానిక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, భాగ్య ఆధ్వర్యంలో MNR డెంటల్ కళాశాల సహకారంతో ఒకరోజు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ వినాయక్ రెడ్డి, యువత గుట్కా, పొగాకు, పాన్ మసాలా, శీతల పానీయాలకు దూరంగా ఉండాలని,




వీటి వలన నోటి క్యాన్సర్లు, దంత వ్యాధులు వస్తాయని హెచ్చరించారు. పటాన్‌చెరును “మినీ ఇండియా”గా అభివర్ణిస్తూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై, ముఖ్యంగా దంతాలపై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులకు అవగాహన కల్పించినందుకు MNR డెంటల్ కళాశాల వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్



విభాగం మరియు MNR డెంటల్ కళాశాల మధ్య అవగాహన ఒప్పందం (MoU) కుదిరింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ. వెంకటేశం, డాక్టర్ కరుణాకుమారి, భాగ్య కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. శివదీప్తి, కళాశాల అధ్యాపకులు మరియు డెంటల్ కళాశాల వైద్యులు సత్య, షకీల్ తదితర 20 మంది సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 300 మంది విద్యార్థులకు ఉచిత దంత చికిత్స అందించారు.

# సాయి ప్రశాంతి పాఠశాలలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

దేవరుప్పుల,సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో ప్రజాకవి రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజీ 100వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం కూడా ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ తోటకూరి స్వప్న, తెలుగు ఉపాధ్యాయుడు గాదరబోయిన లింగయ్య మంచి ఉపన్యాసంతో తెలుగు భాష యొక్క ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి





నర్సాపూర్ ప్రతినిధి. సెప్టెంబర్ 9(తెలంగాణ దినపత్రిక)

కౌడిపల్లి మండలం ముట్రాజ్ పల్లి గ్రామంలో నిన్న సాయంత్రం గ్యాస్ సిలిండర్ పేలడంతో ఒక ఇల్లు స్వల్పంగా ధ్వంసం కావడం జరిగింది. ఈ ఘటనలో బాధిత కుటుంబ సభ్యులను నేడు ప్రత్యక్షంగా కలసి పరామర్శించిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి , వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రమాద సమయంలో ఎవరికీ ప్రాణనష్టం జరగకపోవడం సాంత్వనకరమని పేర్కొంటూ, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.ద

# హనుమకొండ జిల్లా 47 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ రావుల విద్యాసాగర్ తల్లి స్వర్గస్తులయ్యారు

తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్ 9



వారికి పూలమాలవేసి శ్రద్ధాంజలి తెలిపారు టిపిసిసి మాజీ సయ్యద్ రాజాలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నంద నూరి కుమారస్వామి క్రాంతి భరత్ రాజ్ తిరుపతి మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురం డివిజన్ ఎస్ఎన్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి శంకుస్థాపన



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 9 తెలంగాణ పత్రిక

గతంలో గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు వేసిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కారణంగా రోజురోజుకూ పెరుగుతున్న డ్రైనేజీ సమస్యలతో ఎస్ఎన్ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు సుమారు రూ.12 లక్షల నిధులు మంజూరు చేయించి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించామని GHMC స్టాండింగ్ కమిటీ సభ్యులు, రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు. ఎస్ఎన్ కాలనీలో స్థానిక ప్రజల సమక్షంలో శంకుస్థాపన చేసిన ఆమె, డ్రైనేజీ పనులు పూర్తయ్యాక సీసీ రోడ్ నిర్మాణం కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.కార్పొరేటర్ కృషి వల్ల సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నందుకు స్థానికులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హబీబ్ భాయ్, మైనార్టీ అధ్యక్షులు హబీబ్ జానీ, పీటర్ పాల్స్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్, రాంజీ, సామ్రాట్, కృష్ణ, వివేక్, శ్రీనివాస్, రఫీ, జియ్యారి కుమార్, రమేష్, సుంకు స్వామి, రాజు, రఫీ, షఫి తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా పాకాల రేణుకకు ఘన సన్మానం

**-బోధన్ డివిజన్ (ట్రస్మా ) వారి ఆధ్వర్యంలో...**

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9



బోధన్ మండలంలోని సరయు గార్డెన్స్ లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం (ట్రస్మా)బోధన్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కోటగిరి శ్రీ వివేకానంద పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పాకల రేణుకను ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఆమె ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థిని విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అభ్యసించడంతోపాటు విద్యార్థుల పట్ల క్రమశిక్షణతో ఉండాలని గురువుల పట్ల గౌరవ మర్యాదలతో ఉంటూ గురువులను పూజించాలని పలు సూచనలను చెప్తూ ఉండేవారని అన్నారు. శ్రీ వివేకానంద పాఠశాలలో ఆమె సేవలను గుర్తించి బోధన్ శాసనసభ్యులు ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షులు కొడాలి కిషోర్, బోధన్ అధ్యక్షులు హరికృష్ణ, ట్రస్మా నాయకులు దిగంబర్, సూర్య ప్రకాష్, శ్రీనివాసరావు, రాజు, సత్యనారాయణ , హనుమంతరావు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్,సెప్టెంబర్9(తెలంగాణ పత్రిక)



పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా హైదరాబాద్ లో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ నరేందర్ రెడ్డి తో మాట్లాడుతూ ఈ నెల 15 వ తేదీన కామారెడ్డిలో జరిగే బహిరంగ సభకు కరీంనగర్ నుండి భారీగా తరలి రావాలని చెప్పారని అన్నారు. కరీంనగర్ లో నాయకులంతా ఒక్క తాటిపై పనిచేయాలని కార్యకర్తలలో కన్ఫ్యూజ్ క్రియేట్ చేయవద్దని ఎవ్వరికి వారు టికెట్లు మీకే ఇస్తాం అని ఇష్టానుసారంగా ప్రకటించవద్దని ఆవ్యవహారమంతా అధిష్టానం చూసుకుంటుందని చెప్పారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాద



# సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి పై బదిలీ వేటు

సంగారెడ్డి సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా కేంద్రమైనటువంటి సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి ప్రభుత్వం బదిలీ చేసినది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి లోకేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్డీవో రవీందర్ రెడ్డిని వెంటనే రెవెన్యూ శాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. రవీందర్ రెడ్డిని అకస్మాత్తుగా జరిగిన ఈ బదిలీ రెవెన్యూ శాఖలో సంగారెడ్డి జిల్లాలో చర్చనీయాంశంగా మారినది. అకస్మాత్తుగా ఆర్డీవో రవీందర్ రెడ్డి పై బదిలీ వేటు వేయడం ఏమిటని రెవెన్యూ అధికారుల్లో గుబులు పుట్టిస్తున్న చర్చనీయాంశం. ఎవరు ఏమనుకున్నా ఇంకా ఎంతమంది బదిలీ అవుతారు అని ప్రశ్నార్థకంగా మిగిలింది.

# నష్టపరిహారం చెల్లించాలని తహసిల్దార్ కు వినతి

ముధోల్,09సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లో ఈ యేడు కురిసిన భారీ వర్షాలకు రైతులు సాగుచేసిన సోయా,పత్తి, మినుము, కంది పంటలు తీవ్రంగా నష్టపోయారని మంగళవారం ముధోల్ మండల రైతులు తహసిల్దార్ శ్రీలతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం భారీ వర్షాలకు నష్టపోయిన పంటల వివరాలను సేకరించాలన్నారు. ఎకరానికి రూ .30వేలను చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. అప్పులు చేసి రైతులు పంటలను సాగు చేశారని పేర్కొన్నారు. భారీ వర్షాలకు పంటలను వ్యవసాయ అధికారులచే సర్వేలు చేపట్టి నష్ట పరిహారం అందించే విధంగా చూడాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, వీడిసిఅధ్యక్షులు విట్టల్, నాయకులు రోళ్ళ రమేష్, బోయిడి అనిల్,పోతన్న, జీవన్, జంబుల సాయి ప్రసాద్, బత్తినోళ్ళ సాయి రైతులు తదితరులున్నారు.

# సీఎం సహాయనిది నిరుపేదలకు వరం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి గాజులరామారం నివాసి దుంపల భాస్కర్ రావు అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి వైద్యాపరీక్షల నిమిత్తము ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి రెండులక్షల యాభైవేల ఎల్ఓసీ మంజూరు చేపించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలలో చికిత్స పొందేవారు చికిత్స నిమిత్తము వైద్యసేవల కోసం ప్రభుత్వ అందించే ఆర్థిక సహాయం పొందాలని అన్నారు. సహాయనిది నిరుపేద ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల ప్రసాద్, మురళి, లక్ష్మయ్య, పి నరసింహమూర్తి, టి శ్రీనివాస్, కే మల్లేష్, వీరయ్య, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి బోధనాభ్యసన సామగ్రి మేళా

-ఇచ్చోడ ఎంఈఓ కసావత్ విక్కుసింగ్ చేత ఓపెనింగ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్ సి -9 :-




ఇచ్చోడ మండలంలోని స్థానిక జెడ్పిఎస్ఎస్ పాఠశాలలోమంగళవారం రోజునా ఎంఈఓ చేత ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని బోధన అభ్యసన సామాగ్రిని ప్రదర్శించడం జరిగింది. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సందర్శించారు. తర్వాత జిల్లాకు పది మందిని సెలెక్ట్ చేసి పంపడం జరిగింది. కార్యక్రమంలో ఎంఈఓ కసావత్ విక్కుసింగ్ ఎమ్మార్సీసీ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి

ముధోల్,09సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లోని మండల పరిషత్ కార్యాలయంలో 111 కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి సూపరిండెంట్ అశోక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారని, ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజాకవి, తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రసాయన పరిశ్రమల్లో యూరియా వాడకం మూలన కాంగ్రెస్ మంత్రుల బడా నాయకుల పరిశ్రమలకు యూరియా గా మళ్లింపుతో రైతులకు యూరియా కొరత సృష్టించి కేంద్ర ప్రభుత్వం పై నిందలు వేయడం కాంగ్రెస్ పార్టీకి తగునా

కోహెడ మండల్. తెలంగాణ పత్రిక.09



వాన కాలం పంటలకు గతేడాది సెప్టెంబర్ 8.వరకు 8.05 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు జరిగినప్పుడు రాని యూరియా కొరత ఈ ఏడూ వానాకాలం పంటలకు సెప్టెంబర్ 8.వరకు 8.23 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు జరిగింది ఇంకా 25.వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉంది ఎందుకు రైతులకు యూరియా అందించలేకపోతున్నారో రైతులకు సమాధానం చెప్పవల్సింది పోయి నరేంద్ర మోదీ గారిపై కేంద్ర ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం సాగిస్తారా ఇదేనా కాంగ్రెస్ ప్రజాపాలన వ్యాపారులతో కాంగ్రెస్ నాయకులు కుమ్మకై బ్లాక్ మార్కెట్ ద్వారా యూరియా విక్రయాలు సాగిస్తూ యూరియా కొరత సృష్టించే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ స్టాచ్ వద్ద బిజెపి మండలశాఖ నేతృత్వంలో దగ్ధం చేసి ప్రజలను రైతులను అన్ని విధాలా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెదిగాలని నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వేంకటేశం లు మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకులకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా ఎంత పంపించారో కనీస అవగాహన లేకుండా ముందు చూపులేకపోవడం సెప్టెంబర్ 8.వరకు గతం కంటే ఎక్కువ యూరియా కొనుగోలు జరిగింది కూడా తెలియకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇస్తానని చెప్పిన హామీలు వృద్ధులకు వితంతువులకు 4.వేలు వికలాంగులకు 6.వేలు పింఛన్ పెంపు, మహిళలకు 2500 లు, పెళ్ళైయిన అమ్మాయికి తులం బంగారం 1.లక్ష రూపాయలు నిరుద్యోగ యువతకు ఇస్తానని చెప్పిన నిరుద్యోగ భృతి కామారెడ్డి డిక్లరేషన్ 42%శాతం బిసి రిజర్వేషన్లు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక హామీలు విస్మరించి ప్రజలు దుమ్మెత్తిపోస్తున్న ఈ తరుణంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను కప్పి పుచ్చుకోవడానికే ప్రజల దృష్టిని మళ్ళించేందుకే కేంద్ర ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం సాగించేందుకు రోడిపైకి వచ్చి ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల విధానాన్ని ప్రజలు లోతుగా ఆలోచించాలని కోరారు బిజెపి పార్టీ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం 2014 నుండి అధికారంలో ఉన్నది 2024 వరకు తెలంగాణ రాష్ట్రం లో యూరియా కొరత రానిది ఈ స్కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఎందుకు యూరియా కొరత ఏర్పడిందో ఒకసారి రైతాంగం ఆలోచిస్తే కాంగ్రెస్ నాయకులే బ్లాక్ మార్కెట్ కు తరలించి చేసే దందా పుణ్యమా?లేక పరిశ్రమలకు తరలిస్తున్న పాపమా? ఈ యూరియా కొరత అనేది అర్థమవుతుందని తెలిపారు అనవసరంగా అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మలను దగ్ధం చేసే చిల్లరవేశాలు చేస్తే బిజెపి ఆధ్వర్యంలో కూడా ఊరూరా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం దిష్టిబొమ్మలను దగ్ధం చేసే కార్యక్రమాలకు పిలుపునిచ్చే పరిస్థితి తయారు చేసుకోవద్దని కాంగ్రెస్ నాయకులకు సూచించారు ఈ కార్యక్రమంలో జాలిగం రమేష్, ఖమ్మం వేంకటేశం,తో పాటుగా మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి,పిల్లి నర్సయ్య, గుగ్గిళ్ల శ్రీనివాస్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, బండ జగన్,మ్యాకాల సురేందర్ రెడ్డి, రామంచ రాంచంద్రరెడ్డి, కక్కర్ల దామోదర్, కంది సత్యనారాయణ రెడ్డి, చేపూరి తిరుపతి, నాగు అజయ్, ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బోలుమల్ల ఆంజనేయులు, కొండబత్తిని సతీష్, నరాల శ్రీకాంత్, దాసరి వెంకటేష్, చిగురు సంజీవరెడ్డి, బండ సుమన్, ముంజ సాగర్, గుళ్ల సతీష్, జాలిగం అనిల్, దానావేని రమేష్,ఎడమల రాజు, గొర్ల వెంకటస్వామి, అన్నాడి మధుసూదన్ రెడ్డి, పందిపల్లి రవితేజ, సూరు రాజు, జాగిరి శ్రీనివాస్, కత్తెర శ్రీనివాస్, అందవేని రాములు, గుర్రం వెంకటరెడ్డి, మెండే సంతు, సంగెం మహేష్, శతావేని హరీష్,జాగిరి పర్శరాములు, రాగుల మహేష్, రాజు, ఇట్టిరెడ్డి బాల్ రెడ్డి,మూల రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, కొమ్మిడి సంజీవరెడ్డి, పెరుగు సంజీవరెడ్డి, మెట్టు సంజీవరెడ్డి, దొంగల మహేందర్ రెడ్డి, బట్టు రవీందర్ రెడ్డి, రాగుల రాకేష్, తడకల సంజీవరెడ్డి, కరెడ్ల నర్సింహారెడ్డి, పులగుర్ల రాజిరెడ్డి, జాలిగం బాలయ్య, గువ్వాడి రవీందర్, పోలు సంతోష్, బోయిని యాదయ్య, కొత్తూరు వెంకటేష్, బుర్ర రమేష్, ఎగుర్ల ఐలేష్, కే రాజు, సతీష్, సీఎచ్ సంపత్, శ్రీనివాస్, ఐలయ్య, పి. సురేష్, తదితరులు పెద్దఎత్తున హాజరయ్యారు

# వీధుల్లో కుక్కలు పిల్లలు పెద్దలు అప్రమత్తంగా ఉండాలి

-పల్లెలు పట్టణాలు లేకుండా పెరిగిపోతున్న కుక్కల జాతి.

సంగారెడ్డి సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...





కుక్క అన్నాక కరుస్తుంది, అది ముద్దు పెట్టుకుంటుంది, మూతి నాకుతుంది అని మాత్రమే అనుకుంటే అది మీ మూర?త్వం. అది ఊర కుక్కైనా, పెంపుడు కుక్కైనా, జాతి కుక్కైనా, వాక్సిన్లు వేసిన కుక్కైనా ప్రతి కుక్క కాటుకి తప్పకుండా రేబీస్ రాకుండా చికిత్స తీసుకోవాలి. చికిత్స తీసుకోకుండా నువ్వు తీసుకునే రిస్కు విలువ నీ ప్రాణం కావచ్చు. రేబీస్ సోకిన కుక్క మెదడులో రేబీస్ వైరస్ ఉంటుంది. అక్కడ్నుంచి దాని లాలాజల గ్రంధులకు (సలైవరీ గ్లాండ్స్)పాకి దాని ఉమ్మిలోఆ వైరస్ డాన్సు చేస్తూ ఉంటుంది. రేబీస్ సోకిన కుక్కకి మతి భ్రమిస్తుంది, దాంతో అది విచక్షణారహితంగా కనపడినవాళ్లందర్నీ కరుస్తుంది. ఎక్కడ, ఎంత కరిచింది అన్నది ముఖ్యం. మన మెదడు నుంచి గాయం ఎంత దూరం ఉంది, ఎంత లోపలికి ఉంది అన్నది రేబీస్ మనకి వచ్చే వేగాన్ని డిసైడ్ చేస్తాయి. ఉదా, ముఖం మీద కరిస్తే, కాలు మీద కరిచిన దానికంటే వైరస్ త్వరగా మెదడుని చేరుకుంటుంది. అలాగే చర్మం పైన పన్నుతో గీకడం లేదా తెగిన చర్మం మీద కుక్క నాకడం కంటే పన్ను లోపలికి దిగినట్లు కరిస్తే మెదడుని చేరే వేగం ఎక్కువ. మన ఒంట్లో నాడులు ( నర్వ్స్) అన్నీ మెదడుకి వెళ్తాయి. ఈ వైరస్ కరిచిన చోటుని ఉన్న నాడిని పట్టుకుని పైకెళ్ళి మెదడుని చేరుకుంటుంది. అక్కడ మెదడుని తిని వృద్ధి చెందుతుంది. అదీ విషయం. ఇక పోతే మనకేదో దెబ్బ తగిలి దాన్ని కుక్క నాకినా, లేదా కుక్క కరిచినా అది రేబీస్ సోకే అవకాశం ఉన్న గాయంగా పరిగణించాలి. కుక్కే కాదు పిల్లి, ఎలుక కరిచినా ఇదే జాగ్రత్తలు తీసుకోవాలి. వాటివలన కూడా రేబీస్ వస్తుంది. కుక్క కాళ్ళతో గోకితే ఈ ఇబ్బంది లేదు. అలాగే కుక్క తిన్న ఆహారాన్ని తిన్నా కూడా ఇబ్బంది లేదు. (ఇలా తినేవాళ్ళు ఉన్నారు). రేబీస్ ఈ రకంగా రాదు. మొత్తానికి ఇక గాయాన్ని ముందు సబ్బుతో బాగా కడగాలి. సబ్బులోని క్షారగుణం వలన వైరస్ నిర్వీర్యం అవుతుంది. ఈ కడగటం నీరు ధారగా కారే కుళాయి కింద కడగాలి అంటే వాడిన నీరు మళ్ళీ వాడకూడదు. గాయానికి కట్టు కట్టొచ్చు కానీ కుట్లు వెయ్యకూడదు. కుట్లు వెయ్యటం వలన రేబీస్ వైరస్ని సరాసరి సూదితో నాడిలోకి ఎక్కించే అవకాశం ఉంది. కుట్లు వెయ్యాలా వద్దా అన్నది డాక్టర్ నిర్ణయిస్తారు. కుక్క కరిచిన రోజే ఆంటీ రేబీస్ వాక్సిన్ వేయించుకోవాలి. అక్కడ్నుంచి మిగతా మూడు డోసులూ క్రమం తప్పకుండా సమయానికి వేసుకోవాలి. ఈ వాక్సిన్ అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభిస్తుంది. కొన్నిసార్లు కరిచింది రేబీస్ ఉన్న కుక్కే అని నిర్ధారణ అయినపుడు, గాయం పెద్దది ఉన్నప్పుడు అక్కడ చేరిన వైరస్ ని నిలువరించడానికి రేబీస్ ఇమ్యునోగ్లోబులిన్ ఇంజెక్షన్ చేస్తారు. ఇది అన్నివేళలా అవసరం లేదు, అలాగే అందుబాటులో ఉండదు. ఏదైనా గాని వైరస్ మెదడుకి చేరనంత వరకే, ఒకసారి చేరాక రేబీస్ వస్తుంది. దీనికి వైద్యం లేదు. మరణం తథ్యం. కాబట్టి కుక్కలకి దూరంగా ఉండండి. కుక్కలున్న ఇళ్లకి దూరంగా ఉండండి. ఎక్కువ పెంపుడు కుక్కలకు తర్ఫీదు ఇవ్వరు కాబట్టి అవి కరుస్తాయి. వాటి జోలికి వెళ్ళకండి. మీ పిల్లలని ఒంటరిగా రోడ్డుపైకి పంపకండి.

# అత్యాచారం చేసిన కేసులో నిందితుడి అరెస్ట్

కరీంనగర్ టౌన్,సెప్టెంబర్9(తెలంగాణ పత్రిక)



జ్వరంతో బాధపడుతున్న యువతిని ఆమె తల్లిదండ్రులు సెప్టెంబర్ 6వ తేదీన కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు.ఆసుపత్రిలో కాంపౌండర్,ఓటీ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న మహారాష్ట్రకు చెందిన పెద్ది దక్షన్ మూర్తి దక్షిణామూర్తి (23) అనే వ్యక్తి రాత్రి విధుల్లో ఉండగా బాధితురాలికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని బాధితురాలు తన తండ్రికి చెప్పడంతో, అతను వెంటనే కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు క్రైమ్ నెంబర్ 343/2025, సెక్షన్ 64(2)(ఇ) బిఎన్ యస్, 2023 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు వెంటనే ఆసుపత్రికి వెళ్లి సాక్షులను విచారించారు. టెక్నికల్ ఆధారాలను సేకరించారు. ఆధారాలన్నీ పరిశీలించిన తరువాత, సెప్టెంబర్ 8న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడు పెద్ది దక్షన్ మూర్తి (23) దక్షిణామూర్తి, తండ్రి పోచన్న, వయసు 23 సంవత్సరాలు. అతను మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా, సిరోంచ తాలూకా, లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందినవాడు. అతను ఇంటర్మీడియట్ (బైపిసి) వరకు చదువుకుని, నాలుగు సంవత్సరాల క్రితం కరీంనగర్ వచ్చాడు. మొదట ఆర్కిడ్ ఆసుపత్రిలో వార్డ్ బాయ్‌గా పని చేసి, ఆ తర్వాత హరిణి ఆసుపత్రిలో మేల్ స్టాఫ్ నర్సుగా చేరాడు.అయితే, తరచుగా మద్యం సేవించి డ్యూటీకి రావడం వల్ల అతడిని ఉద్యోగం నుంచి తొలగించారు.అనంతరం స్వగ్రామానికి వెళ్లి తిరిగి కరీంనగర్ వచ్చి ఈ ఆసుపత్రిలో కాంపౌండర్‌గా చేరాడు. నిందితుడు తరచుగా అశ్లీల వెబ్‌సైట్లు చూస్తూ, మద్యం సేవించి విధులకు హాజరయ్యేవాడు అని పోలీసులు తెలిపారు.దర్యాప్తులో భాగంగా, ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం వహించినట్లు తేలితే సంబంధిత అధికారులకు నివేదిక పంపి తగు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వాటికి బానిసలు కావద్దని పోలీసులు సూచించారు. ఈ కేసులో నిందితుడు చెడు అలవాట్లకు బానిసై తన జీవితాన్ని నాశనం చేసుకోవడమే కాకుండా, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డాడు అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# డ్రగ్స్ నిర్మూలించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**-తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

భీమదేవరపల్లి మండల ప్రతినిధి, బుగ్గ సుదీర్ కుమార్ సెప్టెంబర్ 9,(తెలంగాణ పత్రిక)



భారతదేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో డ్రగ్స్ రోజురోజుకు విచ్చలవిడిగా అమ్ముతూ ,అక్రమ రవాణా చేస్తూ దొరికిపోవడం జరుగుతుంది.గంజాయి డ్రగ్స్ వాడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది చిన్నపిల్లల నుండి డిగ్రీ పీజీ చేసే విద్యార్థులే కాకుండా ప్రజలు సామాన్య మానవులు కూడా కూలి పని చేసుకునే ప్రజలు గంజాయి డ్రగ్స్ వీటికి మద్యానికన్నా కొంత డబ్బు తక్కువ ఉండడంవల్ల డ్రగ్స్ గంజాయి వైపు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు సిగరెట్ల లో వాడుకోవడం జరుగుతుంది. గంజాయి పట్టణాల నుండి పల్లెలకు వరకు ప్రాకి ఇక్కడ ఉన్న పిల్లలు విద్యార్థులు, విద్యార్థినీలు యువకులు, కార్మికులు,కర్షకులు,ఉద్యోగులు,సినీతారలు, ఉన్నత విద్యలు అభ్యసించిన వారు సైతం , చదివే విద్యార్థులు వీటికి బానిసై వారి యొక్క జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ అమ్మేవారు, తయారు చేసేవారు డ్రగ్స్ మాఫియా కోట్ల రూపాలు సంపాదించుకుంటే గంజాయి తాగిన మన పిల్లలు జైల్లపాలై శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురై బైకుల పైన గంజాయి తాగిన వ్యక్తులు బైక్ల పైన కార్ల పైన ఆ మత్తులో డ్రైవింగ్ చేస్తూ అనేకమంది చనిపోవడం జరుగుతుంది అంతేకాకుండా గొడవలు, హత్యలు, అత్యాచారాలు ,మానభంగాలు చేస్తున్నారు ప్రభుత్వాలు డ్రగ్స్ ను కట్టడి చేయడంలో ఎందుకు ఇంత విఫల, డ్రగ్స్ వల్ల మతిస్థిమితం కోల్పోయి చనిపోతున్న పిల్లల తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోతున్న ప్రభుత్వాలు పాఠశాలల నుండి ప్రభుత్వ కాలేజీలు ప్రైవేట్ కాలేజీలు ఇంజనీరింగ్ కాలేజీలు మెడికల్ కాలేజీలలో కాలేజీ యజమాన్యాలపై అవగాహన సదస్సు కల్పించి గంజాయి వంటి మత్తు పదార్థాలు కళాశాలలోకి రాకుండా ఉండాలని ప్రభుత్వం అవగాహన కల్పించాలని,ఒకవేళ కనుక గంజాయి డ్రగ్స్ కు బానిసైన విద్యార్థులు మీ కళాశాలలో ఉంటే మీ కళాశాలకు పర్మిషన్ రద్దు చేస్తామని కళాశాలలకు నోటీసులు ఇవ్వాలి రోజురోజుకు గ్రామీణ ప్రాంతాలలో పండుగలకు పెళ్లిళ్లకు ఫంక్షలకు ఏది జరిగినా విద్యార్థులు ఒక ముఠాగా తయారై డ్రగ్స్ ను సేవిస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పల్లెల్లో పట్టణాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు తెలియజేయాలి కళాశాలలో కూడా అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మీ యొక్క చదువుకు తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీరు ఉన్నత చదువులు చదవాలని ఆశతో ఉన్నత స్థాయిలో మా కొడుకు మా కూతురు ఉండాలని రాత్రింబవాళ్లు కష్టపడుతూ మీ చదువులకు డబ్బులు పంపిస్తున్నారు కావున దయచేసి తయారు చేసేవాడు అమ్మేవాడు కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నాడు మనం మాత్రం మన పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా చూసుకునే బాధ్యత మన పైన ఉంది ఉదయం కళాశాలలకు పోయి సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత అతని యొక్క ఆవ భావాలు ఎలా ఉన్నాయి మంచి చెడులు తెలుసుకునే బాధ్యత మన పైన ఉంది కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్య క్షేమాలు బాగుండాలంటే డ్రగ్స్ గంజాయి కల్తీ ప్లాస్టిక్ నిషేధించే విధంగా ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

# తలమల కోలాంగూడ లో వైద్య శిబిరం

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 09,తెలంగాణ పత్రిక:





లక్షెట్టిపేట మండలంలోని తలమల గిరిజన గ్రామంలోని ఆదివాసీ కోలాంగూడ లో మంగళవారం నాడు వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో వైద్య శిభిరం నిర్వహించినట్లు వెంకట్రావుపేట వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిభిరం లో ఇద్దరు జ్వరపీడితులను గుర్తించి వారికి చికిత్స అందించామని అలాగే మరో ఇద్దరిని టీబీ అనుమానితులుగా గుర్తించి నిర్ధారణ కొరకు వారిని లక్షెట్టిపేట సివిల్ ఆసుపత్రికి రెఫర్ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పిల్లలకు గర్భిణీలకు ఇచ్చే వ్యాక్సినేషన్ పై వారికి అవగాహన కల్పించి మరో 20 మందికి సాధారణ వైద్య పరీక్షలతో పాటు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందజేశామని అన్నారు. ఈ వైద్య శిభిరం లో ఎంఎల్ హెచ్ పి సుమలత, ఏఎన్ఎం మంకుబాయి, పంచాయితీ సెక్రేటరి హరీష్, హెల్త్ అసిస్టెంట్లు వేణు, గఫూర్,ఇసాక్ అహ్మద్ ఆశావర్కర్ బొజ్జుబాయి తదితరులు పాల్గొన్నారు.

# వై శాఖపూర్ గ్రామంలో పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి

**-ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 09:





పెబ్బేరు మండలం వై శాఖపురం గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్'లో పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజా కవి ఉద్యమం నడిపిన ప్రజావాది అయినా కాళోజి ప్రజా హక్కుల కోసం పోరాడారని. తెలంగాణ జీవిత చలనశీలి పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణకి ఇచ్చిన మహానీయుడు అని స్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో అవార్డులు అందుకున్న స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు సురేష్, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పనిచేస్తున్న ఖయ్యూం మండల స్థాయి అవార్డు వచ్చిన సందర్భంగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల ఆధ్వర్యంలో వారికి శాలువా, పులామాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన వనపర్తి జిల్లా టిపియుఎస్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, స్కూలు ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రామచంద్రుడు, బలపాల విజయ్, సురేష్, జయప్రకాష్, శ్రీనివాసులు,విశ్రాంత ఉపాధ్యాయులు శేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యాంత్రిక జీవనంలో సమతుల్య ఆహారం తీసుకోవడం ప్రహసనంలా మారిందని, కాలానుగుణంగా మిల్లెట్ ఫుడ్ అలవర్చుకోవాలపి ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి అన్నారు

పటాన్చెరువు నియోజకవర్గం సెప్టెంబర్ 9 తెలంగాణ పత్రిక



తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషన్ సోసైటీ , మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భరత్ ఆధ్వర్యంలో పేదలకు బువ్వబండి ద్వారా మిల్లెట్ ఫుడ్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, కవి, రచయిత డాక్టర్ పసునూరి రవీందర్,పుర ప్రముఖుల చేతుల మీదుగా బువ్వబండి ద్వారా మిల్లెట్ ఫుడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ.. ప్రపంచం పర్యావరణ కాలుష్యంతో ప్రమాధంలో పడిందని, పీల్చే గాలితో పాటు తినే ఆహారం కూడా కలుషితమై ప్రాణసంకటంగా మారిందన్నారు. ప్రతీ మనిషి మిల్లెట్ ఆహారాన్ని తీసుకోవాలని, ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయన సూచించారు. ప్రముఖ కవి రచయిత డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ.. కొల్లూరి ఎడ్యుకేషన్ సోసైటీ ద్వారా ఎందరో పేద విద్యార్థులకు మెరుగైన ఇంగ్లీషు విద్యను అందించటంతో పాటు పూలే, అంబేద్కర్ బావజాల వ్యాప్తికి కృషి చేస్తున్న కొల్లూరి సత్తయ్య సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా కొల్లూరి సత్తయ్య మాట్లాడుతూ.. తాను జీవించినంత కాలం పేదల ఆకలి తీర్చే మిల్లెట్ బువ్వబండి కొనసాగిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా ఎరువుల తీవ్ర కొరత

**-రైతులు ఆందోళనలో - అధికారులకు వినతిపత్రం సమర్పించిన రైతు ఐక్య వేదిక**

కొడిమ్యాల, సెప్టెంబర్ 9: తెలంగాణ పత్రిక.



జిల్లాలో ప్రస్తుతం పంటలు పెరుగుతున్న దశలో యూరియా ఎరువుల తీవ్ర కొరత ఏర్పడింది. అవసరమైన మోతాదులో యూరియా అందకపోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎరువు సరఫరాలో తడవుల కారణంగా పంట దిగుబడులు తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో, కొడిమ్యాల రైతు ఐక్య వేదిక తరపున జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారిని కలసి సమస్యను వివరించామని రైతు ఐక్య వేదిక అధ్యక్షులు ఏలేటి నర్సింహా రెడ్డి తెలిపారు. వెంటనే చర్యలు తీసుకుని జిల్లాకు తగిన మొత్తంలో యూరియా ఎరువులను కేటాయించాలని అధికారులను కోరినట్లు పేర్కొన్నారు.రైతుల జీవనోపాధి దెబ్బతినకూడదని, ప్రభుత్వ యంత్రాంగం ఈ విషయంలో వేగంగా స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇట్టి కార్యక్రమములో ఏలేటి నర్సింహా రెడ్డి సురభి సాగర్ రావు రేకులపెల్లి తిరుపతి రెడ్డి రాచకొండ చెంద్రమోహన్ అఖిల్ వివిధ రైతులు పాల్గొన్నారు.

# డివిజన్లో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటన



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 9 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ పరిధిలోని కాలనీల్లో అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్. శ్రీనగర్ కాలనీలో HMW&SSB అధికారులు పి. శ్రీనివాస్, శివకృష్ణ, అరుణ్‌లతో కలిసి డ్రైనేజీ, పారిశుధ్యం అంశాలపై చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జేపీ కాలనీలో విద్యుత్ శాఖ AE జగదీష్‌తో కలిసి కొత్త విద్యుత్ స్తంభాల స్థలాలను పరిశీలించారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా, గృహాల దగ్గర కాకుండా స్తంభాలు అమర్చాలని సూచించారు. దేవ్స్ స్ప్రింగ్ విల్లాస్ కాలనీలో త్రాగునీటి సమస్యపై జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. పన్నులు, బిల్లులు క్రమంగా చెల్లిస్తున్న 19 ఇండిపెండెంట్ గృహాలకు వెంటనే రక్షిత మంచినీటి సదుపాయం కల్పించాలని కోరారు.

# స్కూలు ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేత

**-సీనియర్ నాయకులు ముద్దసాని రామచంద్రారెడ్డి,**

**-జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో.**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 9.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానం చేసినారు. గ్రామ అభివృద్ధి కోసం గురించి మాట్లాడినారు,స్కూలు ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు కావాలని, రేగుబాయ్ కి వెళ్లే దారి బీటీ రోడ్డు నిర్మించాలని రైతులకు మేలు కలుగుతుందని ఎమ్మెల్యేని కోరినారు, నిధులు ఏర్పాటు చేస్తానని నాయకులకు మాట ఇచ్చినారు, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపినారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య యాస అంజిరెడ్డి నిషాకా రెడ్డి ముద్దసాని సర్వోత్తమారెడ్డి ముద్దసాని రాజశేఖర్ రెడ్డి ముద్దసాని సుదర్శన్ రెడ్డి తదితరు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం



భిక్నూర్, సెప్టెంబర్ 09 ( తెలంగాణ పత్రిక )

భారతీయ జనతా పార్టీ బిక్కనూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద GST స్లాబ్ లను తగ్గించినందుకు గాను మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు,ఆహార పదార్థాల పై 18%, 12% ఉన్న పన్నును 5%, 0% శాతానికి భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని పడకుండా చూశారని, ఇన్సూరెన్స్ కి GST నీ ఎత్తివేయటం ద్వారా అందరికీ భీమా సౌకర్యం అందుబాటులోకి వచ్చేలా చూశారని, వ్యవసాయ రంగానికి సంబంధించి ఎరువుల పైన మరియు వ్యవసాయ పనిముట్ల పైన అలాగే అనేక ఎలక్ట్రానిక్ వస్తువులపై, వాహనాల పైన నిత్యవసర వస్తువుల పైన బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు బిజెపి ప్రభుత్వం GST భారీగా తగ్గించడం వల్ల దేశ ప్రజలకు ఆర్థిక భారం తగ్గుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అతేల్లి తిరుమలేష్ పొన్నాల రంజిత్ ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి గారి రమేష్ రెడ్డి బండి రాములు మోర్చా అధ్యక్షులు చిన్నోళ్ల శంకర్ జైపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రవీందర్ రెడ్డి కూడలి వినయ్ బల్యాల నరసింహులు నర్సారెడ్డి బండమీది రాజు ఏక్ నాథ్ బల్ల బాల్ లింగం వెంకట్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

-ఇచ్చోడ మండల యువ కెరటం...సామాజిక కార్యకర్త... ఏనుగు నరసింహ రెడ్డి. మృత్యువాత





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్ సి - 9 :-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల యువ కెరటం...సామాజిక కార్యకర్త... ఏనుగు నరసింహ రెడ్డి... (ఏనుగు కృష్ణారెడ్డి డీసీసీబీ బ్యాంకు ఉద్యోగి శ్రీలత జెడ్ పి హెచ్ ఎస్ ఉపాధ్యాయురాల యొక్క కుమారుడు) మంగళవారం రోజు ఉదయం హైదరాబాద్ నుండి ఇచ్చోడ కు కారు లో వస్తుండగా.. జాతీయ రహదారిపై ఇందళవాయి...వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో మృత్యువాత పడడం జరిగింది...ప్రస్తుతం..జీసీసీ పక్కన గల వారి నివాసం నుండి అంత్యక్రియలు చేయడం జరిగింది.

## రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ బృందము పర్యటన










తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 09:

పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రముకు సందర్శించిన రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ బృందం. కుష్టు వ్యాధి రహిత సమాజం కొరకు వైద్య సిబ్బందితో పాటు సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కుష్టు వ్యాధి బృంద సభ్యులు పేర్కొన్నారు. వైద్య సిబ్బందికి ఆశా వర్కరాలకు, కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి మల్టీ డ్రగ్ తెరఫీ మాత్రలు చికిత్స అందించినచో ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని, అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని తెలియజేసినారు. అలాగే గ్రామంలో కుష్టు వ్యాధి సర్వేపై పూర్తిగా అవగాహన కల్పించారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కుష్టు వ్యాధి ఉన్న వారిని పరిశీలించినారు, లెప్రసీ రికార్డ్స్ రిపోర్టులను పరిశీలించి తగు సూచనలు చెప్పినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృంద సభ్యులో జూనియర్ వైద్యాధికారి డాక్టర్ సంపత్, జిల్లా పారామెడికల్ అధికారి వెంకటేశ్వర చారి, సకలరెడ్డి, కృష్ణయ్య, స్టాటికల్ ఆఫీసర్ సురేష్, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక, హెల్త్ సూపర్వైజర్ స్వరూప, పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహానికి భూమి పూజ, ముగ్గు పోసే కార్యక్రమం



తెలంగాణ పత్రిక. సెప్టెంబర్ 9.

పోతంగల్ మండలం కేంద్రంలో గ్రామ అధికారి, మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఇందిరమ్మ పథకంలో ఎంపికైనటువంటి లబ్ధిదారుల్లో ఎర్రోళ్ల అనిత w/o రాములు వీరికి నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి ముగ్గు వేయడం జరిగినది. ఈ అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో ఇందిరమ్మ గృహం నిర్మాణ పథకము, ఉత్తమమైనది. మరియు ప్రజలకు మేలు చేసే పథకము అని చెప్పవచ్చు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతమైన ఆలోచనలతో ప్రతి గ్రామంలో ఉన్న పేద కుటుంబం ప్రజలందరికీ గృహము లేదు అనే చింతను లేకుండా చేయటానికి అంకితభావంతో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తుంది. ఈ గృహా నిర్మాణానికి భూమి పూజ ముగ్గు పోసే కార్యక్రమంలో గ్రామ అధికారి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు. స్థానికులు అయినటువంటి, చంద్రకాంత్, గంధపు రాజు, గంధపు బజరంగ్ దత్తు, ఎర్రోళ్ల శ్రీనివాస్, మరియు సాయిరాం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం ప్రాణదానంతో సమానం

- ఎస్సై శ్రావణ్ కుమార్

చిట్యాల, తెలంగాణ ప్రతిక,సెప్టెంబర్ 09 :

రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని ఎస్సై శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి చిట్యాల మండలం కైలాపూర్ గ్రామానికి చెందిన క్రీ.శే.సకినాల కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా మృతుడి జన్మదినాన్ని పురస్కరించుకొని 'కైలాపూర్ మిత్ర బృందం' ఆధ్వర్యంలో, ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సహకారంతో పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి అతిథిగా హాజరై ప్రారంభించారు. అంతే కాకుండా రక్తదాతగా నిలిచి యువకులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. రక్తదానం ఓ జీవితాన్ని కాపాడే పుణ్య కార్యం అన్నారు. ఆపద కాలంలో దాతలు ఇచ్చినటువంటి రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందన్నారు. రక్తం



లేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి రక్తదాన శిబిరాలు ఒక వరం లాంటివన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాతలుగా నిలిచిన 30 యువకులు, పోలీస్ కానిస్టేబుళ్లను, ఇంత మంచి రక్తదాన శిబిర కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఆహ్వాన మేరకు రక్తదాన శిబిరంలో భాగస్వాములైన ప్రతి ఒక్క మిత్రునికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి



మధువంశీకృష్ణ, నాయకులు పువ్వాటి వెంకన్న, చింతల సుమన్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ అక్షయ్, స్టాఫ్ నర్స్ సౌజన్య, రాజ్ కుమార్, ఆకాష్, ల్యాబ్ టెక్నీషియన్స్ శ్రీకాంత్, సంధ్య, సంతోష్, రాజేందర్ నిర్వాహకులు చింతల మహేందర్, సకినాల రాకేష్, వేముల రాజు, వేముల హరీష్, బోయినీ అజయ్, బుదారపు రవీందర్, చింతల తిరుపతి, సకినాల కిరణ్, ప్రభాకర్ తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.

## ఈనెల 13న జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని

-"రాజీ మార్గమే రాజమార్గం. కక్షలతో ఎటువంటి లాభం లేదు.

-కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దు.

-మెదక్ జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్, 09(తెలంగాణ పత్రిక):

ఈనెల 13న జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, విజ్ఞప్తి చేశారు. ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, "రాజీ మార్గమే రాజమార్గం. కక్షలతో ఎటువంటి లాభం లేదు. కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దు. రాజీ పడితే ఇరువురూ గెలుస్తారు, కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు" అని పేర్కొన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ (తేదీ: 13-09-2025) సందర్భంగా రాజీ పడదగిన



కేసులు వేగంగా పరిష్కారం కానున్నాయని ఆయన తెలిపారు. వీటిలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ పరమైన వివాదాలు, రోడ్డు ప్రమాదాలు, చిన్నచిన్న దొంగతనాలు, వైవాహిక సమస్యలు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, చెక్ బౌన్స్ తదితర కేసులు ఉన్నాయి.

అలాగే, SHO లు, కోర్ట్ కానిస్టేబుళ్లు మరియు సంబంధిత సిబ్బంది ఈ కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించాలని, రాజీ పడేలా అవగాహన కల్పించాలని ఎస్పీ ఆదేశించారు. దీనివల్ల ఇరువర్గాలకూ తక్కువ సమయంలో న్యాయం లభించి, పరస్పర సహకారంతో సమస్యలు శాంతియుతంగా పరిష్కారం అవుతాయని ఆయన వివరించారు. ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, న్యాయశాఖ అందిస్తున్న ఈ ప్రత్యేక అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని, చిన్నచిన్న కేసుల కోసం కోర్టు చుట్టూ తిరగకుండా ఈ లోక్ అదాలత్ ఉపయోగించుకోవడం సమాజానికి మేలని ఆయన స్పష్టం చేశారు.

# కోటగిరిలో ఘనంగా సేవాలాల్ సేన జెండా ఆవిష్కరణ

-సామాజిక న్యాయం- రాజ్యాధికారం సాధనే లక్ష్యం

-రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు.

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9.

కోటగిరి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సేవాలాల్ సేన దశబ్ధి జెండాను రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు ఆవిష్కరించారు. ఆయన ఈ కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ..... దశాబ్ద కాలంగా లంబాడి, బంజారాల మనుగడ సాధనకై పోరాడుతున్న సంఘం సేవాలాల్ సేన సంఘం అని కొనియాడారు. ఆనాడు సంత్ శ్రీ తపస్వి రామరావు మహారాజ్ గారి చేతుల మీదగా ఆవిర్భావించి యుద్ధానికి సిద్ధం కండి అని చేతిలో ఆయుధం ఇచ్చి ఆశీర్వదించినటువంటి మహానీయుడి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో లంబాడి ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై, అక్రమాలపై అలుపెరుగని పోరాటం చేస్తూ నేటికీ పది సంవత్సరాలు కావస్తుందని గుర్తు చేశారు. ఈ దశాబ్ద కాలంలో లంబాడి గిరిజన హక్కుల సాధనకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించుకుని ప్రతి బంజారా బిడ్డల స్థితిగతుల గురించి సామాజిక ఆర్థిక రాజకీయ కోణంలో ఎప్పటికప్పుడు వారిని సమీకరించి ఓటు చైతన్యం రాజకీయ చైతన్యం పరచడంలో అలసట లేకుండా ముందడుగు వేసి ఎన్నో ఫలితాలను సాధించి జాతికి అంకితం చేయడం



జరిగిందన్నారు. అందులో భాగంగా సేవాలాల్ సేన ఆవిర్భావ దశాబ్ది జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నేడు నిజామాబాద్ జిల్లాలో జెండా ఆవిష్కరణ చేసి నిజామాబాద్ జిల్లా నుండి మొదలు పెట్టడం ఎంతో సంతోషాన్నిస్తుందన్నారు. ప్రతి రోజు రెండు మూడు జిల్లాల్లో సేవాలాల్ సేన ఆవిర్భావ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేసి జాతి ఐక్యతను చాటి చెప్పడమే సేవాలాల్ సేన ప్రధాన కర్తవ్యం అని పేర్కొన్నారు. స్వతంత్రం వచ్చి నీటికి 79 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఈ రాష్ట్రంలో ఎన్ని అగ్రకులాల ప్రభుత్వాలు మారినప్పటికీ అమాయక లంబాడి,బంజారా గిరిజనుల భవిష్యత్తు స్థితిగతులు మారే పరిస్థితి కనబడటం లేదన్నారు. కావున ఈ దశాబ్ద కాలంగా చేసినటువంటి పోరాటాల ఫలితం రేపటి రూపానికి మరో మార్గదర్శకంగా ఉండాలనే ఆలోచనతోటి ఈ రాష్ట్రంలో ఉన్నబడినటువంటి



లంబాడి గిరిజన బిడ్డలను దృష్టిలో పెట్టుకొని సమర శంఖాన్ని పూరించాలనే సంకల్పంతోముందుకు కదులుతున్నాంమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సహకార సంఘ అధ్యక్షులు డాక్టర్ వేణుగళ్ళ సునీల్ కుమార్ చౌదరి మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం రాథోడ్, ప్రధాన కార్యదర్శి వడ్యావత్ రేఖ్య నాయక్, ఉపాధ్యక్షులు పాత్లవత్ రవినాయక్, రామావత్ శ్రీనివాస్ నాయక్, నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు కోలా సీతారాం నాయక్, శివ లాల్ మహారాజ్, మండల అధ్యక్షులు తారాచంద్ నాయక్, భీమా నాయక్, జాదవ్ ప్రకాష్ నాయక్, తుకారాం నాయక్, వివేక్ నాయక్, డాక్టర్ సునీల్ చౌదరి, రాజు నాయక్, కుర్ర రవి నాయక్, గంగారం నాయక్, మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండల లంబాడి సంఘాలు, వివిధ రాజకీయనాయకుల సమక్షంలో లంబాడిలా నూతన జేఏసీ ఎన్నిక

-జేఏసీ చైర్మన్ గా గూగులోత్ దేవిలాల్ నాయక్,

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ మండల కేంద్రంలో బంజారా భవన్లో జరిగిన బంజారా నాయకుల సమావేశంలో టౌన్,రూరల్ లంబాడిలా నూతన జేఏసీ ఎన్నుకోవడం జరిగింది జేఏసీ చైర్మన్ గా గూగులోత్ దేవిలాల్ నాయక్ ను, వైస్ చైర్మన్ గా ధర్మసోత్ ఉపేందర్ నాయక్ ను,కన్వీనర్ గా గూగులోత్ కుశ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఐ ఎన్ టి యూ సి నాయకులు బాలు నాయక్, రాము నాయక్, తులసిరామ్ నాయక్ ను జె ఏ సి గౌరవ అధ్యక్షులు గా, కమిటీ సభ్యులుగా గిరి ప్రసాద్, పరమేష్



నాయక్,కుమార్ నాయక్, రాంబాబు నాయక్, శేఖర్ నాయక్ భద్రు నాయక్, భరత్ నాయక్, సురేష్నాయక్ నాయక్ ఎన్నికయారు. ఈ ఎన్నిక అనంతరం కార్యక్రమంలో వారు మాట్లాడుతూ లంబాడీల హక్కుల కోసం రాజులేని పోరాటాలు చేస్తామని ఎన్నుకోవడం పట్ల జాతికి ప్రత్యేకత ధన్యవాదాలు తెలిపారు.



అదేవిధంగా ఈనెల 14 తారీఖున కొత్తగూడెం మార్కెట్ యర్డు నుండి పోస్ట్ ఆఫీస్ వరకు జరిగే లంబాడిలా ఆత్మ గౌరవ ర్యాలీలో ప్రతి బంజారా బిడ్డలు పాల్గొని బంజారాల ఐక్యతను చాటలని పిలుపునీచ్చారు. ఈకార్యక్రమంలో చందు నాయక్, నందిని, లింగ్యా నాయక్, ఎంపీటీసీ శంకర్, నగేష్,దీప్ సింగ్,పరమేష్ ధోనపల్లి తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# రాష్ట్ర యూనియన్ నుండి ఫోటోగ్రాఫర్ లకి ఆర్థిక సహాయం అందజేత

భిక్నూర్, సెప్టెంబర్ 09 ( తెలంగాణ పత్రిక )

భిక్నూర్ పట్టణ కేంద్రంలో రాష్ట్ర యూనియన్ నుండి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఫోటోగ్రఫర్ కుటుంబాలకి ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా ఫోటోగ్రఫీ అధ్యక్షులు అసం శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన కీ. శే. బండి రామగిరి కుటుంబానికి కుటుంబ భరోసా పథకంలో భాగంగా ఫోటోగ్రాఫర్ మృతి చెందితే అతని పిల్లలు మేజర్ అయ్యేంత వరకు రాష్ట్ర యూనియన్ నుండి ప్రతి సంవత్సరం ఒక్కొక్కరికి 5000/- రూ అందిస్తాము అని అలాగే ఏదైనా ఫోటోగ్రాఫర్ ప్రమాదవ శాత్తు తన వృత్తికి ఒక 2 నెలలు ఆటంకం ఏర్పడి ఇబ్బందులకి గురి అయితే అలా గురి అయిన



జనార్దన్ కి 10,000/- ఆర్థిక సహాయం అందజేస్తాం అని తెలిపారు. భిక్నూర్ మండల కేంద్రానికి చెందిన ఇరువురికి చెక్కులు అందజేశాం అని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ కుటుంబ భరోసా పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 150 మంది ఫోటోగ్రాఫర్ లకి 1,50 వేల చొప్పున 2 కోట్ల రూపాయలు అందజేశాం అని ఒక 10/- rsమొదలైన



ఈ పథకంలో 14 వేల మంది ఫోటోగ్రాఫర్ లు సభ్యులు ఉన్నారు అని దాని ప్రాముఖ్యత తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ హరలే సురేష్ గాంధారి మండల అధ్యక్షులు నవీన్ భిక్నూర్ మండల అధ్యక్షులు శమీర్, సెక్రటరీ బాబు, కోశాధికారి శ్రావణ్ మండల సభ్యులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో 100శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలి

-జిల్లా అదనపు పాలనాధికారి మరియు ( జిల్లా విద్యాశాఖ అధికారి) దీపక్ తివారి

వాంకిడి, సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని ఇంధాని ,ఖిరిడీ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి మంగళవారం మండల విద్య అధికారి తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పట్టిక, పాఠశాల కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.ఈ ఏడాది విద్యార్థులకు అందించిన నోట్ బుక్స్, పాఠ్య



పుస్తకాలు, ఏకరూప దుస్తులపై పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శివ చరణ్ ప్రభోత్ కుమార్ ను అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాల ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మధ్యాహ్న భోజనం లో రుచికరమైన వంటలు చేయాలని మెనూ పాటించాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు సలహాలు అందించారు. పదో తరగతిలో వంద శాతం ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల విద్యా అధికారి శివ చరణ్ , పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి







-ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 9 ( తెలంగాణ పత్రిక )

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష%అ%అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. పత్తిపాక గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్వాడి సెంటర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, మల్లాపూర్ లోని సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్, బంజేరుపల్లి లోని ప్రాథమిక పాఠశాల, లంబాడి తండా లోని ప్రాథమిక పాఠశాల, ధర్మారం గెస్ట్ హౌస్, తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం, నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పత్తిపాక ఉన్నత పాఠశాలలో ర్యాంపు, అంతర్గత రోడ్డు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. మల్లాపూర్ రెసిడెన్షియల్ స్కూల్ నందు వంట గది సెక్షన్ , డార్మెంటరీ మరమ్మత్తులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. లంబాడితండా (బి) ప్రాథమిక పాఠశాలలో ప్రహరి గోడ నిర్మాణానికి కలెక్టర్ నిధులు మంజూరు చేశారు. ధర్మారం మండలంలో ఉన్న పంచాయతీ రాజ్ అతిథి గృహం మరమ్మత్తు పనులను కలెక్టర్ పరిశీలించారు.ఎంపీడీవో కార్యాలయం పరిశీలించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండ్ చేయాలని, లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, నిరుపేదలకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయలు ముందస్తు రుణం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ధర్మారం మండలంలో కోటి 56 లక్షల ఎంతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పనులను పరిశీలించి పనులు 40 రోజులలో పూర్తి చేయాలన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ధర్మారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి రమేష్, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున,ఆధ్వర్యంలో ఉచిత వైద్య విద్య విధానాలపై ప్రత్యేక సమావేశం

తెలంగాణ పత్రిక. సెప్టెంబర్ 9.

బోధన్ పట్టణంలోని మంగళవారం రోజున పిఆర్టియు భవన్ లో అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా విద్య, వైద్యం- ప్రభుత్వ రంగం కొనసాగించాలి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఏ ఐ ఎఫ్ డి ఎస్ - ఎ ఐ ఎఫ్ డి వై . డి. ఎస్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ మోసిన్, మల్యాల అనిల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన లిఏ.ఐ.ఎఫ్. డి. ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఎఐఫ్ డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి శివకుమార్ గార్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాలకుల వినాశనకర విధానాలతో ప్రజల అభివృద్ధికి ఉచితంగా అందించి విద్య వైద్యం కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీగా ఏర్పడినది కావున పేద మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం.నాగార్జున అన్నారు. రాష్ట్ర సామాజిక ఆర్థిక అభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని, కానీ వాటికి మూల కారణమైన విద్య వైద్యాన్ని వ్యాపారంగా మార్చే ప్రైవేట్ సంస్థలు, పేద మధ్యతరగతి ప్రజానీకానికి అందనంత దూరంలో ఉంచిందని తెలియజేశారు. ప్రభుత్వ రంగంలో కొనసాగాల్సిన విద్యా వైద్య రంగాలను నీరుగార్చి ప్రైవేటీకరణ పేరుతో




పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అప్పగించి దోచుకునేందుకు పాలకవర్గాలు వీలు కల్పించారని తెలిపారు. అదేవిధంగా 1991లో ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా ప్రైవేటీకరణ సరళీకరణ ప్రపంచీకరణ పేరుతో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతిలిచ్చి ఇష్టానుసారంగా దోచుకునేందుకు విధానా రూపకల్పన చేశారని తెలిపారు. ఈక్రమంలో ప్రభుత్వం ప్రవేట్ సంస్థలకు అనేక మౌలిక సదుపాయాలు కల్పించి పరోక్షంగా ప్రైవేటు విద్యా వైద్య వ్యవస్థలను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా కష్టజీవులైన పేద మధ్యతరగతి ప్రజలకు విద్య వైద్యం అందని ద్రాక్షగా మారిందని, వాపోయారు. ప్రైవేటు వైద్య విద్య సంస్థలకు కనీస మౌలిక సదుపాయాలు లేకపోయినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా గమనార్హం, అన్ని వ్యాపారాల కంటే విద్యా వైద్య వ్యాపారం కొన్ని వందల రెట్లు జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రైవేట్ సంస్థలు ప్రజల బలహీనతలను ఆసరా చేసుకుని విపరీతమైన ఫీజులను దండుకుంటున్న కనీస నిబంధనలను పాటించకపోయిన ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా వైద్య రంగాలను బలోపేతం చేసే విధంగా బడ్జెట్లో కనీసం 10 శాతం నిధులను కేటాయించి పేద విద్యార్థులు చదువుకోవడానికి ప్రజల వైద్యానికి ప్రభుత్వం చేయూత అందించాలని డిమాండ్ చేశారు. ఏ ఐ ఎఫ్ డి ఎస్ - ఎ ఐ ఎఫ్ డి వై విద్యార్థి సంఘాల నాయకులు ఈరోజు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవాల్లో సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యా వైద్య రంగాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాలకులపై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని విద్యార్థి సంఘ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు గడ్డం నాగార్జున, మహమ్మద్ మోసిన్, మల్యాల అనిల్, ఏఐపీఎస్ యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, వికలాంగుల జిల్లా అధ్యక్షుడు రాములు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమఖ్య బోధన్ డివిజన్ కార్యదర్శి తోట సంగీత, %నా×ఖీణా% డివిజన్ నాయకులు నాగేంద్ర, శశాంక్, దుర్గ, శివ, నిఖిల్ హాజరై రౌండ్ టేబుల్ సమావేశంలో తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న కాలానికి డిజిటల్ లిటరసీ ఎంతో అవసరం

-ఎంఈఓ దామోదర్ రెడ్డి



మల్లాపూర్ సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక)

మల్లాపూర్ మండలంలోని రాఘవపేట ఉన్నత పాఠశాలలో మండల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశం మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి నిర్వహించారు ఈ నెల సమావేశంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లతో డిజిటల్ లిటరసి పై శిక్షణను ఇప్పించినట్లు తెలిపారు , ప్రతి ఉపాధ్యాయులందరూ సాంకేతిక పరిజ్ఞానం కంప్యూటర్ నాలెడ్జి , మరియు కృత్రిమ మేధా పై అవగాహన పెంపొందించుకోవాలని తద్వారా విద్యార్థులకు మెరుగైన భోధన చేయాలని కోరారు ,గతంలో అక్షరజ్ఞానం లేనివారిని నిరక్షరాస్యులని అనేవారని నేటికాలంలో డిజిటల్ అక్షరాస్యత కూడా ఆవశ్యకమైనదని తెలిపారు అర్పీలు భూమేశ్వర్ రాజేందర్ , భాగ్యలక్ష్మి పాల్గొన్నారు , జిల్లా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన పురుషోత్తం , భూమేశ్వర్ , భవానిలను అభినందించారు.

## ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలంగాణ ప్రజా కవి కాళోజీ నారాయణరావు 111వ జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్ సి - 9 :-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మంగళవారం రోజున ప్రముఖ తెలంగాణ ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆచి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజా కవి కా జీ తన జీవితాన్ని తెలంగాణ అస్తిత్వం కోసం తెలంగాణ భాష సంస్కృతి గుర్తింపు కోసం పోరాడినట్టు తెలియజేశారు. ఆయన తన రచనకు ద్వారా దేశభక్తి, మానవత్వం అన్యాయము మొదలైన అంశాలను స్పృశించారు. కార్యక్రమంలో డాక్టర్ బి మధు, తెలుగు భాషా విభాగ అధ్యక్షులు నరసయ్య, డాక్టర్ కే మురళి డాక్టర్ జె అనిత, విజయ కుమార్. డా. సరిత రాణి, సుభాష్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.ద

## రూ.3 లక్షల 20 వేలకు గణేశుడి లడ్డు కైవసం చేసుకున్న శ్రీనాథ్ రావు



కూకట్‌పల్లి సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక)

కూకట్‌పల్లి నియోజవర్గం 121 డివిజన్ బజరంగ్ టెంపుల్ ప్రాంగణంలోని విఘ్నేశ్వరుని లడ్డును మాధవరం శ్రీనాథ్ రావు వేలం పాటలో మూడు లక్షల 20 వేలకు పాడి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో విశిష్టత కలిగిన గణేశుడి లడ్డూను వేలం పాటలో సొంతం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం యువనేత రావు కార్తీక్ రావు, బజరంగ్ టెంపుల్ నిర్వాహకులు, కూకట్ పల్లివాసులు లడ్డు సొంతం చేసుకున్న శ్రీనాథ్ రావును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## హిమ్మత్ నగర్ లో ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు...

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 9 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలో మంగళవారం తెలంగాణ మాండలిక, భాషా దినోత్సవం పురస్కరించుకొని, తెలుగు కవి, తెలంగాణ కవి రచయిత శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలుగు కవి ప్రజా కవి, తెలంగాణ కవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోన సత్యం మాట్లాడుతూ... కాళోజి నారాయణ రావు జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 9వ తేదీని తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం గా ప్రకటించింది వారు ఎన్నో అవార్డులు జాతీయస్థాయిలో అవార్డులను గ్రహించి తెలంగాణ మాండలిక భాషాకు కృషిచేసి, తెలంగాణ భాషా అభివృద్ధిలో భాగంగా ఎన్నో పుస్తకాలు రచించి గొప్ప కవిగా పేరుగాంచారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేణు, క్రాంతి, అంగన్వాడీ టీచర్లు లావణ్య, స్వరూప, ఆయమ్మలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## సాదిక్, సయ్యద్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి ఉత్సవ పండుగ ఘనంగా నిర్వహణ.



తెలంగాణ పత్రిక. సెప్టెంబర్ 9.

రుద్రూర్ మండల ప్రాంతంలో ముస్లిం సోదరులు మత పెద్దలు యువకులు మహిళలు, అందరూ భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబి ఉత్సవ పండుగ పర్వదినాన్ని ఘనంగా వైభవంగా జరుపుకున్నారు. ఈ పండుగ సందర్భంగా ముస్లిం యువకులు పెద్దలు మసీదుల్లో ప్రత్యేకమైన నమాజ్లు చేసినారు. ఈ పండుగ ఉద్దేశించి సాదిక్, సయ్యద్, మాట్లాడుతూ ఇస్లాం మత స్థాపకుడైన మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ పర్వదినాన్ని ముస్లింలు ప్రతి ఏటా ఈ పండుగని ఆనందంగా సంబరంగా నిర్వహిస్తామన్నారు. రుద్రూర్ ప్రాంత ముస్లిం మత పెద్దలు, మరియు సాదిక్, సయ్యద్, ఆధ్వర్యంలో యువకుల కలిసి ప్రార్ధన మజీద్ నుండి మక్కా , మజీద్ ,నమూనా జెండాతో స్థానిక ప్రాంతంలోని పుర వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ పర్వదినాన్ని ముస్లిం మత పెద్దలు మిలాద్ ఉన్ నబి పండుగ చాలా పవిత్రమైన రోజుగా అభివర్ణించారు. ఈ పండుగ ఉత్సవ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దల సాదిక్, సయ్యద్, ముస్లిం ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి మృతి

కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 09



కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన పల్లికొండ లక్ష్మి నారాయణ ఏ కండక్టర్ నారాయణ 54 సం, కథలాపూర్ అను వ్యక్తి మంగళవారం ఉదయం కథలాపూర్ శివారులోని పెద్దయ్య మర్రిచెట్టుకు ఉరివేసుకొని మరణించాడు. మృతుని కొడుకు వికాస్ యొక్క ఫిర్యాదు మేరకు మృతుడు గత సంవత్సర క్రితం నుండి అతని కండక్టర్ విధుల్లో నుండి సస్పెండ్ అయి ఇంటి దగ్గరే ఖాళీగా ఉంటూ మద్యానికి బానిసగా మారి, చేసిన అప్పులు కట్టలేక, తీవ్ర మనస్థాపం చెంది ఈరోజు ఉదయం ఇంటి నుండి బయలుదేరి అందదా 07.30 గంటలకు కథలాపూర్ శివారు లోని పెద్దయ్య మర్రి చెట్టుకు ఉరి వేసుకొని మరణించినాడని పిర్యాదు లో తెలిపారు. ఇట్టి సంఘటన పై కథలాపూర్ SI నవీన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లింగన్నపేటలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు




గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ కవి, తెలంగాణ భాషావేత్త కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని 35 మంది బాలకవులను సన్మానించారు తెలంగాణ యాస, భాష ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిందని మన తెలుగువారిని ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మన తెలంగాణ యాస గుర్తు చేస్తుందని, తెలంగాణ ప్రాంత వాసులుగా మనం గర్వించదపడే విషయమని ఈ సందర్భంగా తెలుగు భాష ఉపాధ్యాయులు ఎమ్. నరేందర్, కె.రాజయ్య తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళోజి జీవితం స్ఫూర్తిదాయకం

-ఎంపీడీఓ సరోజ

లక్షెట్టిపేట, సెప్టెంబర్9 తెలంగాణ పత్రిక:



ప్రజా కవి కాళోజి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ఏంపీడీఓ సరోజ అన్నారు.మంగళవారం కాళోజి 111 వ జయంతి సందర్భంగా స్థానిక ఏంపీడీఓ కార్యాలయంలో కాళోజి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజా కవి కాళోజి అని కొనియాడారు. కాళోజి సేవలను గుర్తించి ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్ తో గౌరవించిందన్నారు. కాళోజి జీవితం తెలంగాణ బిడ్డలపై చెరగని ముద్ర వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## సిర్పూర్ గ్రామంలో సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్ఠ

-సనాతన ధర్మ పరిరక్షకులు, బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్...

మల్లాపూర్ సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక)



మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో మంగళవారం బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. భోగ్ బండర్, ప్రాణప్రతిష్ట సేవలాల్ మహారాజ్ ధర్మ గురువు శ్రీ ఆడే ప్రేమ్ మహారాజ్ గారి చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షకులు, బంజారాల గురువు, ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ హిందూ ధర్మాన్ని, ఆధ్యాత్మిక, ధార్మిక పరంపరాగతమైన విలువలను, విశిష్టతను హిందువులకు, బంజారాలకు తెలియజేసి వారిని ఉద్ధరింపజేశారని, సాక్షాత్ భగవంతుడే బంజారాలను ఉద్ధరించడానికి సేవాలాల్ మహారాజ్ రూపంలో అవతరించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా గోవింద్ నాయక్ మాజీ సర్పంచ్,అల్ ఇండియా బంజారా సేవ సంఘ్, ఏ ఐ బి యస్ యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు,నునావత్ రాజు టి జి యు యస్ జిల్లా అధ్యక్షులు, నునావత్ గోవింద్ నాయక్, భూక్యా ధర్మ నాయక్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసీలు దేవ మల్లయ్య, ఎల్లెల జలపతి రెడ్డి, తోట శ్రీనివాస్, ఏనుగు రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, నల్ల బాపు రెడ్డి, కోరుట్ల రాములు, పేటపర్తి లక్ష్మి అశోక్, తిరుపతి, విఠల్ నాయక్, గంగ్య నాయక్, గంగాచంద్, భూక్యా తిరుపతి, మల్లేష్ , భీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అడుగుతే సిపిఐ నేతలను అరెస్ట్ చేస్తారా

- అన్నదాతలంటే బీజేపీకి ఎందుకంత అలుసు
- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

కరీంనగర్ టౌన్,సెప్టెంబర్9(తెలంగాణ పత్రిక)



రైతులకు సరిపడా యూరియా తెప్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలపడానికి వెళుతున్న సిపిఐ నేతలను అక్రమంగా అరెస్టు చేస్తారా.యూరియా తెప్పించలేని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను రైతులు నిలదీయాలని, రైతులంటే బిజెపికి ఎందుకంత అలుసని, రైతులంతా ఏకమైతే బిజెపి మంత్రులను,ఎంపీలను ఎక్కడ కూడా తిరగకుండా తరిమి కొడతారని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత వల్ల రైతులురోడ్డెక్కుతున్నారని,రైతన్నలు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కేంద్ర మంత్రులుపట్టించుకోవడంలేదని రాష్ట్రానికి సరిపడా యూరియా తీసుకురావడంలో బండి సంజయ్ ఇతర బిజెపి ఎంపీలు పూర్తిగా విఫలం చెందారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రైతులకు సరిపడా యూరియాను తీసుకురావాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ ఎంపీ,కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి సిపిఐ నేతలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆ సందర్భంగా పోలీసులకు సిపిఐ నేతలకు తోపులాట జరిగింది.ఎట్టకేలకు సిపిఐ నేతలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కు తరలించారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో సిపిఐ నాయకులను కార్యకర్తలను తెల్లవారుజామునే అరెస్టు చేసి ఆయా మండలాల్లోని పోలీస్ స్టేషన్లకు తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పంటలు వేసుకొని నెలలు దాటినా యూరియా పొలాల్లో యూరియా చల్ల పోతే పంటలు దెబ్బతినే ప్రమాదం పొంచి ఉందని,గత వారం రోజుల క్రితం కురిసిన వర్షాలతో పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.జిల్లాలో రైతులకు సరిపడా యూరియా లేకపోవడం వల్ల యూరియా కొరతతో రైతులు సతమతమవుతున్నారని, యూరియాను పొలాల్లో చల్లకపోవడం మూలంగా పొలాలు ఎర్రగా మారి,ఎదుగుదల నిలిచిపోతుందన్నారు. రాష్ట్రంలో రైతులు రోడ్లపైకి వచ్చి తీవ్ర ఆందోళనలు నిర్వహిస్తుంటే ఏమీ చేతకాని దద్దమ్మల్లాగా బిజెపికి చెందిన ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారని, కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఇప్పటికీ రాకపోవడం సిగ్గుచేటని శ్రీనివాస్ అన్నారు.యూరియా కోసం రైతులు గంటల తరబడి లైన్లో నిలుచుంటున్నారని రైతన్న అరిగోస పడుతున్న కనీసం బిజెపి వాళ్లకు చెవికెక్కకపోవడం సిగ్గుచేటన్నారు. యూరియా బస్తాల కోసం రైతులు తన్నుకునే దుస్థితి కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని,శాసనసభ ఎన్నికలు ఉన్న బీహార్ లాంటి రాష్ట్రాలకు అవసరానికి మించి అత్యధికంగా యూరియాను సప్లై చేసిందని ఇది దుర్మార్గమైన చర్య అన్నారు. బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రాలకు అధికంగా ఇస్తూ యూరియా అవసరమున్న రాష్ట్రాలకు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రైతులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ కొనసాగించలేదని, రైతన్న కన్నీళ్లల్లో ప్రభుత్వ0 కొట్టుకాపోవడం ఖాయమని శ్రీనివాస్ హెచ్చరించారు.యూరియా అందక రైతులు ఇబ్బంది పడుతుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కేంద్ర మంత్రులు,ఎంపీలు నిమ్మకు నీరెత్తన్నట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేయాల్సిన పని చేయకుండా రాష్ట్ర ప్రభుత్వంపై నిందలేస్తూ కాలం వెల్లదిస్తున్నారని మోడీ ప్రభుత్వానికి రైతులంటే చులకన అయిపోయిందని ఢిల్లీ నగరంలోసంవత్సరం పాటు రైతన్నలు రోడ్డెక్కి నిరసనలు తెలిపి తర్వాత రైతులకు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చలేదని శ్రీనివాస్ ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మి, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్,బావండ్ల పెల్లి యుగేందర్,బీర్ల పద్మ, కొట్టే అంజలి,రామారావు వెంకటేష్ ,రైతు సంఘం జిల్లా నాయకులు గోలి బాపురెడ్డి,కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి, నాయకులు కేశబోయిన రాము,మామిడిపల్లి హేమంత్ కుమార్,మల్లేష్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరబ్ 13వ జాతీయ మెగా లోక్ అదాలత్"ను సద్వినియోగం చేసుకోండి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

-కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము

-కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు, రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు

-లోక్ అదాలత్ ద్వారనే సత్వర న్యాయం జరుగుతుంది

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్-09:



వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి. ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్-13వ తేది వరకు వనపర్తి జిల్లా కోర్టులలో "జాతీయ మెగా లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయస్థానం ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్'లు, పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ హయాంలో విద్యార్థులకు అరి గోసలు- బి ఆర్ ఎస్వి

-విద్యా వ్యవస్థను సర్వనాశనం చేస్తున్న సి ఎం

-పోతు అనిల్

వేములవాడ, సెప్టెంబర్, 09, తెలంగాణ పత్రిక.



ఈసందర్భంగా మీడియా తో బి ఆర్ ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినా తరువాత ఆరో తరగతి నుండి బిటెక్ డాక్టర్ చదివే విద్యార్థులు ప్రతి ఒక్కరు దర్నలు నిరసనలు చేస్తున్నారుని అగ్రహారం జెఎన్టీయూ విద్యార్థులు నిన్నటి రోజునా దర్న చేస్తే వారి హక్కుల కోసం వారి మౌలిక వసతుల కోసం ఫ్యాకాలిటి కోసం దర్నలు చేస్తే వారిని అరెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదని పార్టీలు దర్నలు చేసిన చదువుకునే విద్యార్థులు ధర్నాలు చేసిన కాంగ్రెస్ హయాంలో అరెస్టులు చేయడం కాంగ్రెస్ పార్టీ అధికరా అహంకారం అని గత ఎం ఎల్ ఏ అయిన ప్రస్తుత ఎం ఎల్ ఏ అయిన ఇప్పటి వరకు విద్యార్థుల కోసం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కి విద్యార్థులతో మాట్లడిన నాయకుడు నియోజకవర్గంలో వున్న పాపాణ పోలేదు అని మొట్ట మొదటి సారి చల్మెడ లక్ష్మీనర్సింహారావు స్టేషన్ కు వెళ్లి విద్యార్థుల కు ధర్యని నింపిన గొప్ప నాయకుడు చల్మెడ ని ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రి లేకపోవడం వారి పాలనకు నిదర్శనంని విద్యార్థల న్యాయమైన డిమాండ్స్ తీర్చకపోతే బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తాంని వెంటనే కలెక్టర్ కళాశాలను సందర్శించాలిని విద్యార్థల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందిని వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలనీ కొరక కార్యక్రమం లో ఎం డి పర్వేజ్. రాకేష్.శివసాయి. చరకు వంశీ వున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కుల సంఘ భవన నిర్మాణాలకు ప్రొసిడింగ్ పత్రాలను అందించిన ప్రభుత్వ విప్

**వేములవాడ, సెప్టెంబర్, 09, తెలంగాణ పత్రిక.**
వేములవాడ పట్టణంలోని 9, 10, 11, 12 వార్డుల్లో పలు కుల సంఘ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రొసీడింగ్ పత్రాలను ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వేములవాడ పట్టణంలో పలు కుల భవనాల నిర్మాణం కోసం పెద్ద ఎత్తున నిధులు అందజేస్తున్నామని, ఇప్పటివరకు 43 కుల సంఘాలకు రూ. 2 కోటి 50 లక్షల నిధులు మంజూరు చేసి పత్రాలను అందజేశామని తెలిపారు. కుల సంఘాలలో సమావేశాలు, పండుగలు నిర్వహించుకునే అవకాశం కలుగుతోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేద అట్టడుగు ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. పట్టణంలో ఇల్లు లేని వారికి మొదటిసారి 400 పైచిలుకు ఇళ్లు మంజూరు చేశామని, వాటిలో సుమారు 300 ఇళ్లు బేస్మెంట్ దశ దాటి నిర్మాణంలో ఉన్నాయని, అడుగు స్థలం లేని వారికి కూడా ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు.





ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధిని కేవలం రంగురంగుల బ్రోచర్లు, వీడియోల్లో చూపించిందని, కానీ ప్రజా ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేసి చూపెడుతోందని అన్నారు. వేములవాడ దేవాలయ అభివృద్ధి, రోడ్డు వెడల్పు పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, ములవాగు, గుడి చెరువులో మురికి నీరు చేరకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ఎందుకు ఈ పనులు చేయలేదో ప్రజలే ప్రశ్నించాలన్నారు. కొందరు ఏం జరుగుతుందో తెలియక, పొంతన లేకుండా మాట్లాడుతున్నారని, వేములవాడ పట్టణంలో అభివృద్ధి కళ్ళకు కనిపిస్తుండగా ఒకరిద్దరికి మాత్రమే కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. మల్రిపల్లి రిజర్వాయర్, కలికోట సూరమ్మ రిజర్వాయర్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, గ్రామాలు, పట్టణాల్లో ప్రజల కనీస మౌలిక వసతుల కోసం నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 52 ఏళ్లుగా ఎదురుచూసిన రోడ్డు వెడల్పు పనులు ప్రారంభమైనట్లు, పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగుతోందని అన్నారు. వేములవాడ దేవస్థానానికి 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయడమే కాకుండా, నియోజకవర్గంలో ఇప్పటివరకు 11 33/11 కేవీ సబ్ స్టేషన్లు, ఒక 132/32 కేవీ, ఒక 220 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల మద్దతు, ఆశీర్వాదం అందించాలన్నారు.

# నంగునూరులో రికార్డు స్థాయిలో లడ్డు వేలం

**-రూ. 50వేలకు లడ్డు కైవసం చేసుకున్న చక్రధర్ గౌడ్ యువసేన**

**నంగునూరు, సెప్టెంబరు 09(తెలంగాణ పత్రిక):**
సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శ్రీ రామ చైతన్య యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేశ మండపం వద్ద వినాయకుని లడ్డు వేలం పాటలో రూ.50లు పలికింది. మండలం మొత్తం మీద ఇదే రికార్డు కావడం విశేషం. నంగునూరులో శ్రీరామ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రులు నిర్వహించారు. అత్యంత



భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 13 రోజులపాటు పూజలు అందుకున్న వినాయకుని లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో లడ్డును చక్రధర్ గౌడ్ యువసేన సభ్యులు రూ. 50 వేలకు దక్కించుకున్నారు. చక్రధర్ గౌడ్ యువసేన ప్రతినిధి గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ కు లడ్డును శ్రీ రామ చైతన్య యూత్ అసోసియేషన్ ప్రతినిధులు అందించారు.



# మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా వృద్ధి చెందాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 09**
ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు పకడ్బందీగా వ్యాపారం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కింద తంగళ్ళపల్లి మండలం కేంద్రంలో తేజశ్రీ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు - విత్తనాల దుకాణాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్,ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23




దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల సభ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల వేసిన మండల కమిటీకి తెలంగాణ అంబేద్కర్ సంఘంకు సంబంధం లేదు

**-తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి**

**మంగపేట,సెప్టెంబర్ 09(తెలంగాణ పత్రిక)**
తెలంగాణ అంబేద్కర్ సంఘంలో గతంలో పని చేసిన జన్ను నరసయ్య తుమూల సదానందం పోతురాజు లాలయ్య ల పనితీరు విధానం నచ్చక సంఘం యొ క్క నియమ నిబంధనలకు కట్టుబడి పని చేయకపోవడం ఈ కార్యక్రమం చేసిన రాష్ట్ర కమిటీకి ఎటు వంటి సమాచారం ఇవ్వక పోవడంతో వీరి ముగ్గురిని 31/ 05/2022 న తెలంగాణ అంబేద్కర్ సంఘం నుంచి పక్కన పెట్టడం జరిగిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి ఓ పేపర్ ప్రకట నలో తెలిపారు.తె లంగాణ అంబేద్కర్ సంఘ స్థాపించిన ప్పటి నుంచి సంఘా న్ని భుజాన్ని ఎత్తుకు న్నటువంటి రాష్ట్ర కమిటీ నాయకులని కాదని రెండు సంవ త్సరాల నుండి పని చేస్తున్నామంటు జె న్ను నరసయ్య దోమల సదానందం పోతురాజు లాలయ్య కలిసి షేర్ లింగంపల్లి మియాపూర్ ఎంబినగర్లో తెలంగాణ అంబేద్కర్ సంఘం పేరు మీద




చేసిన రాష్ట్ర కార్యక్రమాలు మాకు వా ట్సాప్ గ్రూపులో తెలియడంతో రాష్ట్ర కమిటీ తీర్మానం 29-5-2022 మేరకు ముగ్గురుని సంఘం నుండి పూర్తి స్థాయి లో తొలగించడం జరిగిందని ఇప్పటి నుండి వారికి తెలం గాణ అంబేద్కర్ సంఘంతో ఎలాంటి సంబంధం లేదని తె లంగాణ అంబేద్కర్ సంఘం పేరు మీద ఎటువంటి కార్యక్ర మాలు జరిపిన వారి మీద లీగల్ గా క్రిమినల్ గా చర్యలు తీసుకోబడ తాయని ఈ మధ్యన ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో జెన్ను నరసయ్య తూముల సదానందం మండల కమిటీ వేసినట్టుగా రాష్ట్ర కమిటీకి 2-09-20 25 మాకు సమాచారం అందిందని కమిటీ వేసిన వారు తెలంగాణ అంబే ద్కర్ సంఘంతో సంబందించిన వ్యక్తులు కాదని ఇప్పటికైనా వారు తెలంగాణ అంబేద్కర్ సంఘం పేరు చెప్పుకుంటూ కార్యక్రమాలు చేస్తూ తిరు గుతుంటే వారి పై క్రిమినల్ కేసులతో పాటు కఠిన చర్యలు తీసుకోబడతాయని రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి అంబేద్కర్ సంఘ రాష్ట్ర మహిళా అధ్యక్షురా లు దాసరి మమత అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల జంగయ్య తెలంగాణ అంబేద్కర్ సంఘ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డి రాజశేఖర్ తెలంగాణ అంబే ద్కర్ సంఘం హన్మ కొండ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బలంపెల్లి సెక్రేక్ తెలిపారు.

# పార్టీ అండగా ఉంటుంది



**కొడకండ్ల సెప్టెంబర్ 9 ( తెలంగాణ పత్రిక):**
కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన జనగామ జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మచ్చ రామ్ కుమార్ అనారోగ్యంతో మరణించారు .విషయం తెలుసుకున్న కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్య నారాయణ,దేవరుప్పుల మండలపార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ లు వారి ఇంటికి మంగళవారం ఉదయం వెళ్లి ఆయన భౌతికదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికి పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మొండ్రాయి గ్రామపార్టీ అధ్యక్షుడు మచ్చ మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు బిక్షపతి , పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్ , కొడకండ్ల గ్రామపార్టీ అధ్యక్షుడు మసురం రవీందర్ , కొడకండ్ల మండల మహిళా అధ్యక్షురాలు అందె శ్రీవర్ణ , కొడకండ్ల ఏఎంసీ డైరెక్టర్లు దేశ గాని నాగరాజు, బత్తుల వెంకన్న , మధుసూదన్ , వనం మోహన్, మండల సీనియర్ నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకులు వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**మెదక్ జిల్లా.చిన్నశంకరంపేట.సెప్టెంబర్ 09: (తెలంగాణ పత్రిక) మంగళవారం**
మెదక్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా మనీష్ రెడ్డి ఎంపిక కావడం గర్వనీయమని గ్రామపంచాయతీ సెక్రటరీ నాంపల్లి , సూరారం తాజా మాజీ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్, అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సూరారం ఉన్నత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనిష్ రెడ్డి,నీ తాజా మాజీ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్ , మంగళవారం ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్ మాజీ ఎంపిటిసి చిలుక నాగరాజు పి ఏ సి స్ చైర్మెన్ జనగామ మల్లారెడి డీలర్ నాగరాజు, ఉపాధ్యాయులు రవి, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ వెంకటేశం, మాధవాచారి బాలరాజు, స్వప్న,విద్యార్థులు,తోపాటు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం

**నంగునూరు, సెప్టెంబరు 09(తెలంగాణ పత్రిక):**
సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటకు చెందిన లింగంపల్లి మల్లవ్వ గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తక్షణ సహాయం కింద రూ.5 వేలు ఆర్థిక సాయం



అందించారు. ఈ డబ్బులను మాజీ ఎంపీటీసీలు కూతురు రాజిరెడ్డి, శనిగరం బాబు, మాజీ సర్పంచులు నార్లాపురం శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్, బీఆర్ఎస్ నాయకులు నాయిని రవీందర్ రెడ్డి, పుప్పాల నారాయణ, గందమాల కుమార్ , గందమాల శ్రీకాంత్, గోనెపల్లి రాములు, లింగంపల్లి బాబు తదితరులు కుటుంబ సభ్యులకు అందించి వారిని పరామర్శించారు.

# కస్తూరిబా గాంధీ విద్యాలయంలో మానసిక ఆరోగ్యంపై విద్యార్థినులకు అవగాహన



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బాల బాలికలకు సామాజిక భావోద్వేగా పరిస్థితుల తోపాటు మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ సి హెచ్ ఓ రమేష్, రాజేశ్వరి వైద్య సిబ్బంది హాస్టల్ ఉపాధ్యాయులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# రాజ్యలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపిన యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్



కూకట్‌పల్లి సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక)

ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి జన్మదినం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్ మంగళవారం ఆమెను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేస్తూనే రాజ్యలక్ష్మి ఎన్నో ఏళ్లుగా పార్టీ పటిష్టతకై విశేషంగా కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, 121 డివిజన్ ప్రెసిడెంట్ శ్రీజ్యోతి, 122 డివిజన్ ప్రెసిడెంట్ నాగమణి, 123 డివిజన్ ప్రెసిడెంట్ విమల, మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ సుప్రజ, నాయకురాళ్లు సౌందర్య, లావణ్య, లక్ష్మమ్మ, పుట్టం దేవి, వల్లి రమణ, నాగ లక్ష్మీ, లక్ష్మీ, మణెమ్మ, సురేఖ, సరితా, జాబీన్, యస్మిన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో ప్రజా కవి జయంతి వేడుకలు



ముధోల్,09సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రజాకవి శ్రీ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు, తెలుగు భాష దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గీత ముందుగా శ్రీ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ యాస భాష పై ప్రజల్లో చైతన్యం కల్పించిన మహా నీయులని పేర్కొన్నారు. తెలుగు భాషలో ఎన్నో కవితలు రచనలు రాసి తెలంగాణ భాష ఔన్నత్యం గురించి తపించిన వ్యక్తిని అన్నారు. అనంతరం విద్యార్థులకు తెలుగు భాష పై క్విజ్ పోటీలు, నృత్యాలు కోలాటాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, స్వర్ణలత, అంజుమ్ పర్వీన్, నీరజ, షాయిదా పర్వీన్, కవిత యాదవ్ కొక్కుల గంగాధర్, లక్ష్మీతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కసిర బోయిన లింగయ్య యాదవ్ ను ఘనంగా సన్మానించిన యూత్ సభ్యులు



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబరు 9.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో ఈరోజు ఎస్సీ కాలనీలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ,తుమ్మల నరసయ్య సేవాసమితి అధ్యక్షులు,యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య యాదవ్ ను . ఘనంగా శాలువాతో సన్మానం చేసినారు. గణనాధుని శోభయాత్రలో పాల్గొని 5000 రూపాయలు యూత్ కమిటీకి సభ్యులకు అందజేసినారు,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రోనికను ఆశీర్వదించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక)

రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన సత్తుపల్లి పట్టణ ప్రముఖ వ్యాపారస్తులు నడిపల్లి జనార్దన్ మనవరాలు చి. రోనిక మొదటి పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, నిరంతర ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# "రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు"







– మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కూసుమంచి : "రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టమైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నాం. పేదలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ధ్యేయం. రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకన్‌గూడెం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో రూ. 1.33 కోట్లతో కిష్టాపురం-నర్సింహులగూడెం పీఆర్ రోడ్డుకు, కిష్టాపురం గ్రామంలో రూ. 1.61 కోట్లతో కిష్టాపురం-పోచారం పీఆర్ రోడ్డుకు, రూ. 2.40 కోట్లతో కిష్టాపురందం-ముత్యాలగూడెం పీఆర్ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. జుజ్జులరావుపేటలో రూ. 88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బి రోడ్డును మల్లాయిగూడెం పీఆర్ రోడ్డుతో కలిపే బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాండ్ బజార్‌ను ప్రారంభించారు. "ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఒక టన్ను గోదావరి ఇసుకను రూ. 1100కు, ఇతర అవసరాలకు టన్ను రూ. 1300కు అందుబాటులో ఉంచాం" అని మంత్రి తెలిపారు. అనంతరం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నేలకొండపల్లి మండలానికి చెందిన 42, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 82 మొత్తం 124 మందికి కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేశారు. కూసుమంచి మండలానికి చెందిన 18 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ "గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల 15 వేల కోట్ల రూపాయల అప్పు చేసి పేదలపై భారాలు మోపింది. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని వదిలేసింది. కానీ వేల కోట్లు దండుకోవచ్చని కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ ఖర్చుతో కట్టారు. ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం భిన్నంగా పేదల కోసం నిజాయితీగా పనిచేస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం" అని గుర్తు చేశారు. "ఇల్లు అవసరమైన ప్రతి అర్హుడి కల నెరవేర్చే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని పొంగులేటి భరోసా ఇచ్చారు."

# మోటివేషనల్ స్పీచ్ క్లాస్సేస్ కు అనూహ్య స్పందన







-ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

సత్తుపల్లి, సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్న మోటివేషనల్ స్పీచ్ క్లాస్సేస్ కు అనూహ్య స్పందన లభించింది. మంగళవారం మహాత్మా జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల లో ఇన్ స్పైర్ అండ్ ఇగ్ నైట్ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, ప్రజా శ్రామికురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. లంకపల్లి గురుకుల పాఠశాల లో జరిగిన మోటివేషనల్ క్లాస్ లో పాఠశాల విద్యార్థినిలు గుండెలు పిండేలా రోధించారు. ఈ మోటివేషన్ క్లాస్ తో మా కుటుంబ కష్టాలు, మా తల్లి తండ్రులు గొప్ప తనం, చదువు ఎంత గొప్పదో అని నేర్చుకున్నాము అని స్వయంగా విద్యార్థిని లు తెలుపుతూ భవిష్యత్ లో ఎంతో మంచిగా చదువుకొని ఉన్నత స్థితి లో ఉంటాము అని పాఠశాల ఉపాధ్యాయులకు అభివృద్ధి ప్రదాత, నిరంతర ప్రజా సేవకురాలు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి తెలిపారు. కంట తడపెట్టి భాదతో ఏడ్చిన చిన్నారులను స్వయంగా వచ్చి ఎమ్మెల్యే ఓదార్చారు. అనంతరం లంకపల్లి గురుకుల పాఠశాల విద్యార్థిని లతో డాక్టర్ మట్టా దంపతులు కలిసి మధ్యాహ భోజనం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని పాఠశాల మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర చరిత్ర లో ఎక్కడ లేని విదంగా గా చిన్నారుల భవిష్యత్ గురించి అలోచించి ఇన్ స్పైర్ అండ్ ఇగ్ నైట్ వారి టీమ్ తో కలిసి ఓ మంచి గొప్ప మోటివేషన్ క్లాస్ లు నిర్వహించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లి తండ్రులు, మేధావులు, ప్రజలు నుండి డాక్టర్ మట్టా దంపతులకు ప్రశంసల వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమం లో లంకపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప రాణి, ఉపాధ్యాయులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, కరీముల్లా, మోటివేషన్ క్లాస్ టీమ్ సుధాకర్, రంజిత్ అండ్ టీమ్ పాల్గొన్నారు.

# ప్రియురాలి మృతిని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న ప్రియుడు

దండేపల్లి, తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 9:



"వచ్చే జన్మలో అయినా నా బంగారు తల్లిని పెళ్లిచేసుకుంటా" అంటూ సూసైడ్ లేఖ రాసి ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు. హైదరాబాద్ – ఘట్‌కేసర్ పరిధిలోని ఓ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతూ సెలవులకు ఇంటికి వెళ్లిన మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కొర్విచల్మ గ్రామానికి చెందిన దుంపటి అంజన్న కూతురు హితవర్షిణి(20) తిరిగి కళాశాల ప్రారంభం అవుతుండడంతో హైదరాబాద్ వచ్చి, బీబీనగం – ఘట్‌కేసర్ మధ్యలోని రైల్వే ట్రాక్ వద్ద ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్న హితవర్షిణి యువతి చివరిగా తన గ్రామానికి చెందిన వినయ్ బాబు (28) అనే అబ్బాయితో ఫోన్ మాట్లాడింది అని తెలిసి, విచారించేందుకు వెళ్లగా అతను కూడా బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని తెలుసుకున్న పోలీసులు. యువకుడు రాసిన సూసైడ్ నోట్ ఆధారంగా, వీరిద్దరు ప్రేమించుకున్నారని, పెద్దలు వీరి పెళ్లికి నిరాకరించడంతోనే ఈ దారుణానికి పాల్పడ్డారని నిర్ధారించిన పోలీసులు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

-రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం పొందాడు-



మామడ మండల్ రిపోర్టర్ సెప్టెంబర్ 9( తెలంగాణ పత్రిక)

మామడ మండలం నల్దుర్తి గ్రామానికి చెందిన ఉదయ్ 19 సంవత్సరాల బైక్పై నిర్మల్ వెళ్తుండగా లక్ష్మణ చందా మండలం కనకాపూర్ వద్ద లారీ బైక్ ఢీకొనింది బైక్ పై ఉన్న వ్యక్తి ఉదయ్ అక్కడికి అక్కడే మృతి చెందాడు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహర్రావు గారి వద్ద కొంతకాలంగా పనిచేస్తున్నాడు సోమవారం హైదరాబాదులోని ఉన్న శ్రీహరి రావు గారు యువకుడి అంతక్రియలకు తాను చేరుకున్నారు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 09:

ఏన్కూర్ మండల పరిధిలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూల పోచారం పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9న గొప్ప కవి, స్వాతంత్ర సమరయోధుడు, ప్రజాకవి, పద్మ విభూషణ్ డాక్టర్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు మాట్లాడుతూ కాళోజీ జన్మదినం తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకోవటం నిజంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గొప్ప వరమని కొనియాడారు.నిజాం ప్రభుత్వాన్ని గడగడలాడించిన వ్యక్తి కాళోజీ అని తెలంగాణలో అక్షర జ్యోతి వెలిగించాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్ ను స్థాపించారన్నారు.సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం అనుభవించారన్నారు. తెలంగాణ భాషా



దినోత్సవం సందర్భంగా తెలుగు భాషోపాధ్యాయులుగా పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులు డిఎస్. నాగేశ్వరరావును ఉపాధ్యాయ దుఃశ్శాలువతో ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆ సందర్భంగా డిఎస్. నాగేశ్వర రావు మాట్లాడుతూ అందరి గొడవనే నా గొడవగా భావించి ఎదిరించే తత్వాన్ని నేర్పిన గొప్ప మనసున్న వ్యక్తి కాళోజి నారాయణరావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర విముక్తి కోసం పరితపించిన వ్యక్తి కలం నుండి జాలువారిన ప్రతి అక్షరం ఉద్యమస్ఫూర్తిని నింపిందన్నారు. అన్యాయాన్ని ఎదిరించేవాడు నాకు నిజమైన ఆరాధ్యుడని, ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక అని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి కాళోజీ.ప్రజల గొడవే నా గొడవ, పుట్టుక నీది చావు నీది, బ్రతుకంతా దేశానిది. అన్నం రాశులు ఒకచోట, ఆకలి మంటలు ఇంకో చోట, అన్యాయాన్ని ఎదిరించే వాడే నాకు ఆరాధ్యుడు. సాగిపోవుటే బతుకు ఆగిపోవుటే చావు అని తన కలం నుండి చాలు వారిన కవిత్వాన్ని, తెలంగాణ మాండలికానికి నిలువెత్తు నిదర్శనం మన కాళోజీ. అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంటు సకలించు ఆంధ్రుడా! చావవెందుకురా అంటూ తెలుగువారిని కాళోజీ హెచ్చరించారన్నారు.ఆత్మాభిమానంతో కూడిన తన కవితా ప్రకటన ద్వారా అమ్మ భాషకు దూరమైతే అస్తిత్వానికి విలువ లేదని స్పష్టంగా చెప్పిన వ్యక్తి కాళోజీ అని వారి గొప్పతనాన్ని చాటారు. కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి.రవి, ఉపాధ్యాయులు కె.శ్యామల, బి.రవి, ఎం.చందర్ రావు, డి.వెంకటరమణ, వి.రమేష్, బి.సింగ్యా, జె.నాగేశ్వరరావు,డి.ఉషశ్రీ, టి.సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు చిన్నారులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ఉచిత షూస్ పంపిణీ

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సేవా కార్యక్రమానికి శ్రీకారం**

**- కూసుమంచి మండలంలోని 62 పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ**

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9 ఉమ్మడి కుటుంబం జిల్లా బ్యూరో

కూసుమంచి : పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ఉచితంగా షూస్ పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. మంగళవారం కూసుమంచి మండలం నరసింహులగూడెంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలబాలికలకు షూస్



అందజేశారు. మిగిలిన ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ నిర్వహించారు. కూసుమంచి మండలంలోని 62 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ చేశారు. కొత్త షూస్ అందుకున్న చిన్నారులు ఆనందంతో కళకళలాడారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ%ూ% " మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్లప్పుడూ పేదల అంటే మక్కువ చూపే నాయకుడు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ ట్రస్ట్ తీసుకుంటున్న ఈ తరహా చర్యలు చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయి. ఒక చిన్న అవసరాన్ని తీర్చడం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచడం మంత్రి ప్రత్యేకత". తల్లిదండ్రులకు వ్యయ భారాన్ని తగ్గించడంలో, చిన్నారులకు సౌకర్యం కల్పించడంలో పెద్ద సహాయం. ఇలాంటి సేవా చర్యలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.

# పేద విద్యార్థిని చదువుకు ప్రభుత్వం ఆర్థిక భరోసా

**-లక్ష రూపాయల చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని తల్లిదండ్రులు**

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 09

పేద విద్యార్థిని చదువుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది, చదువు మధ్యలో ఆగిపోకుండా కళాశాలలో చెల్లించాల్సిన ఫీజు కోసం ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడోజు ఆశ్రిత హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు కళాశాలలో బీటెక్ మూడవ తరగతి చదువుతుంది.



కళాశాలలో ఫీజు చెల్లించేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేదని, ఆర్థిక సహాయం చేయాలని హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించింది. స్పందించిన ప్రభుత్వం తగిన సహాయం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు సూచించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆశ్రిత తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఉన్నత విద్య అభ్యసించి, లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కూతురు చదువుకు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వం, సహకరించిన జిల్లా కలెక్టర్ కు ఆశ్రిత తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# లక్షల ఆదాయం... అభివృద్ధి లేదు!

**-ప్రతిష్ఠాత్మక నల్లగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పరిస్థితేంటీ?**

కొడిమ్యాల సెప్టెంబర్ 09 తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, అధిక ఆదాయం ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోక పోతుందనే విమర్శలు వెలువడుతున్నాయి. ఈ ఆలయాన్ని సందర్శించేందుకు ప్రతి సంవత్సరం వేలాది భక్తులు తరలి వస్తుండగా,ఫిబ్రవరిలో జరిగే జాతర ఎంతో ఘనంగా నిర్వహించబడుతోంది.అయినప్పటికీ, ఆలయ అభివృద్ధిపై అధికారుల నిర్లక్ష్యం వల్ల భక్తులు పలు అవస్థలు అనుభవిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ నేపథ్యంతో, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు మరియు జగిత్యాల జిల్లా ఆర్టీఐ అధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్, ఆలయ అభివృద్ధి, భూముల రక్షణ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కరీంనగర్‌లోని ఉమ్మడి అసిస్టెంట్ ఎండోమెంట్ అధికారి సుప్రియ కు వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో ఆయన




పేర్కొన్నారు అభివృద్ధి నిలిచిపోయిన ఘాటు రోడ్ 2012లో ఆలయ గుట్టపైకి వెళ్లే రహదారికి రూ. 46 లక్షల నిధులు మంజూరయ్యాయి. అయితే పని సగం వరకు మాత్రమే పూర్తవగా, రోడ్డు సిమెంట్ లేక, దారిపొడవునా విద్యుత్ దీపాలు లేక భక్తులు రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులను పలుమార్లు కోరినప్పటికీ స్పందన లేదని ఆయన పేర్కొన్నారు.దేవాలయ భూములు కనుమరుగవుతున్న పరిస్థితి నల్లగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి 13.13 ఎకరాలు, కొడిమ్యాల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి 2.20 ఎకరాలు, నమిలకొండ దేవాలయానికి 10 ఎకరాలు భూములున్నాయని తేలింది. కానీ ఇవి కేవలం పత్రాల్లో మాత్రమే ఉన్నాయని, వాటిపై ఆక్రమణలు జరుగుతున్నాయని రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణ చర్యల కోసం విజ్ఞప్తి దేవాలయ భూములపై విస్తృత స్థాయిలో విచారణ జరిపి, హద్దులు నిర్ణయించి, ఎవరి ఆధీనంలో ఉన్నదీ ప్రజలకు తెలియజేయాలని కోరారు. తహసీల్దార్ కార్యాలయం దేవస్థానం నోటీసు బోర్డులపై భూముల వివరాలు ప్రదర్శించాలని, భవిష్యత్‌లో భూఅక్రమణలు నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆలయాలు, అభివృద్ధి పేరుతో నిర్లక్ష్యం వహించబడకుండా, పాలకులు సత్వర చర్యలు తీసుకోవాలని ప్రజల ఆకాంక్ష.

## ప్రజా కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 09





ప్రజా కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కాళోజీ చిత్ర పటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ. వి.శ్రీధర్ డీవైఎస్ఓ రామ్ దాస్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత కలెక్టరేట్ ఏవో రామిరెడ్డి, అన్సర్ ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా గ్రామర్ స్కూల్ లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు




కల్లూరు సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక)

కల్లూరు మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణా గ్రామర్ పాఠశాలలో కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కాళోజీ వేషధారణలో హాజరై ఆయన నినాదాలను అందరికీ తెలియచేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు విద్యలోనే కాకుండా సాంస్కృతిక, సామాజిక కార్యకలాపాల్లోనూ చురుకుగా పాల్గొనడం సంతోషకరమని,పిల్లల్లో వివిధ భాషల పట్ల ప్రేమ, సామాజిక బాధ్యతా భావం పెంపొందించడం మా పాఠశాల ధ్యేయం అని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి, సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్ తో ఎమ్మెల్యే భేటీ



సత్తుపల్లి, సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక)

ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం అనంతరం గాంధీ భవన్ లో ఆమెను కలిశారు. ఈ భేటీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జాన్సీ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయ ఉండి లెక్కింపు



శివంపేట/తెలంగాణ పత్రిక 09

ఈ రోజు శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారి దేవస్థానములో 6 నెలల హుండీ లెక్కింపు చేయగా రూ. 6,42,043/- లు వచ్చినది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు గారు, సదరు దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ , ఏవో శ్రీనివాస్ చిన్నగొట్టిముక్క గ్రామస్థులు నారాయణ రావు, నర్సింగరావు, కిషన్ రావు, చంద్రయ్య రావు, పాపయ్య మరియు భక్తులు, శివకేశవ సేవ సమితి గ్రూప్ వారి ఆధ్వర్యంలో హుండి లెక్కింపు జరిగినది

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# 'రక్తదానం ప్రాణదానంతో సమానం'

-మోసర్ల శ్రీకాంత్ రెడ్డి.



సదాశివనగర్, సెప్టెంబర్9 (తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలం ఆడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన మోసర్ల శ్రీకాంత్ రెడ్డి మంగళవారం అత్యవసర పరిస్థితుల్లో ఓ మహిళకు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. రక్తదానంతో మరొకరి జీవితానికి వెలుగును నింపవచ్చని తెలిపారు. అపదలో సమయానికి రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రౌతు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# (టీజీసీపీట్)లో రాష్ట్ర స్థాయిలో 68వ ర్యాంకు సాధించి... గైక్వాడ్ నాగేశ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-9 :-





అదిలాబాద్ జిల్లా, ఇచ్చోడ మండలానికి చెందిన గైక్వాడ్ నాగేశ్ తెలంగాణా పీజీ సెట్ (టీజీసీపీట్)లో రాష్ట్ర స్థాయిలో 68వ ర్యాంకు సాధించి విశేష కీర్తి పొందాడు. సాధారణ కుటుంబానికి చెందిన నాగేశ్ తండ్రి... గణేష్ ఇచ్చోడ గ్రామపంచాయతీలో వాటర్ మాన్ గా పనిచేస్తున్నాడు...వీరికి 4 గురు సంతానం..3 అమ్మాయిలు,1 అబ్బాయి. నాగేష్ చివరి సంతానం...నాగేష్ చిన్ననాటి నుండే కష్టాలను ఎదుర్కొంటూ చదువులో ప్రతిభ కనబరిచాడు. జడ్పీస్ ఇచ్చోడలో ప్రాథమిక విద్య పూర్తి చేసిన తరువాత, ఉన్నత విద్యను కొనసాగిస్తూ కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు. తల్లిదండ్రుల ఆర్థిక ఇబ్బందులను లెక్క చేయకుండా కఠోర శ్రమ, పట్టుదలతో ఈ విజయం సాధించడం యువతకు ప్రేరణగా నిలుస్తోంది..నాగేశ్ సాధించిన ఈ విజయం ఇచ్చోడ మండలానికే కాకుండా మొత్తం జిల్లా గర్వించదగిన ఘనతగా నిలిచింది.

# ఎత్తోండ సబ్ స్టేషన్ పరిశీలన

-వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. మోహన్ రావు...



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9.

కోటగిరి మండలంలోని ఎత్తోండ గ్రామంలో నిర్మాణంలో ఉన్న 33/11 కెవి సబ్ స్టేషన్ ను వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ వి. మోహన్ రావు పరిశీలించారు. సబ్ స్టేషన్ పరిశీలించిన అనంతరం కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ.... సబ్ స్టేషన్ పనులను త్వరగా పూర్తిచేయాలని సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ కు ఆదేశించారు. వరి కోతలు పూర్తికాగానే 33/11 కెవి లైన్లు పూర్తి చేయాలన్నారు. అనంతరం వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ మోహన్ రావును వారు ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ఎస్ఈ రాపల్లి రవీందర్, బోధన్ డిఈ ఎండి ముక్తార్, డిఈ కన్స్ట్రక్షన్ డి. వెంకట్ రమణ ,ఏడి ఈ కన్స్ట్రక్షన్ - రుద్రూర్ తోట రాజశేఖర్, కోటగిరి ఏఈ బుజ్జి బాబు, ఏఈ సివిల్ కార్తీక్, కోటగిరి సెక్షన్ సిబ్బంది తదితరులు ఉన్నారు. డైరెక్టర్ గార్ని ఈ సందర్భంగా సన్మానించారు.

## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 09 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మణికొండ మున్సిపాలిటీ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి , మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతిక వేషాధారణలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ యాస, భాష ఎంతో మధురమైన తెలంగాణ తెలుగు అని, కాళోజి నారాయణరావు తెలంగాణ తెలుగు భాషా సాహిత్యం కోసం చేసిన కృషి అపారమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిరంజన్ , నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు , నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల్ రెడ్డి , నాయకులు రవికాంత్ రెడ్డి , గంగాధర్ గారు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కనివిని ఎరగని రీతిలో వాన కొండయ్య గుట్ట అభివృద్ధి

-పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

దేవరుప్పుల, సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక):





కని విని ఎరుగని రీతిలో శ్రీ వాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామి గుట్టను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కడవెండి- పొట్టి గుట్ట తండా పరిధిలోగల వాన కొండయ్య గుట్ట వద్ద ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వాన కొండయ్య గుట్టను ఆమె పరిశీలించారు. గుట్టపైకి ఎక్కి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనం అనంతరం మండల అధికారులు, ఎండోమెంట్స్ శాఖ అధికారులతో కలిసి ఆలయ అభివృద్ధి పనులపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 1 కోటి నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నిధులతో ఆలయ ప్రాంగణం మొత్తం పునరుద్ధరణ చేయడమే కాకుండా కళ్యాణమండపం, స్నానపు గదులు, అన్నదాన సత్రం, భక్తుల కోసం తాగునీటి సదుపాయాలు, పార్కింగ్ స్థలాలు వంటి వసతులను కల్పించాలని ఆమె సమీక్షలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక అని ఆమె అన్నారు. ప్రతిరోజూ వందలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్నారని అందువల్ల ఆలయ అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా తక్షణమే ప్రారంభించాలన్నారు. నాణ్యతతో కూడిన సదుపాయాలు ఏర్పడితే భక్తులకు మరింత సౌకర్యం కలుగుతుందని అధికారులను ఆదేశించారు. అధికారులు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనుల ప్రణాళికలను ఎమ్మెల్యే కు వివరించారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని ఆమె పేర్కొన్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషి వల్ల ఆలయానికి నిధులు మంజూరవడం సంతోషకర మన్నారు. పనులు పూర్తయితే ఆలయం కొత్త కాంతి సంతరించుకొని భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు లభిస్తాయని ఆమె వివరించారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# తెలంగాణ భాషా దినోత్సవం-ఘనంగా కాళోజి జయంతి ఉత్సవాల వేడుకలు

కోదాడ : సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక)





కోదాడ పట్టణం పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం కాళోజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల తెలుగు శాఖ సారధ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయ పాల్గొని మాట్లాడుతూ. బడి పలుకుల భాష కాదు-పలుకు బడుల భాష నా భాష అని కాళోజి ప్రజా భాష ద్వారా తెలంగాణ ప్రాంతంలో ప్రజా చైతన్యానికి చేసిన కృషిని తెలిపారు. కాళోజి జీవిత విశేషాలు తెలంగాణ ఉద్యమంలో కాళోజీ భాషా సాహిత్య ప్రభావం, తెలంగాణ భాష,యాస, మధురత్వం గురించి తెలుగు ఉపాధ్యాయులు ఎం.వీర బ్రహ్మచారి, ఎం.చిన్నప్ప, యం.జానకిరామ్ కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ జానపద భాష పాటల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయికోడ్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల తాసిల్దార్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు %-% కవికి నివాళులర్పించి తాసిల్దార్ ఆశాజ్యోతి కళ, సాహిత్యం, సామాజిక న్యాయం కోసం కాళోజి చూపిన కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలని, తాసిల్దార్ ఆశాజ్యోతి అన్నారు కార్యాలయంలో తాసిల్దార్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా, ఎమ్మార్వో ఆశాజ్యోతి డిప్యూటీ తాసిల్దార్ నరేష్ కలిసి కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భముగా ఎమ్మార్వో ఆశాజ్యోతి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాకవి కాళోజి తెలుగు సాహిత్యాన్ని కొత్త దిశగా మలిచారని, కాళోజి రచనలు ప్రజలకు చైతన్యం నింపాయని తెలిపారు. ఆయన జీవితం సాదాసీదాగా ఉన్నా ఆయన ఆలోచనలు మహత్తరమని, కాళోజి మాటలు ప్రజల మనసులను కదిలించే శక్తి కలిగినవని అన్నారు. కవిత్వాన్ని ప్రజల సమస్యలతో మేళవించి సాహిత్యాన్ని ఒక ఉద్యమంగా మార్చిన వ్యక్తి కాళోజి మాత్రమేనని వివరించారు. సాహిత్యం తరతరాలను చైతన్యపరుస్తుందని, ఆలోచనలు ఈనాటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. కవిత్వం కేవలం సాహిత్యానికే పరిమితం కాకుండా, సమాజ మార్పుకు దారితీసే మార్గదర్శక శక్తిగా ఉన్నదని పేర్కొన్నారు. కళ, సాహిత్యం, సామాజిక న్యాయం కోసం కాళోజి చూపిన కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు,యువత కాళోజి బాటలో నడవాలని సూచించారు పాల్గొన్నారు.

# చదువు కునే ప్రతి బిడ్డ మా బిడ్డే



-సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,

సత్తుపల్లి, సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక)



చదువు కునే ప్రతి బిడ్డ మా బిడ్డే అని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, నిరంతర ప్రజా శ్రామికుల, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ బాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం పద్మ విభూషణ్ శ్రీ కాళోజి నారాయణ రావు కి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మట్టా దంపతులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో 200 మంది విద్యార్థినిలకు ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ , కళాశాల యూనిఫామ్స్ మట్టా దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మా కుటుంబ సేవా కార్యక్రమాలు ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో అందిస్తునే ఉంటాము అన్నారు. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం లో అత్యున్నత ర్యాంక్ లు సాధించిన విద్యార్థినులకు మా ఆశా స్వచ్ఛంద సంస్థ తరుపున ప్రతి సంవత్సరం లాగే ప్రోత్సాహ బహుమతులు అందిస్తాము అని తెలిపారు. ఇటీవల సత్తుపల్లి నియోజకవర్గం లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్ స్పైర్ అండ్ ఇగ్ నైట్ వారి మోటివేషన్ క్లాస్ లు ద్వారా విద్యార్థి నిలు నేర్చుకున్న మంచి విషయాలు గురించి నేరుగా అడిగి తెలుసుకున్నారు. మంచిగా చదువుకొని భవిష్యత్ లో ఉన్నత స్థితిలో మీరు ఉంటే మీ తల్లి తండ్రులతో పాటు మేము ఎంతో సంతోష పడతాము అన్నారు. ఈనాటి మంచి నడవడిక మరియు చదువే మీ బంగారు భవిష్యత్తు కు నాంది అన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కళాశాల ఉపాధ్యాయులు, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్ దూదిపాల్ల రాంబాబు, నాగుల్ మీరా, సీనియర్ నాయకులు కమల్ పాషా, ఐ శ్రీ ను, మానుకోట ప్రసాద్,పింగళి సామెలు, జీవన్, జమలయ్య పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# విద్యారంగంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

– సమస్యలను పరిష్కరించడంలో పట్టింపు లేదు

– ఆవేదన వ్యక్తంచేసిన పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక):

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ మరియు బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యూ) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది వేల ఐదువందల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలుగా ఉన్నాయని , పట్టించుకోవాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి మొద్దు నిద్రలో ఉన్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఇదేనా అని ప్రశ్నించారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన



రియంబర్స్మెంట్ పథకాన్ని నేడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చే విధానాలకు పాల్పడడం సిగ్గుచేటని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్థత వల్ల వందలాది మంది పేద విద్యార్థులు ఎంసెట్ లో వివిధ ఇంజనీరింగ్ కళాశాలలలో సీట్లు సాధించి పెండింగ్ స్కాలర్షిప్ సమస్య కారణంగా సకాలంలో ఆ ఇంజనీరింగ్ కళాశాలలలో తమ సర్టిఫికెట్లు సబ్మిట్ చేయకపోవడం వల్ల వారి సీట్లను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం మీద ఆధారపడి రాష్ట్రంలో వివిధ ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రావాల్సిన డబ్బులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులపై అదనపు



భారం పడుతుందని తక్షణమే బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అందాల పోటీలకు కోట్లాది రూపాయలను దుబారాగా ఖర్చుపెట్టిన ప్రభుత్వానికి పేద విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడానికి డబ్బులు లేవా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రమేష్ మరియు జిల్లా నాయకులు రాహుల్, సునీల్, నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు ఘన నివాళులర్పించిన ముఖ్యమంత్రి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఢిల్లీ: ప్రజల్లో చైతన్య దీప్తిని రగిలించి జీవితాంతం వారి గొంతుకగా బతికిన ప్రజా కవి శ్రీ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని.. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఘన నివాళులర్పించారు. స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తిని నింపిన మహనీయుడని స్మరించుకున్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక నేపథ్యంలో ఎంపీలకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం ఈరోజు ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వారితో కలిసి అల్పాహారం స్వీకరించి.. ఓటింగ్ పై దిశా నిర్దేశం చేశారు.

# ఉపాధి హామీ పనులకు నిధుల కోత విధించిన బిజెపి ప్రభుత్వం

తెలంగాణ పత్రిక, మంచిర్యాల జిల్లా అర్సీ, తుడుం జీతేందర్ సెప్టెంబర్ 9:

అమెరికాకు లొంగిపోయి భారతదేశం మార్కెట్లోకి అమెరికా పత్తి, పాలు, చికెన్, సోయబిన్ తీసుకరాబోతున్న మోడీ ప్రభుత్వం. గ్రామాల్లో సీపీఎం శాఖల సమావేశాలు పాల్గొన్న సీపీఎం జిల్లా మండల నాయకులు కేంద్రంలోని బిజెపి, ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించడం మూలంగా వంద రోజుల పని చేసిన కూలీలకు గత నాలుగు నెలలుగా కూలీ డబ్బులు రావడం లేదు. దీనివలన వంద రోజుల పని చేసిన కూలీలు ఆందోళన చెందుతున్నారు. అమెరికా ట్రంప్ కు భయపడి మోడీ ప్రభుత్వం అమెరిక నుంచి పత్తి, పాలు, చికెన్,



సోయాబీన్ పంటల పైన జీరో సుంకాలు వేయడంతో రాబోయే రోజుల్లో పత్తి,పాలు, చికెన్,సోయాబీన్ భారతదేశం మార్కెట్లోకి రాబోతున్నాయి. దీనివలన భారతదేశ రైతాంగం పండిస్తున్న పంటలను కొనేవాళ్లు లేకుండా పోతారు. రైతాంగం తమ పంటలు అమ్ముడుపోక పెట్టుబడులుకుడా రాకపోవడం మూలంగా దివాలా తీసి ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉన్నాది. ఇదేనా బిజేపీ మోడీ స్వదేశీ విధానం అని సిపిఎం ప్రశ్నిస్తున్నది.

రైతాంగం ప్రజలు వ్యవసాయ రంగాన్ని భారతదేశాన్ని కాపాడుకోవడం కోసం బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలపై పెట్టిన పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంకె రవి సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి, కనికరపు అశోక్ జన్నారం మండల కార్యదర్శి, నాయకులు కే. లింగన్న, కె. బుచ్చన్న, దాసండ్లా రాజన్న, అంబటి లక్ష్మణ్ మరియు శాఖల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీఓ



గంగాధర, సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక) :

గంగాధర మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ భవన పనులను మంగళవారం ఎంపీడీవో దమ్మని రాము, ఎంపీఓ గౌరీ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ నిర్మాణం పూర్తయితే మీడియా ప్రతినిధులు సమావేశాలు, ప్రెస్ మీట్లు సులభంగా నిర్వహించుకోగలరని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో భవన నిర్మాణం జరుగుతోందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జారతి రాజిరెడ్డి తెలిపారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపుతున్న అధ్యక్షుడు రాజిరెడ్డి, సభ్యులను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జిల్లెల్ల లచ్చయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కాళోజి జయంతి వేడుకలు - కవికి నివాళులర్పించిన జిల్లా అధికారులు

సంగారెడ్డి సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

కళ, సాహిత్యం, సామాజిక న్యాయం కోసం కాళోజి చూపిన కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలని, డి ఆర్ ఓ పద్మజారాణి అన్నారు . వెనుకబడినతరగతుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ రాణి కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా డిఆర్ఓ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాకవి కాళోజి తెలుగు సాహిత్యాన్ని కొత్త దిశగా మలిచారని, కాళోజి రచనలు ప్రజలకు చైతన్యం నింపాయని తెలిపారు.



ఆయన జీవితం సాదాసీదాగా ఉన్నా ఆయన ఆలోచనలు మహత్తరమని, కాళోజి మాటలు ప్రజల మనసులను కదిలించే శక్తి కలిగినవని అన్నారు. కవిత్వాన్ని ప్రజల సమస్యలతో మేళవించి సాహిత్యాన్ని ఒక ఉద్యమంగా మార్చిన వ్యక్తి కాళోజి మాత్రమేనని వివరించారు. సాహిత్యం తరతరాలను చైతన్యపరుస్తుందని, ఆలోచనలు ఈనాటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. కవిత్వం కేవలం సాహిత్యానికే పరిమితం కాకుండా, సమాజ మార్పుకు దారితీసే మార్గదర్శక శక్తిగా ఉన్నదని పేర్కొన్నారు. కళ, సాహిత్యం, సామాజిక న్యాయం కోసం కాళోజి చూపిన కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు,యువత కాళోజి బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడినతరగతుల శాఖ అధికారి జగదీష్ , అధికారులు, సిబ్బంది, సాహితీ ప్రేమికులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణం నిలిపి వేయండి



మందమర్రి టౌన్ సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక )

మందమరి పట్టణంలోని ప్రాణహిత కాలనీ ( షిర్కె) లో నిర్మిస్తున్న ( ఎయిర్టెల్) టవర్ నిర్మాణం ఆపాలని కాలనీ వాసులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కాలనీ కి దగ్గర గా ఉన్నా సోలార్ ప్రాజెక్టు వల్ల కాలనీ వాసులు వేడికి ఇబ్బంది పడుతున్నారని, ఇప్పుడు కాలనీ కి అతి దగ్గరగా సెల్ టవర్ నిర్మించడం వల్ల, పిల్లలు రేడియేషన్ కి గురి కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికే ఏరియా జిఎం,కి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ టవర్ నిర్మాణం గురించి తమకు ఏలాంటి సమాచారం లేదని మున్సిపల్ అధికారులు అంటున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. కాలనీ కి దూరం గా ఈ నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నారు.

# సీసీ రోడ్డుపై నిత్యం పారుతున్న మురికి నీరు ప్రమాదం అంచున అడుగులు

–గ్రామ కార్యదర్శికి సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేత –

అనంతగిరి : సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక )

అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో గల 3,4వ వార్డుల్లో కొన్ని నెలలుగా డ్రైనేజీ నీళ్లు సిసి రోడ్డుపై ప్రవహిస్తూ రోడ్డు అంతా పాకురు పట్టి ప్రమాదకరంగా మారడంతో ప్రమాద అంచులలో అడుగులు పెడుతూ స్థానికులు, చిన్నపిల్లలు,వృద్ధులు, వాహనదారులు రోడ్డుపై జారిపడి ప్రమాదాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు స్థానికులు గ్రామ కార్యదర్శి నరేష్ కు రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీటిని, డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. వర్షాకాలం చిన్నపాటి పంట కాలవను తలపిస్తుందని తద్వారా రాకపోగాలకు అంతరం ఏర్పడడం కాకుండా మురుగునీరు రోడ్డుపై పారడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వారు. వార్డుల్లో స్థానికులకు ఈ మురికి దుర్వాసనతో ప్రతి ఇంటికి జ్వరాల బారిన పడ్డారని ఇట్టి విషయంపై స్థానిక కార్యదర్శికి అనేక మార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆరోపించారు. కొందరు మిషన్ భగీరథ తోపాటు గ్రామపంచాయతీ నీటిని నల్లాలను కట్టివేయకుండా రోడ్డుపైకి వదలడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఈ సమస్య తలెత్తుతున్నప్పటికీ పరిష్కరించడంలో గ్రామపంచాయతీ వారి విఫ్లమయ్యారని దీని ద్వారా






ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు ఈ విషయంపై చొరవ చూపి తక్షణమే సమస్యకు పరిష్కారాన్ని చూపించాలని వారు కోరుతున్నారు.

# కుంగ్ ఫూ పోటీలలో చిచ్చరపిడుగుల ప్రతిభ

– ముఖ్య అతిథిగాఎస్ ఐ రాజశేఖర్.

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక)

మందమర్రి, సెప్టెంబర్ ఈ నెల 7న కరీంనగర్ రెవెన్యూ గార్డెన్స్ లో మూడవ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ అండ్ కరాటే పోటీలకు మందమర్రి పట్టణానికి చెందిన విద్యార్థులు




ఎంపికైనట్లు మస్టర్ జెట్టి కృష్ణ తెలిపారు. కుంగ్ ఫూ నుంచి ప్రథమ స్థానంలో అద్విక్, ద్వితీయ స్థానంలో పెండ్యాల శ్రీకృతి, శాన్విత్, తృతీయ స్థానంలో విష్ణు వర్ధన్, యశ్వంత్ వర్మ, ఈసందర్భంగా సెప్టెంబర్ 8 నాడు మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఎస్ ఐ రాజశేఖర్, ముఖ్యఅతిథిగా విచ్చేసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి పలువురిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

–ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్

ముధోల్,09సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

ఈనెల 13వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ సూచించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో వివిధ కారణాలతో గొడవలు పడి పరస్పర కేసులను పెట్టుకున్నవారు కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురికావలసిన అవసరం లేదన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో సివిల్ కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు, మోటర్ ప్రమాద కేసులు,వైవాహిక వివాదాలు, ఆస్తి విభజన, పెండింగ్ కేసులపై దరఖాస్తుల ను చేసుకున్నట్లయితే సత్వరమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్



## మెగా లోక్ అదాలకు ను సద్వినియోగం చేసుకోవాలి కొడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి




నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ : 09( తెలంగాణ దినపత్రిక)

ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ మెగా జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో ళీ క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆ ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది.

## నర్సాపూర్ గర్భిణీ మహిళలకు రాజన్న మాతృదేవోభవ కానుక



నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ : 09( తెలంగాణ దినపత్రిక)

నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తమ స్వంత నిధులతో గర్భిణీ స్త్రీల ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన "మాతృదేవోభవ" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం కింద నర్సాపూర్ పట్టణంలోని పలు వార్డులలో గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ పౌడర్ మరియు ఐరన్ టానిక్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఏతల్లి గర్భాశయంలో శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో మొదటి విడతగా 2,000 కిట్లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం 10,000 ప్రోటీన్ కిట్లను పేద మరియు మధ్యతరగతి గర్భిణీ స్త్రీలకు అందజేస్తాం అని ఆవుల రాజిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "గర్భిణీ స్త్రీల ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం. పోషకాహారం లోపం వల్ల తల్లులు, శిశువులు ఎదుర్కొనే సమస్యలను తగ్గించేందుకు ఈ ప్రయత్నాన్ని నిరంతరంగా కొనసాగిస్తాం. భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా పెరగాలంటే గర్భిణీ స్త్రీలకు కావాల్సిన ఆహార పదార్థాలు సమయానికి అందించాలి. అందుకే 'మాతృదేవోభవ కానుక'ను శాశ్వతంగా కొనసాగించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం" అని తెలిపారు.

## వరల్డ్ ఫిజియోథెరపిస్ట్ డే సందర్భంగా డాక్టర్ అనిల్‌కి ఘన సన్మానం



పాలకుర్తి/తొర్రూరు (తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

వరల్డ్ ఫిజియోథెరపిస్ట్ డే సందర్భంగా తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందిస్తున్న ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అనిల్ ని వైద్యులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలను ప్రసంశిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరిప్రసాద్ పంచగిరి, డాక్టర్ జ్వాలిత, డాక్టర్ మానస, డాక్టర్ మిరాజ్ పాల్గొని డాక్టర్ అనిల్ కి అభినందనలు తెలియజేశారు. స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు సహా ఆసుపత్రి సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతనంగా ఎన్నికైన మండల గౌడ్ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్

తెలంగాణ పత్రిక/కొల్చారం





గౌడ సంగం సమస్యలపై పరిష్కరించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ గజిని అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని చిన్నగన్పూర్ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున సభ్యులు హాజరై నూతన మండల కార్యవర్గం ఎన్నికను పరిశీలకులుగా అగ్రికల్చర్ రాష్ట్ర ఫోరం అధ్యక్షులు అక్కంగారి శ్రీహరి గౌడ్ వ్యవహరించగా గౌడ మండల సంఘం అధ్యక్షునిగా నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొల్చారం మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకటేష్ గౌడ్ (అప్పాజీపల్లి) ఉపాధ్యక్షులు భూతిపురం శేఖర్ గౌడ్ (వరిగుంతం), సాయిబాబా గౌడ్ (యేనగండ్ల), గోకని యాద గౌడ్ (రంగంపేట), బొమ్మ చంద్రం గౌడ్ (అంసానిపల్లి), ప్రధాన కార్యదర్శి రాంసాని పల్లి అంజ గౌడ్ (చిన్న ఘనపూర్), కార్యదర్శులు దయాకర్ గౌడ్ (పోతంశెట్టిపల్లి) సత్యనారాయణ గౌడ్ (కొంగోడ్),సురేష్ గౌడ్ (రాంపూర్) కోశాధికారి పి. రామకృష్ణ గౌడ్( కొల్చారం) కార్యవర్గ సభ్యులు ఎండబెట్ల మురళి గౌడ్ (పైతర),మల్లాగౌడ్ (మాందాపూర్), గిరి గల్ల వెంకట్ గౌడ్ (చిన్నగనాపూర్) రాజు గౌడ్ (నాయిని జలాల్పూర్) శ్యామ్ గౌడ్, కోనాపూర్, గౌరవ ముఖ్య సలహాదారులు కొమ్ముల యాదగౌడ్ (పోతంశెట్టిపల్లి), అశోక్ గౌడ్ (కొల్చారం),మల్లేష్ గౌడ్ (కిష్టాపూర్), శివకుమార్ గౌడ్ (కొల్చారం) శంకర్ గౌడ్ సంగాయిపేట్, శ్రీనివాస్ గౌడ్ (పోతిరెడ్డిపల్లి) లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు శ్రీధర్ గౌడ్, రాజా గౌడ్ ,సత్యనారాయణ గౌడ్, యాద గౌడ్, మాజీ ఎంపీటీసీలు,శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ లు, వైస్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న జీతాలు తక్షణమే ఇవ్వాలి

-మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్

సదాశివపేట, సెప్టెంబర్ 9,(తెలంగాణ పత్రిక)



సదాశివపేట మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు నెలల నుంచి పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణమే ఇవ్వాలని ఇతర సమస్యల పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు కార్మికులకు జీతాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి కార్మికులకు జీతాలు పెండింగ్లో ఉండటం వలన ఏ విధంగా జీవనం సాగిస్తారని ఆయన ప్రశ్నించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమన్నారు. చాలీచాలని జీతాలు రాకపోవడంతో కార్మికులు అప్పులు చేసుకొనే జీవనం సాగిస్తున్న పరిస్థితి ఉందన్నారు. మున్సిపల్ కార్మికులు చట్టపరమైన సౌకర్యాలు కూడా కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నారు జీతాలు సకాలంలో రాని ఎడల జరగబోయే పరిణామాలకు మున్సిపల్ అధికారుల బాధ్యత వహించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు ఏ అంజయ్య, శ్రీనివాస్, సిహెచ్ మహేష్ నర్సింలు, కృష్ణ, రవికుమార్ అమృత్ రావ్ నగేష్ రుక్కమ్మ మొగులమ్మ సంతోష అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు నాగయ్యకు ఘన సన్మానం

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9.





పోతంగల్ మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయులు నాగయ్య కు కామారెడ్డి జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు రావడం కోటగిరి ఉమ్మడి మండలానికి గర్వకారణమని కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు అన్నారు. నాగయ్య ఉపాధ్యాయుడిగానే కాకుండా సామాజిక సేవకుడిగా సైతం పేరుగాంచిన వ్యక్తి అని కొనియాడారు. ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచి ఉన్నత స్థాయికి చేర్చారని గుర్తు చేశారు. పోతంగల్ మండల కేంద్రంలోని బీసీ కాలానికి చెందిన నాగయ్య కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో ఎక్లారా పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో నాగయ్యకు కామారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికకావడంతో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు ను అందజేశారు. ఈ సంద్భంగా నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రములోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన నాగయ్యను ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక అయినందుకు ఆయనకు స్వీట్లు తినిపించి శు భాకాంక్షలు తెలిపారు. అలాగే పోతంగల్ మండల బిజెపి నాయకుడు పబ్బ శేఖర్, నాగయ్య సార్ శిష్యుడు నాగేష్, కాంగ్రెస్ యూత్ లీడర్ మన్సూర్, సుంకిని మాజీ ఎంపీటీసీ హనుమంతరావు పటేల్ సైతం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు మాట్లాడుతూ... పోతంగల్ మండల కేంద్రానికి చెందిన నాగయ్య కు కామారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు రావడం చాలా అభినందనీయమని అన్నారు.ఆయన ఎంతో మంది విద్యార్థులకు మంచి విద్యను అందించడం తోపాటు పలు సేవకార్య క్రమాలు చేస్తారని గుర్తు చేశారు. ఆయన తన 40 ఏళ్ల సర్వీసులో ఎంతోమంది నిరుపేద విద్యార్థులను ఆర్థికంగా ఆదుకొని ఉన్నత శిఖరాలకు చేర్చారని గుర్తు చేశారు.అలాగే సన్మాన గ్రహీత డాక్టర్ నాగయ్య మాట్లాడుతూ.... తన సేవలను గుర్తించి కామారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, మద్నూర్ డోంగ్లి మండలాల పిఆర్టియు బృందానికి, తన తోటి ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు వచ్చినందున సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి, డైరెక్టర్లు హైమత్, శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు మన్సూర్, బిజెపి నాయకులు పబ్బా శేఖర్, సుంకిని మాజీ ఎంపీటీసీ హనుమంతరావు పటేల్, కొడిచర్ల నాగేష్, మల్లు గొండ, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు జరపాలి

-సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9:




చర్లపల్లి వాగ్దేవి పరిశ్రమలో కోట్ల రూపాయల విలువైన గంజాయి మత్తు పదార్థాల తయారీ వెలుగులోకి రావడం వెనక అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఉమా మహేష్ విమర్శించారు. షాపూర్ నగర్ హమాలీ అడ్డ వద్ద కార్మికులతో సమావేశమై ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని మేడ్చల్, జీడిమెట్ల, చర్లపల్లి, నాచారం, బాలానగర్, షాపూర్ నగర్ పారిశ్రామిక ప్రాంతాలలో అధికారులు ప్రతి రెండు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. "ఘటనలు జరిగిన తరువాత మాత్రమే తూతూ మంత్రంగా స్పందించే బదులు, పరిశ్రమల్లో ఏ ఉత్పత్తులు జరుగుతున్నాయి, ఎంతమంది కార్మికులు పనిచేస్తున్నారు, వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు అన్న దానిపై అధికారులు దృష్టి పెట్టాలి. కానీ వారు యజమానులకు తొత్తులుగా వ్యవహరిస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. అధికారులు తమ బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించకపోతే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలోనే ప్రతి పరిశ్రమను స్వయంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న ఉత్పత్తులపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, నాయకులు సుంకిరెడ్డి, శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, అయ్యారం, హేమారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష







పాలకుర్తి/దేవరుప్పుల ( తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

మండలం కడవెండి గ్రామంలోని వానకొండయ్య శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంగళవారం సందర్శించారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎండోమెంట్స్, మండల అధికారులతో కలిసి అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు.ఇటీవల ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి కోటి రూపాయలు మంజూరైన విషయం తెలిసిందే.ఈ నిధులతో ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ, కళ్యాణమండపం, అన్నదాన సత్రం, స్నానాల గదులు, భక్తుల కోసం తాగునీటి సౌకర్యాలు, పార్కింగ్ స్థలాలు వంటి సదుపాయాలు కల్పించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక. ప్రతిరోజూ వందలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. భక్తులకు సౌకర్యం కలిగేలా నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలి అని అధికారులను ఆదేశించారు.అధికారులు మాట్లాడుతూ... త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.గ్రామస్థులు మాట్లాడుతూ...ఎమ్మెల్యే కృషి వల్ల ఆలయానికి నిధులు కేటాయించబడినందుకు సంతోషంగా ఉందన్నారు.

# గుంట భూమి లేని నిరుపేదలు తహశీల్దార్ కు వినతి పత్రం

నార్సింగి సెప్టెంబర్ 09 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన ఎనిమిది మంది తమకు కొంత ప్రభుత్వ భూమి కేటాయించాలని అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో తహశీల్దార్ గ్రేస్ బాయికు వినతి పత్రాన్ని అందజేశారు.తాము నిరుపేదల మని తమకు బ్రతుకు దెరువు కోసం కనీసం గుంట భూమి కూడా లేదని గ్రామ శివారులో ఉన్న గాడిద కుంట సర్వే నంబరు (88) గల ప్రభుత్వ భూమిలో కొంత భూమి కేటాయిస్తే వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించు కుంటామని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల అనంతరం నాయకులు మాట్లాడుతూ భూమి అన్యాక్రాంతం అవుతుందని పెద్ద పెద్ద వారి



కబ్జాలోకి పోతుందని అన్నారు. డబ్బులు ఉన్న పెద్ద మనుషుల అధీనంలోకి ప్రభుత్వ భూమి వెళ్ళడం కన్నా పూట గడవడమే గగనంగా ఉన్న కటిక పేదలకు ఇస్తే వారు ఆ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతారని అన్నారు.ఇదే విషయమై పేదల బాగు కోసం రాజకీయాలను పక్కన పెట్టి తహశీల్దార్ కు అన్ని రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించామని తెలిపారు. తహశీల్దార్ సానుకూలంగా స్పందించారని విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకుని వెళతానని,వారి ఆదేశాల ప్రకారం తదుపరి కార్యాచరణ జరుగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జంగర్ల గోవర్ధన్,గోండా స్వామి యాదవ్,శ్రీరామ్ భరత్,లక్ష్మీ నరసింహులు,నాగరాజు, చిన్న కృష్ణా గౌడ్,కందరి శ్రీనివాస్,శంకర్, మ్యాకల శ్రీనివాస్,ఇండ్ల శ్రీనివాస్, గణేష్,అనిల్,మోహన్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పులలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన







-అంగన్వాడి కేంద్రాలు, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

దేవరుప్పుల సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక):

దేవ రుప్పులలో జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా పెద్దమదూరు గ్రామం లోని అంగన్వాడి కేంద్రంలో ఆయన కోడిగుడ్డును పరిశీలించారు. చిన్నారులకు, గర్భిణీలకు పౌష్టిక ఆహారం కోసం అందజేస్తున్న భోజనం కోడిగుడ్లు తాజాగా ఉండాలని సూచించారు. చిన్నారులు పౌష్టిక ఆహారాన్ని ఇష్టంగా తినాలని, అంగన్వాడీ కేంద్రంపై పిల్లల్లో ఇష్టత పెంచాలన్నారు. అభ్యాసన సామర్థ్యాలు విద్యార్థుల్లో రోజు రోజుకు పెరుగుతూ ఉండాలని సూచించారు. విద్య పై విద్యార్థుల్లో ఆసక్తి పెంచాలని, విద్యార్థులు కూడా అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ హై స్కూల్, అదే కాంపౌండ్ లో ఉన్న ప్రైమరీ స్కూల్ ,అంగన్వాడి కేంద్రం నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడి కేంద్రంలోని చిన్నారుల ను పలకరించారు. పౌష్టికాహారం కొరకు నిలువ చేసిన వస్తువులను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులు అమితంగా ఇష్టపడే పదార్థాలను గ్రహించి వాటిని అందచేసే విధంగా టీచర్లు కృషి చేయాలన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన ప్రైమరీ స్కూల్ విద్యార్థుల ను పలకరించారు. పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందినవా లేవా అని అడిగి తెలుసుకున్నారు. హై స్కూల్ లో తరగతి గది ని సందర్శించి విద్యార్థులతో ఆయన మాట్లాడారు. పరీక్షల సమయం సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలన్నారు. మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. అభ్యాసనా సామర్థ్యాలను పరిశీలనకై డిజిటల్ బోధనను కూడా పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం పథకం ను సందర్శించి పరిశీలించారు. విద్యార్థుల నమోదు శాతం ఎట్టి పరిస్థితుల్లో తగ్గరాదని, నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలనకై గ్రామంలో పర్యటించి ఇండ్ల నిర్మాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. నాలుగు ఇండ్లకు విద్యుత్ తీగల సమస్య ఉన్నందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సంబంధిత వివరాలను అడిగి తెలుసుకుంటూ సమస్య లను వెంటనే పరిష్కరిస్తామన్నారు. అలాగే ఇసుక, కంకర, స్టీలు ధరల నియంత్రణకు సంబంధిత యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తేవాలని మండల అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నిర్ణీత సమయంలో గా నిర్మించుకుంటేనే బిల్లులు వస్తాయని లబ్ధిదారులకు తెలియచెప్పారు. కలెక్టర్ వెంట మండల అధికారులు తహసీల్దార్ ఆడేపు ఆండాలు, ఎంపీడీవో సురేష్, ఎంఈఓ కళావతి, ఆర్. ఐ. రాజు, పంచాయతి సెక్రటరీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో లారీ డ్రైవర్లపై దాడి

పాలకుర్తి/తొర్రూరు,(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :

మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో అర్ధరాత్రి ఘోర ఘటన చోటుచేసుకుంది. గంజాయి మత్తులో ముగ్గురు యువకులు లారీ డ్రైవర్లపై దాడి చేసి హైవేపై గందరగోళం సృష్టించారు. ఈ ఘటనలో ఒక డ్రైవర్ని గాయపరిచి, రెండు లారీల అద్దాలు పగలగొట్టారు.

**వాహనాలు ఆపి బెదిరింపులు**

హైదరాబాద్ ఉప్పల్ చిలుకానగర్‌కు చెందిన తోట్ల అభిలాష్ తన క్లీనర్‌తో కలిసి డిసిఎం వాహనంలో స్పేర్ పార్ట్స్‌తో ఝూర?ండ్ వెళ్తుండగా,మహారాష్ట్ర నుంచి నూజివీడుకు కోళ్ల దాణా తీసుకెళ్తున్న పెద్దపాటి రాంబాబు కూడా అదే రహదారిలో ప్రయాణిస్తున్నాడు.అయితే తొర్రూరు పట్టణంలో రాత్రి రెండు గంటల సమయంలో వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారి దుబ్బతండా వద్ద ముగ్గురు





యువకులు వాహనాలను అడ్డగించి డ్రైవర్లను లైసెన్స్, పర్మిట్ చూపాలని, లేకుంటే డబ్బులు ఇవ్వాలని బెదిరించాగా డ్రైవర్ రాంబాబు తిరస్కరించడంతో యువకులు రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. అనంతరం లారీ అద్దాలను పగలగొట్టి హడావిడి చేశారు. డ్రైవర్లు భయంతో మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి 100 నంబర్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే తొర్రూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు అని పోలీసులు తెలిపారు.పరారీలో ఉన్న వ్యక్తి కోసం గాలింపు కొనసాగుతోందన్నారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ..తొర్రూరు మీదుగా ఎన్నోసార్లు ప్రయాణించాం,ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ ఎదురుకాలేదు,గంజాయి మత్తులో దాడి చేసి మా వాహనం ధ్వంసం చేశారు. మాకు న్యాయం జరగాలి అని డ్రైవర్లు వాపోయారు.దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా

గొల్లపల్లి సెప్టెంబర్ 09 తెలంగాణ పత్రిక

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం 05/09/ 2005 సందర్భంగా గొల్లపల్లి మండల పరిధిలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న పదిమంది ఉపాధ్యాయులను మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కరించుటకు జాబితా విడుదల ఇట్టి ఎంపికైన ఉపాధ్యాయులు జెడ్పి హెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు అవార్డు ప్రధానోత్సవ బహుమతులు అందజేస్తామని మండల విద్యాధికారి చెరుకు రాజన్న తెలిపారు.

## కోదాడ రూరల్ సిఐ గా బాధ్యతలు చేపట్టిన ప్రతాప్ లింగం కు శుభాకాంక్షలు



కోదాడ : సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక)

కోదాడ రూరల్ సీఐగా నూతన బాధ్యతలు చేపట్టిన ప్రతాప్ లింగం ను మర్యాదపూర్వకంగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి సులోచనరావు,గద్దల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్. కొండా పూర్ణ, పాలకి సురేష్, బండి చిన కోటయ్య, పిడమర్తి వెంకట్రావు లు శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కవిత్వంతో తెలంగాణ ప్రజల కష్టాలను చాటిన కలోజి నారాయణరావు జయంతి వేడుకలు



సంగారెడ్డి సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం కే రూర్ గ్రామంలో జయంతి వేడుకలు పురస్కరించుకొని తన రచనల ద్వారా తెలంగాణ సంస్కృతి, భాష, ప్రజల కష్టాలను ప్రపంచానికి చాటిన ఆయన జయంతిని తెలంగాణ భాష దినోత్సవం గా నిర్వహిస్తోంది. ఆయన నిజం నిరంకుశ పాలన, రాజా కర్ల అరాచకాలపై ధైర్యంగా గల మెత్తారు. ఆయన రచనల్లో, నా గొడవ, అనే కవిత సంపుటి తెలంగాణ ప్రజల పోరాటాలు, హాంకాంక్షలను ప్రతిబింబిస్తుందిలిజోహార్ కలోజి అంటూ తెలంగాణ భాష దినోత్సవం శు భాకాంక్షలు తెలిపినటువంటి కీరూర్ గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు, చినల్లి ప్రభాకర్, మణికంఠ, గోపాల్, కుమార్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన బ్రిలియంట్ మోడల్ పాఠశాల విద్యార్థినులు





గొల్లపల్లి సెప్టెంబర్ 09 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండలం లోని చిల్వకోడూరులో జరిగిన మండల స్థాయి ఆటల పోటీలలో బ్రిలియంట్ మోడల్ పాఠశాల విద్యార్థినిలు కె.అమూల్య ,ఎం.శిరీక్ష పాల్గొని జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ శ్రీసిరిపురంసత్యనారాయణ ,పాఠశాల ప్రిన్సిపాల్ కె,మౌనిక , పిఈటి ఇ.సాయి దుర్గ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా అధికారి

గుండాల తెలంగాణ పత్రిక :



గుండాల మండలం పెద్ద పడిశాల, తుర్కలశాపురం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిర్మాణ దశలో ఉన్న ఇండ్లను మంగళవారం జిల్లా హౌసింగ్ అధికారి శ్రీరాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేయాలని లబ్ధిదారులను ఆదేశించారు. అంతకుముందు మండల కేంద్రంలోని ఇందిరమ్మ నమూనా ఇంటి పనులనుపరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డి దేవేందర్ రావు, హౌసింగ్ ఏఈ కావ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కుప్పకూలిన హాస్టల్ బిల్డింగ్ పిల్లలు లేకపోవడంలో తృటిలో తప్పిన ప్రమాదం

తెలంగాణ పత్రిక ఆందోళన నియోజకవర్గం (సెప్టెంబర్ 9)





సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి మండలం గ్రామ0 లింగంపల్లి ఆశ్రమ పాఠశాల హాస్టల్ బిల్డింగ్ కుప్పకూలిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. భారీ వర్షాలకు గోడలన్నీ తడిసి కుప్పకూలినట్టు అర్థమవుతుంది. ఇటువంటి సమయంలో భారీ వర్షాలు పడిన సమయంలో పాతకాలం నాటి కట్టడాలను వాటి సామర్థ్యాన్ని పరీక్షించాల్సిన అధికారులు నిర్లక్షంగా వ్యవహరించడం వల్లనే ఈ భవనం కుప్పకూలిందనేది చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. స్కూలు నడుస్తున్న సమయంలో హాస్టల్ భవనం కూలిపోవడంతో పిల్లలకు ఎటువంటి ప్రాణహాని జరగలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ హాస్టల్లో శిథిలావస్థకు చేరిన భవనాల లిస్టు తయారుచేసి వాటి సామర్థ్యాన్ని పరీక్షించి అక్కడి విద్యార్థులని ఉంచడమా లేదా తరలించడం లాంటి ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గాయపడిన ముగ్గురు విద్యార్థులు జహీరాబాద్ హాస్పిటల్ లో చేసిత్స పొందుతున్నారని తెలిసింది మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించాలని డిమాండ్.

# రైతులు పండించిన ఉత్పత్తుల నిల్వ కు గోదాం మంజూరీకి కృషి

-పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



దేవరుప్పుల సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక ):

రైతులు పండించిన ఉత్పత్తులు నిలువ చేసేందుకు గోదాములు నిర్మించనున్నట్టు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం ఆమె వేర్ హౌస్ కార్పొరేషన్ ఎండి శ్రీమతి కొర్ర లక్ష్మీ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవరుప్పుల మండలానికి 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఆధునిక గోదాం అవసరం ఉన్నదని ఆమెకు వివరించారు. స్థానిక రైతులు ఉత్పత్తి చేసే ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేయడం, వ్యవసాయోత్పత్తులకు సరైన రక్షణ కల్పించడం కోసం ఈ గోదాం అత్యవసరమని వెంటనే మంజూరు ఇవ్వాలని ఆమె కోరారు. ఎమ్మెల్యే విన్నపంపై సానుకూలంగా స్పందించిన వేర్ హౌస్ కార్పొరేషన్ ఎండి కొర్ర లక్ష్మీ గారు వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే గోదాం నిర్మాణానికి నిధులు మంజూరు ఇస్తామని, వెంటనే ప్రక్రియ ప్రారంభమవుతుందని హామ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు, రైతులు, ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఎమ్మెల్యే కృషిని అభినందించారు.

# లయన్స్ క్లబ్ మల్టిపుల్ అవార్డు పొందిన చిదిరాల నవీన్ కుమార్

పాలకుర్తి,తొర్రూరు,(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



సోమవారం రోజున కె.వి.ఆర్ కన్వెన్షన్ కొంపల్లి. హైదరాబాద్ లో జరిగిన మల్టిపుల్ అవార్డ్స్ 2024 - 25 లో లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ కు 2024 25 లో లైన్స్ క్లబ్ తరపున సేవలు చేసినందుకు ప్రధాన లయన్స్ క్లబ్ తరఫున మల్టిపుల్ అవార్డు అందుకున్నారు. అవార్డు గ్రహీత లైన్స్ క్లబ్ అధ్యక్షులు నవీన్ కుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తమ్మి రమేష్ కోశాధికారి భోవనగిరి శంకర్ లు మరియు టీం చేసిన సేవా కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ చేసిన సేవలు గుర్తించి మల్టిపుల్ అవార్డుకు ఎంపిక చేసి అవార్డు అందించిన 320 ఎఫ్ 2024 - 25 మన ప్రియతమ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి కి కృతజ్ఞతలు.నాకు ఈ అవార్డు రావడానికి ముఖ్య కారకులైన నవీన్ కుమార్ బావ సెక్రెటరీ తమ్మి రమేష్ , సహోదరుడు ట్రెజరర్ బోనగిరి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. వారి సహాయ సహకారాలు మరువలేనిది నాకు దొరికిన ఈ అవకాశం టీం వర్క్ వల్లనే సాధ్యమైంది .ఈ అవార్డు నా ఒక్కడి ది కాదు మన లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ మిత్రు లందరిది అన్నారు..లయన్ స్టిక్ ఇయర్ 2024 - 25 లో పెద్దల సూచనలు సలహాలు, ముందుండి నడిపించే మన పెద్ద సార్ మన క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె రాజేందర్ రెడ్డి , తమ్మెర లక్ష్మీనరసింహారావు , రేవూరి వెంకన్న , విశ్వేశ్వర రావు , దామెర సరేష్ , తుమ్మేటి వెంకట రెడ్డి డాక్టర్. యాదగిరి రెడ్డి , కిరణ్ కుమార్ , జెడ్ సి రేగురి శ్రీదేవి , మరియు హెల్త్ క్యాంపులను దగ్గరుండి సక్సెస్ చేసిన మెడికల్ అసోసియేషన్ పెద్దలకు, మరియు ప్రతి ఒక్క కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన లయన్స్ క్లబ్ తొర్రూర్ మిత్రులందరికీ నేను ఎప్పుడు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.మల్టిపుల్ లో మన లయన్స్ క్లబ్ ఆఫ్ తొరూర్. పేరు ప్రతిష్టలు మీ అందరి సహకారంతో వచ్చినందుకు గర్వంగా ఉందన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలి

- కేంద్రప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలి
- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కు నరేగ సంఘర్షణ మోర్చా వినతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక):



కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామి పథకానికి నిధులు ఇవ్వకుండా కొత్త కొత్త షరతులను విధిస్తూ పథకం ఎత్తి వేసేందుకు కుట్ర చెస్తున్నందున పని హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటి చైర్మన్ కు నరేగ సంఘర్షణ మోర్చా విన్నివించింది. సోమవారం డిల్లీలోని పార్లమెంటు హౌజ్ లో నరేగ సంఘర్షణ మోర్చా జాతీయ బృందం కేంద్ర గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ చైర్మన్ యంపి సప్తగిరి సంకర ఉలాక తో చర్చించి వినతిపత్రం సమర్పించారు. ఉపాధి హామి పథకానికి నిధులు పెంచాలని, ఉపాది హామి కూలీలకు వేతనం రూ. 800 పెంచె విధంగా కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. అర్థిక సంవత్సరంలో ఆరు నెలల పని దినాలు పూర్తయ్యాయాని తెలంగాణ తదితర రాష్ట్రాలకు చట్టానికి విరుద్దంగా నిధులను నిలిపివేయడంతో కూలీలకు జూలై నుండి పనులు కల్పించడం లేదని, చేసిన పనికి 15 రోజులలో చెల్లించాల్సిన వేతనాలు మే నుండు చెల్లించనందున ఆలస్యపు వేతనాలకు నష్టపరిహారం చెల్లించాలని చైర్మన్ కు విన్నవించడం జరిగిందని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం, అధార్ బెస్ట్ వేతనాల చెల్లింపుల పద్దతుల ద్వారా కూలీలకు ఇబ్బందులు ఎదురౌవుతున్నందున వాటిని రద్దు చేసి మస్టర్ రోల్ ద్వారా హజరు తీసుకొవాలని కోరారు. చట్టానికి విరుద్దంగా కూలీల జాబ్ కార్డులను తొలగించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం పని హక్కులను కాలరాస్తుందని వివరించారు. జాతీయ, రాష్ట్రాల స్థాయిలో ఉపాధి హామి గ్యారంటీ కౌన్సిల్ లను ఏర్పాటు చేసె విధంగా ప్రభుత్వం ఒత్తిడి కొనసాగించాలని కొరారు. ఉపాధి హామి పథకాన్ని కాంగ్రెస్ అధ్వర్యంలోని యూపిఎ ప్రభుత్వం ప్రారంభించినందున కాంగ్రెస్ అధికారంలో వున్న తెలంగాణ, కర్ణాటక, జార?ండ్ రాష్ట్రాలలో ఉపాధి హామిని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. పథకంలో అవినితిని అరికట్టి జవాబు దారితనం పెంచాలని, పశ్చిమ బెంగాల్ పనులను వెంటనే ప్రారంబించాలని కొరడం జరిగింది.ఇందుకు చైర్మన్ స్పందిస్తూ ఉపాధి హామి చట్ట స్పూర్తి ని కొనసాగించాలని ఇప్పటికే స్టాండింగ్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించామని , ఎప్పటికప్పుడు ఉపాధి పథకం అమలు పై కమిటి లో చర్చించి సమర్థవంతంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారని డిబిఎఫ్ నేత పి.శంకర్ తెలిపారు. చైర్మన్ ను కలిసిన వారిలో వివిధ రాష్ట్రాల కు చెందిన నరేగ సంఘర్షణ మోర్చా ప్రతినిధులు ప్రొపెసర్ రాజేందరన్, ముఖేష్ ,నరేందర్,రాహుల్,రామ్ బేటి,కమల్,చక్రవర్తి, అనురాధ,రాహుల్,అధిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సప్లై చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం

-కేంద్ర ప్రభుత్వం సరిపడా యూరియా ఇచ్చిన సప్లై చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనం..

-రాష్ట్రంలో అధికారంలో ఉండి, ప్రధాని మోదీ గారి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం సిగ్గుచేటు..

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.09





గత 11 ఏండ్లుగా ఎప్పుడూ లేని యూరియా కోరత, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కృతిమంగా కోరత సృష్టించి రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని, ఈ వర్షా కాలనికి సంబంధించి గత ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు కేంద్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించినా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుగానే యూరియా కోరుత ఉందని రైతులకు తప్పుడు సమాచారం ఇచ్చి, కృతిమంగా యూరియా కోరత సృష్టించి, దళారులకు లబ్దిచేకూరే విధంగా చేసి, కేంద్ర ప్రభుత్వంపై విషప్రచారం చేస్తుందని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పంటల సాగుకు ముందే రాష్ట్ర ప్రభుత్వం అడిగిన వెంటనే ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రానికి కావలిసిన యూరియా సప్లై చేసిందని తెలిపారు. గతంలోని బఫర్ స్టాక్ 2.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్ర ప్రభుత్వం వద్ద స్టాక్ ఉంది. దాంతో పాటు సెప్టెంబర్ వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించిందని, సీజన్ ప్రారంభంలో రాష్ట్ర ప్రభుత్వం 9.80లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 8.30 లక్షల మెట్రిక్ టన్నుల ఇస్తామని చెప్పడం జరిగింది. దాని ప్రకారం గత స్టాక్ కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు పంపించిన స్టాక్ ప్రకారం 8 లక్షల పైగా మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి, కేంద్రం పంపించడం జరిగింది. ఇంకా 80 నుంచి 90 వేల మెట్రిక్ టన్నుల యూరియా రేకులల్లో కేంద్రం నుంచి పంపిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ నరేంద్ర మోదీ గారి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి దిష్టిబొమ్మ దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకుల నరేంద్ర మోదీ గారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్రంలో అధికారంలో ఉండి, రైతులకు యూరియా అందించలేమని కాంగ్రెస్ పార్టీ నాయకులే చెప్పడం వారి చేతకాని తనానికి నిదర్శనమని అన్నారు. ఒక్క వైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు రైతులకు సరిపడా యూరియా ఉందని రైతులు అధైర్యపడవద్దని చెప్పుకుంటే, మరోవైపు హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం కేంద్ర ప్రభుత్వంపై బట్ట కాల్చి మీదా ఎయ్యేలే అని రోడ్డు ఎక్కి నిరసనలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు యూరియా ఇవ్వాలేమని బాహాటంగా చెప్పుతున్నారని హాస్యం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మేము హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన వాళ్లమని గర్వంగా చెప్పుకునేలా చేస్తానని చెప్పిన పొన్నం ప్రభాకర్ గారు ఇప్పుడు బాహాటంగా మాకు రైతులకు యూరియా అందించడం చాతనైతలేదని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర మంత్రిగా ఉండి హుస్నాబాద్ నియోజకవర్గానికి సరిపడా యూరియా సప్లై చేయడంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గారు వైఫల్యం చెందారని విమర్శించారు. ఒక్క వైపు హుస్నాబాద్ పట్టణంలో రైతులు ఫర్టిలైజర్ దుకాణాల వద్ద ఎండలో క్యూలో నిలబడి, తిండి లేకా తిప్పలపడుతుంటే, ఎండకు సోమ్మసిల్లి పోతుంటే, మరోవైపు కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపి, వ్యవసాయ మార్కెట్లో చికెన్ కూరతో పరమాన్నాలు తింటూ కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్రలు పన్నుతున్నారని అన్నారు. 45 kgల యూరియాబస్తా అసలు ధర రూ 2503,రైతు చెల్లించే ధర దాదాపుగా రూ.267, కేంద్ర ప్రభుత్వం భరించే సబ్సిడీ రూ. 2236, 50 కేజీల DAPబస్తా అసలు ధర రూ 3771,రైతు చెల్లించే ధర దాదాపుగా రూ. 1311, కేంద్ర ప్రభుత్వం భరించే సబ్సిడీ రూ. 2422,ఒక పంటకు ఒక ఎకరానికి దాదాపుగా 2 యూరియా , 2 DAP బస్తాలు అవసరం పడ్తయి. కేంద్రం సబ్సిడీ - రూ. 9316, ఒక సంవత్సరానికి రెండు పంటలకు 4 యూరియా , 4 DAP బస్తాలు అక్కర పడతాయి.కేంద్రం సబ్సిడీ - రూ. 18631, ఎరువులకు సంబంధించి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి 76 వేల కోట్ల రూపాయల ఎరువుల సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం భరించి, రైతుల కష్టాలను తీర్చి, రైతులకు నరేంద్ర మోదీ గారి పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని కోనియాడారు. ఏడాదికి ప్రతి రైతుకి రూ. 6000/- కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులను ఆదుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రైతుల్లో గందరగోళం సృష్టించకుండా, యూరియా సప్లై సజావుగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు బొప్పి శెట్టి సాయిరాం, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు తోట సమ్మయ్య, పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, నారోజు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల సైదులు కు బెస్ట్ టీచర్ అవార్డు ప్రధానం

-బడుగుల సైదులుకు ఆత్మీయ అభినందన సన్మానం

-ఉపాధ్యాయుల విద్యార్థుల తల్లిదండ్రుల మనసులను గెలవాలి

-పుస్తక పాఠాలతోపాటు జీవిత పాఠాలను నేర్పాలి

కోదాడ : సెప్టెంబర్ 09(తెలంగాణ పత్రిక)



కోదాడ పట్టణం ఎంఎస్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రజా చైతన్య వేదిక సారధ్యంలో బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత బడుగుల సైదులును ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వరరావు (చిన్ని) పాల్గొని మాట్లాడుతూ. ఉపాధ్యాయులు పుస్తక పాఠాలతోపాటు జీవిత పాఠాలు నేర్పి, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని, అర్థవంతంగా పాఠాలు బోధించడమే కాదు విద్యార్థుల తల్లిదండ్రులను మనసు లను గెలవాలని, చదువుతోపాటు సంస్కారం విలువలు పై శ్రద్ధ చూపాలని, నేటి సమాజంలో ఉపాధ్యాయులు స్మార్ట్ గా, సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేయాలని ఆ విధంగా పనిచేసిన బాటలో 35 సంవత్సరాల నుండి బడుగుల సైదులు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో సుదీర్ఘ బోధనా అనుభవంతో పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం, వలన అతని సేవలను గుర్తించి 2017 మండల ఉత్తమ ఉపాధ్యాయ వార్డు,2023 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం జరిగిందని తెలిపినారు. 2024 నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న బడుగుల సైదులు పాఠశాలలో చేసిన బోధన, విద్యా కో కరికులం కార్యక్రమాలు నిర్వహణ,విశిష్ట సేవలకు గుర్తింపు గా 2025 టీచర్స్ డే సందర్భంగా డాక్టర్ పెండెం కృష్ణ కుమార్ ఫౌండేషన్ వారు ఉమ్మడి నల్గొండ జిల్లా “బెస్ట్ టీచర్ అవార్డుకి” ఎంపిక చేసి శాలువా మెమెంటో సర్టిఫికెట్లతో ఘనంగా సన్మానం చేయడం హర్షనీయమని ఆత్మీయ అభినందనలు తెలియజేస్తూ సైదులు ను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముత్తవరపు రామారావు, రాపర్తి రామ నరసయ్య, ఒక్కంతల నరసింహారావు, ఉదయగిరి, కాసాని గురులింగం, చలిగంటి రామారావు ,మొగిలిచర్ల అంజయ్య, మావిడి రామారావు తదితరులు పాల్గొని అభినందించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

**-పాలేరు నియోజకవర్గంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం పర్యటించారు.**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. తదుపరి పర్యటనలో భాగంగా నర్సింహులగూడెం గ్రామంలో కిష్టాపురం – నర్సింహులగూడెం వరకు రూ.1.33 కోట్లతో చేపట్టనున్న పీఆర్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కిష్టాపురం గ్రామంలో, కిష్టాపురం – పోచారం వరకు రూ.1.61 కోట్లు, కిష్టాపురం – ముత్యాలగూడెం వరకు రూ.2.40 కోట్లతో చేపట్టనున్న పీఆర్ రోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన చేశారు. జుజ్జులరావుపేటలో రూ.88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ – బి రోడ్డునుంచి మల్లాయిగూడెం పీఆర్ రోడ్డుకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచి జూనియర్ కళాశాల కొత్త భవన నిర్మాణాన్ని పరిశీలించి, వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అలాగే కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో శాండ్ బజార్ ను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గోదావరి ఇసుకను టన్నుకు రూ.1100కే, ఇతర అవసరాలకు రూ.1300కే అందిస్తామని మంత్రి తెలిపారు. తరువాత కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ పథకాలు అమలయ్యాయి నేలకొండపల్లి మండలంలో 42, ఖమ్మం రూరల్‌లో 82 లబ్ధిదారులకు కాటమయ్య రక్ష కిట్లు పంపిణీ చేశారు. కూసుమంచి మండలంలోని 18మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల 20మంది క్రైస్తవ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు: "రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. "గత ప్రభుత్వం ఎనిమిది లక్షల పందొమ్మిది వేల కోట్ల అప్పు చేసింది. అయినా పేదవారికి కష్టం కలగకుండా ఈ ప్రభుత్వం ఆదుకుంటుంది. "రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు కడితే కమీషన్ రాదని కట్టిపెట్టింది. "కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల కోట్లు దండుకున్న గత ప్రభుత్వానికి భిన్నంగా, మా ఇందిరమ్మ ప్రభుత్వం పేదల కోసం నిజమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది. "మరిన్ని మూడు సంవత్సరాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళు అందజేస్తాం."

## లింగంపల్లి గురుకుల పాఠశాల పాత డార్మెటరీ బ్లాకుకూలిన ఘటనలో విద్యార్థులు సురక్షితం

**-జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య**
**-ప్రమాదం జరిగిన వెంటనే హుటాహుటిన లింగంపల్లి పాఠశాలకు చేరిన కలెక్టర్ .**
**-పాఠశాలలో చేపట్టిన ఎస్ డి ఆర్ హెచ్ బృందం సహాయక చర్యలను పర్యవేక్షణ**
**-రూ.7 కోట్లతో నూతన భవనం నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు**
**-ప్రమాదకరమైన భవనాల వైపు విద్యార్థులు వెళ్లకుండా కౌన్సిలింగ్**
**-అందుబాటులో ఉన్న సురక్షితమైన గదుల్లో తరగతులు, హాస్టల్ ఏర్పాటు.**

అందోల్ ప్రతినిధి : సెప్టెంబర్. 09





మునిపల్లి మండలం లోని తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూల్ యొక్క పాత డార్మిటరీ బ్లాక్ , మంగళవారం మధ్యాహ్నం కూలిన ఘటనలో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేదని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన కలెక్టర్ లింగంపల్లి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎస్ డి ఆర్ హెచ్ బృందం చేపట్టిన సహాయక చర్యలను కలెక్టర్ పర్యవేక్షించారు. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న మునిపల్లి మండలం, లింగంపల్లి గురుకుల పాఠశాలలో 1984లో నిర్మించిన పాత హాస్టల్ భవనంలో మంగళవారం మధ్యాహ్నం గోడ కూలిన ఘటన చోటుచేసుకుంది . విషయం తెలిసిన వెంటనే కలెక్టర్ ప్రావిణ్య హుటాహుటిన గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు సుమారు 601 మంది విద్యార్థులు చదువుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో విద్యార్థులంతా తరగతి గదిలో ఉండడంతో, పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. ఆ సమయంలో హాస్టల్ భవనం పక్కగా వెళుతున్న ముగ్గురు విద్యార్థులు ఈ ఘటనలో స్వల్పంగా గాయాలయ్యాయని , వారికీ జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో ఎస్డిఆర్ఎఫ్ బృందం కూలిన మట్టి తోలగింపు మట్టి శిఖరాల కింద ఉన్న విద్యార్థుల ట్రంకు బాక్సులు వ్యక్తిగత సామాగ్రిని సురక్షితంగా బయటకు తీస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రమాదకరమైన శిథిలావస్థకు చేరిన భవనాల వద్దకు వెళ్లకుండా కౌన్సిలింగ్ కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు విద్యార్థులకు తాత్కాలికంగా వసతికి ఇలాంటి ఇబ్బందులు లేవని అందుబాటులో ఉన్న తరగతి గదులు మరియు హాస్టల్ గదుల్లో తాత్కాలిక వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంజనీరింగ్ శాఖ (ఈ ఈ డబ్ల్యూ ఐ డి సి) అధికారులు సంఘటనా స్థలంలో పాడైన భవనాలను కూల్చివేయడం , వినియోగించటానికి వీలుగా వుండే గదులకు తక్షణ మరమ్మతులు చేపట్టడం లాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు . రాత్రి సమయంలో పనులు కొనసాగేందుకు తాత్కాలికంగా లైటింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గురుకుల పాఠశాలకు నూతన హాస్టల్ భవన నిర్మాణం కోసం రూ .7 కోట్లతో ప్రభుత్వానికి ఆమోదం కోసం ప్రతి పనులకు సమర్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు . ప్రస్తుతం పాఠశాలల్లో పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని విద్యార్థుల భద్రతకు ఎలాంటి సమస్యలు లేవని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పోలీసుల సేవలు అభినందనీయం

**-పోలీస్ కమిషనర్ ను కలిసి శుభాభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9:



రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా కొనసాగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడంతో పాటు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పర్యవేక్షణలో పోలీసులు అందించిన సేవలు అభినందనీయమని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా నేడు 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి, కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, పంబాల రాజ్ కుమార్, బండిపెల్లి ప్రవీణ్, కొలగాని అనిల్ తదితరులు కరీంనగర్ పోలీస్ కమిషనర్ షేక్ గౌస్ ఆలం ని కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల కుండీ అందజేసి శుభాభినందనలు తెలియజేయడం జరిగింది. దవినాయక చవితికి ముందు గణేష్ మండప నిర్వాహకులతో కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నిర్వాహకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు భక్తులకు కల్పించవలసిన సౌకర్యాలు శాంతిభద్రతల ఏర్పాట్లపై సూచనలు అభిప్రాయాలు స్వీకరించడంతోపాటు అటు నిర్వాహకులకు, ఇటు భక్తులకు, ప్రజలకు భద్రత విషయంలో సంపూర్ణ విశ్వాసం కలిగే విధంగా ఉత్సవాలలో పోలీసు శాఖ పక్షాన తీసుకుంటున్న జాగ్రత్తలను, చర్యలను వివరించడంతోపాటు ఆ దిశగా కార్యాచరణను అమలు చేసిన పోలీస్ కమిషనర్ మరియు పోలీస్ సిబ్బంది సేవలు అభినందనీయమని పోలీసు వారి పూర్తి సహకారంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలతో పాటు ముస్లిం సోదరుల మిలాద్ ఉన్ నబి వేడుకలు కూడా పూర్తి శాంతియుత వాతావరణంలో జరగడం దీని పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేయడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు.

## ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిది

**-పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య**

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 9 ( తెలంగాణ పత్రిక)





ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య అన్నారు. మంగళవారం పెద్దపల్లి ఆర్డిఓ బి. గంగయ్య తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని .తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేదాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకులు కాళోజి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరం లాస్య శ్రీ కు విద్య అవసరాల కొరకు ఆర్థిక సహాయం



పినపాక ఆర్ సి,, సెప్టెంబర్ 9(తెలంగాణ పత్రిక)

భద్రాద్రికొత్తగూడెం జిల్లా పినపాక మండలం,బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన కొమరం లాస్య శ్రీ, D/o బాలకృష్ణ లలిత( లేటు )గత 6 నెలలు క్రితం తల్లీ దండ్రులు అనారోగ్య సమస్యలతో చనిపోవడం జరిగినది. గుడ్ క్లాప్ ప్రతినిధి హేమ బిందు సహకారంతో ఆధార్ సంస్థ వ్యవస్థాపకుడు తోలెం రమేష్ చేతుల మీదుగా కొమరం లాస్య శ్రీ కు 3000 రూపాయలు,తాతయ్య, పోట్టేయ్య, బాబాయి, కొమరం, శంకర్, స్వప్న, మరియు గ్రామ పెద్దల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఆధార్ సంస్థ సభ్యులు, వాలంటీర్స్ ఎట్టి సర్వేశ్వ ర రావు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కలను రక్షిస్తే మనల్ని రక్షిస్తాయి

**-దుబ్బాక మున్సిపల్ కమిషనర్ కే. రమేష్ కుమార్**




దుబ్బాక, సెప్టెంబర్09(తెలంగాణ పత్రిక):

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని మంగళవారం దుబ్బాక మున్సిపల్ కమిషనర్ కె.రమేష్ కుమార్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దుబ్బాక పట్టణ శివారులోని దుంపలపల్లికి వెళ్లే చెరువు కట్ట రహదారి పై నిర్వహించిన (ఏక్ పెడ్ మాకే నామ్) ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ లో విధులు నిర్వహిస్తున్న 100 మందికి పైగా ఉద్యోగులు, సిబ్బంది ఒక్కొక్కరు ఒక్కొ మొక్కను నాటి ట్రీగాడులు అమర్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలిక మేనేజర్ శ్రీనివాస్, సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సీ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 9 ( తెలంగాణ పత్రిక )



కాల్వశ్రీరాంపూర్ మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన కాంతల సంకీర్తన అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరగా వారి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి 2,50,000/- లక్షల రూపాయల విలువ ఎల్ ఓ సీ చెక్కును మంగళవారం రోజున హైదరాబాద్ సెక్రటేరియట్ లో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుఅందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు కు ఆర్వో వాటర్ ప్లాంట్ అందజేత

**-కరీంనగర్ లైన్స్ క్లబ్ కాళేశ్వరీ సెక్రటరీ గర్రెపల్లి రాణి..**



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 9 ( తెలంగాణ పత్రిక).

విద్యార్థులకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ను అందించాలని ఉద్దేశంతో, చల్లూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు మంగళవారం కరీంనగర్ లైన్స్ క్లబ్ కాళేశ్వరి సెక్రటరీ గర్రెపల్లి రాణి పాఠశాలకు 100 లీటర్ల కెపాసిటీ గల ఆర్వో ప్లాంట్ అందించడం జరిగింది. ఈ సమావేశంలో లైన్స్ క్లబ్ గవర్నర్ సింహరాజు, కోదండ రామయ్య , లయన్స్ క్లబ్ ప్రతినిధులు బూర్ల అనురాధ , సరిత , డాక్టర్ సౌమ్య , కొండూరి రాధిక పాల్గొనగా పాఠశాలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి సేవకు కృతజ్ఞతలు తెలియజేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# నంగునూరు లో డ్రై డే





నంగునూరు, సెప్టెంబరు 09(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శుక్రవారం డ్రై డే నిర్వహించారు. డ్రై డే లో భాగంగా పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ఆరోగ్య సహాయకురాలు బిందు, అంగన్వాడీ కార్యకర్తలు తోట పద్మ, విమల, రాజెల్లవ్వ, ఇందిర ఆశా కార్యకర్తలు, తదితరులు గ్రామంలోని వీధుల్లో తిరిగి నీటి నిలువ ఉండే ప్రాంతాలను గుర్తించి నీటిని తొలగించారు. రోజుల తరబడి ప్లాస్టిక్ డ్రమ్ములు, పాత టైర్లు వంటి వాటిలో నిలిచిన నీటిని తొలగించారు. అనంతరం ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన టీటీడబ్ల్యూఆర్ఎస్ గుండాల పూర్వ విద్యార్థులు



గుండాల సెప్టెంబర్ 9 తెలంగాణ పత్రిక.

గుండాల మండలానికి చెందిన భానోత్ మోహన్ మరణవార్త తెలుసుకొని టీటీడబ్ల్యూఆర్ఎస్ గుండాల పూర్వ విద్యార్థులు, మోహన్ కుటుంబాన్ని పరామర్శించి తలో చేయి వేసి 25000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. మాతో పాటు చదివిన మోహన్ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటాం అని భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఎస్ఐ గడ్డం సతీష్.సి ఆర్ పి ఎఫ్ కానిస్టేబుల్ నరేష్,రవీందర్. మంగిలాల్ .అశోక్.సురేష్, మంగిలాల్, భిక్షపతి, రాము,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి



వాజేడు తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9:

వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాలోజీ జయంతి ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కాలోజీ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలంగాణ మండలిక భాష కోసం చేసిన కృషిని తెలియజేశారు. కాలేజీ లాంటి మనస్తత్వం కలిసిన వ్యక్తులు అరుదుగా ఉంటారని ఆనందరావు అన్నారు. మరణంలో సైతం జీవించి ఉన్న వ్యక్తి కాళోజి నారాయణరావు గారు అని అన్నారు. కాళోజి మరణించిన తర్వాత తన శరీరాన్ని వైద్య కళాశాలకు అందించిన ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాళోజి చేసిన సమాజసేవను గుర్తు చేశారు భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో, నిజాం వ్యతిరేక ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కాళోజి నారాయణరావు చేసిన పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. అప్పుడున్న సమైక్య పాలకులకు వ్యతిరేకంగా ఆయన రాసిన కవిత్వాన్ని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, మల్లయ్య, వెంకటరమణి ,ఆనంద్ శ్రీకాంత్, కుమార్ బాబు కంచు ప్రభాకర్, రాజేష్ షిండే, వస్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా

-జిల్లా వ్యాప్తంగా యూరియా పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు
-అధిక ధరలకు యూరియా విక్రయించిన ఎరువుల దుకాణం సీజ్
-రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, వదంతులను నమ్మవద్దు
-వ్యవసాయ శాఖ ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు,
-మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 9. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, మంగళవారం కొత్తగూడ మండల రైతువేదికలో, వ్యవసాయ శాఖ ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు, కొత్తగూడెం మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్ లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా యూరియా పంపిణీ కి పగడ్బందీ ఏర్పాట్లు చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మకాలను కొనసాగించడం కోసం, జిల్లా యంత్రాంగం యావత్తు యుద్ధ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నారని, కొత్తగూడ మండలంలో ఇప్పటివరకు (1750) మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశామని, రేపు (50) మెట్రిక్ టన్నులు, ఎల్లుండి (40) మెట్రిక్ టన్నులు రావడం జరుగుతుందని, రానున్న రోజుల్లో వచ్చే యూరియాను రైతులకు వేగంగా, పారదర్శకంగా సరఫరా చేయుటకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. రైతుల సౌకర్యార్థం కొత్తగూడ మండల కేంద్రంలో సబ్ సెంటర్ ను కూడా ఓపెన్ చేశామన్నారు. రేపు ఉదయం కొత్తగూడ మండల కేంద్రంలో రెండు క్లస్టర్లు బత్తులపల్లి, కొత్తగూడ, పోగులపల్లి, సాదిరెడ్డిపల్లి, ఏదులపల్లి క్లస్టర్ రైతు వేదిక లలో యూరియా పంపిణీ చేయడం కోసం ఏర్పాట్లు చేశామని అన్నారు. అందుకు సంబంధించి రైతులకు ముందస్తు సమాచారం కూడా ఇచ్చామని అన్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణం నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అందులో భాగంగానే

ఈరోజు బయ్యారం మండల కేంద్రం లో సన ఎరువుల దుకాణం ను లైసెన్స్ క్యాన్సిల్ చేసి సీజ్ చేయడం జరిగిందన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అనవసర వదంతులు నమ్మవద్దని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 25, వేల 406, మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, స్థానిక తహసిల్దార్ కె. రాజు, ఎంపీడీవో ఏ. రోజా రాణి, ఏవో ఉదయ్, ఎస్ఐ రాజ్ కుమార్, ఏఈఓ రాజ్, ఆర్ఐ, ఎన్. పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడంలో సిద్దిపేట జిల్లా ప్రథమస్థానం







- వినూత్న రీతిలో ప్రతి ఉద్యోగి తల్లి పేరున మొక్కలు నాటిక వైనం
- జిల్లా కలెక్టర్ కే.హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09 (తెలంగాణ పత్రిక):

వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లాలో 22.827 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా లక్ష్యానికి మించి 23.329 లక్షల మొక్కలు నాటి 103.79 శాతం సాధించి జిల్లా రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ కే.హైమావతి అన్నారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ' ఏక్ పేడ్ మా కే నామ్' స్ఫూర్తితో జిల్లా కలెక్టర్ ఆలోచన మేరకు సిద్దిపేట జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి వారి తల్లి పేరు మీద ఒక మొక్కను నాటే వినూత్న కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగ్రవాల్ పర్యవేక్షణలో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా రూపకల్పన చేసి మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఒక్కో ఉద్యోగి ఒక్కో మొక్కను నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ మరియు వివిధ శాఖల ఉద్యోగులు అందరు కలిసి జిల్లా అధికారుల నివాస గృహాల సముదాయం సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలం వరకు ర్యాలీగా వచ్చి జిల్లా కలెక్టర్ తో సహా జిల్లా స్థాయి అధికారులు, ఇతర ఉద్యోగులు అందరూ ఒక్కో ఉద్యోగి ఒక్కొక్క మొక్క దగ్గరికి వెళ్లి మొక్కను నాటి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలలో షేర్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అదనపు కలెక్టర్ సిద్దిపేట ఆక్సిజన్ పార్కులో ఒక్కో ఉద్యోగి ఒక్కో మొక్క కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే.హైమావతి మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా 22 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకొని వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా 100 శాతం మొక్కలను నాటడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా సంతృప్తి చెందేలా వారి తల్లి పేరు మీద ఒక్కొక్క ఉద్యోగి ఒక మొక్కను నాటాలనే ఆలోచన మేరకు జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ పర్యవేక్షణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ మనస్ఫూర్తిగా ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీస్ శాఖతో సహా 15 వేల మొక్కలను ఒకే రోజు నాటడం జరిగిందని తెలిపారు. తల్లికి ఏమిచ్చినా తల్లి రుణం తీర్చుకోలేమని అందుకే తల్లి పేరు మీద మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతను ఆ ఉద్యోగి చూసుకోనున్నారని తెలిపారు. తల్లి తర్వాత భూమిని మాతతో పోలుస్తాము కాబట్టి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై భూమాత రుణాన్ని కూడా తీర్చుకునే అవకాశం ఇలా లభిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగ్రవాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భూమాతకు సహకరించడంలో చిన్న ప్రయత్నం ఒక్క ఉద్యోగి ఒక్కో మొక్క నాటడం కార్యక్రమని ఈ కార్యక్రమంలో జిల్లాలోని జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ప్రభుత్వ ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. దీన్ని స్ఫూర్తితో ప్రజలందరూ కూడా మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గా

-భూక్య భీముడు
-ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ను సన్మానించిన స్పోర్ట్స్ టీం మరియు ఐ ఎన్ టి యు సి నాయకులు



కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 9 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సింగరేణి కొత్తగూడెం ఏరియా నందు 2025-26 సం''గాను స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ గా భూక్య భీముడును ఐ ఎన్ టి యు సి, సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆశీస్సులతో నియమించడం జరిగింది, ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు మన కొత్తగూడెం ఏరియా నందు నిర్వహించే అవకాశం వచ్చినందుకు చాలా గర్వంగా ఉందని సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనీ సింగరేణి వ్యాప్తంగా మంచి పేరు తీసుకురావాలని, అందరితో సమన్వయం పాటిస్తూ సింగరేణి సంస్థకు పథకాలు సాధించి పెట్టాలని ఈ సందర్భంగా వారు తెలియ జేశారు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ భూక్య భీముడు మాట్లాడుతూ నాకు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గా అవకాశం కల్పించిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ కు ధన్యవాదాలు తెలియజేస్తూ వారికి శాలువా పూల బొకే తో సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ఫిట్ కార్యదర్శులు గోపు కుమారస్వామి, ఎండి సత్తార్ పాషా, ఈ మోహన్ రెడ్డి, సిహెచ్ సాగర్, మల్లికార్జున్, సెంట్రల్ కమిటీ మెంబర్ పోచం శ్రీనివాస్, నాయకులు కట్ట నరసింహారావు, లెనిన్ బాబు, సదానందం, రంగినేని వెంకటేశ్వ రరావు, దశరథ్, రవికుమార్, రామకృష్ణ, నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# మైకుల చప్పులతో మారుమోగుతున్న సిరిసిల్ల

సిరిసిల్ల తెలంగాణ పత్రిక

ప్రతిరోజు ఉదయం సిరిసిల్ల పట్టణ వీధులన్నీ మైకుల చప్పులతో మారుమోగిపోతున్నాయి. చిరు వ్యాపారులు తమ వస్తువులను అమ్ముకోవడానికి వెహికల్స్ పై మైకులు కట్టి గట్టిగా మోగించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హార్ట్ ఎటాక్ ఉన్నవారైతే మరింత ఆందోళన పడుతున్నారు. పిల్లలు చదువుకోవడం కష్టమవుతోంది వృద్ధులకు చప్పుడు వల్ల భయాందోళనకు గురవుతున్నారు ఉద్యోగానికి వెళ్లే వారు కూడా ఇబ్బంది పడుతున్నారు ప్రజలు విసిగి పోయే పరిస్థితి నెలకొంది. వీధులన్నీ ఒక్కసారిగా మైకుల చప్పులతో గోలగోలగా మారిపోవడంతో ప్రజలు తాము ఏం చెయ్యాలో ఏ అధికారికి ఫిర్యాదు చేయాలో అర్థం కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల ప్రజలు కోరుతున్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com